ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

29-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 29 పేజీలు: 10+4 వెల: 6.50

ఐదుగురు ఐఎఎస్ అధికారులు బదలీ 2లో

మారుతున్న కాలానికి కొత్త విద్యావిధానమే మేలు 7లో
-గవర్నర్ తమిళిసై






## ఇంటర్ పరీక్షలకు 4,88,113 మంది హాజరు

### తొలిరోజు పరీక్షలు ప్రశాంతం
### ఒక్కనిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ


హైదరాబాద్‌లోని ఓ పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి28:** రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు(సెకెండ్ లాంగ్వేజ్ పేపర్-1) ప్రశాంతంగా ముగిసినట్లు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు వెల్లడించారు. బుధవారం జరిగిన పరీక్షకు 5,07,754 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 4,88,113 మంది >>2

## ఓఆర్ఆర్ టోల్ టెండర్ల అక్రమాలపై
# సిబిఐ దర్యాప్తు!


### హుస్సేన్‌సాగర్ చుట్టూ దుబాయ్ మోడల్ టూరిజం స్పాట్
### రీజినల్ రింగ్ రోడ్డు వరకు హెచ్ఎండిఎ పరిధి విస్తరణ
### హెచ్ఎండిఎ స్థలాల పరిరక్షణకు ప్రత్యేక అధికారులు
### లే అవుట్‌లలోని ప్రభుత్వ స్థలాల్లో ఆదర్శ పాఠశాలలు
### హెచ్ఎండిఎ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి


బుధవారం హెచ్ఎండిఎ సమీక్షలో మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ఔటర్ రింగ్‌రోడ్డు టోల్ టెండర్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వానికి రావాల్సిన భారీ ఆదాయానికి గండిపడేలా తక్కువ రేటుకు టెండర్లు కట్టబెట్టిన తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస రేటు నిర్ణయించకుండా టెండర్లు ఎలా పిలిచారని హెచ్ఎండిఎ అధికారులను ప్రశ్నించారు. అందులో ఎవరెవరి ప్రమేయముందని, ఏయే సంస్థలు ఉన్నాయని, ఎవరెవరు బాధ్యులెవరో అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ టెండర్లలో జరిగిన అవకతవకలు, అనుసరించిన విధానాలు, ఫైళ్లు కదిలిన తీరుపై పూర్తి వివరాలను సమర్పించాలని సూచించారు. ఈ బాధ్యతలను హెచ్ఎండిఎ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలికి అప్పగించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ఫైళ్లు ఏమైనా మిస్సయినట్లు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులు, బాధ్యుతలపై ఉద్యోగులపై వ్యక్తిగతంగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. హెచ్ఎండిఎ నుంచి పూర్తి నివేదిక అందిన తరువాత కేబినెట్‌లో చర్చించి ఈ టెండర్ల వ్యవహారాన్ని సిబిఐ, అదే స్థాయిలో మరో దర్యాప్తు సంస్థకు అప్పగిస్తామని సిఎం వెల్లడించారు.బుధవారం సచివాలయంలో హెచ్ఎండిఎ అధికారులతో సిఎం సమీక్షాసమావేశం నిర్వహించారు.టెండర్లకు >>2

## ఆర్‌హెచ్ 200 రాకెట్
# ప్రయోగం సక్సెస్

### తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా కులశేఖరపట్టణం నుంచి నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్


కులశేఖరపట్టం నుంచి ప్రయోగించిన రాకెట్

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ తొలి మినీ రాకెట్‌ను ఎగురవేసి ఆరు దశాబ్దాలు దాటింది. మళ్లీ మరో సరికొత్త రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి బుధవారం ఆర్‌హెచ్ 200 రాకెట్‌ను శాస్త్రవేత్తలు విజయవంతంగా ఎగురవేశారు. ప్రధాని నరేంద్రమోడీ దక్షిణావనిపై పార్లమెంటు ఎన్నికల ముందు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి >>2

## గల్ఫ్ బాధితులకు సాయం చేస్తా
-మాజీ మంత్రి కెటిఆర్ 2లో

## ఓట్ల చీలికకు అవకాశం ఇవ్వొద్దు 7లో
### కాంగ్రెస్‌కే మద్దతు ఇవ్వాలి
### క్రైస్తవులకు అండగా నిలుస్తాం
### మెదక్ చర్చిని సందర్శిస్తా: సిఎం రేవంత్

## 4, 5 తేదీలలో ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనలు 2లో







## 4,5 తేదీల్లో ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనలు

### ఆదిలాబాద్, సంగారెడ్డిల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే నెలలో ప్రధానమంత్రి నరేంద్రమోడి రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ ఖరారు అయింది. మార్చి 4, 5 తేదీలలో పర్యటించనున్నారు. ఆదిలాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో పర్యటనలకు షెడ్యూలు ఖరారు అయింది. మార్చి 4వ తేదిన ఆదిలాబాద్ జిల్లాలో ప్రధాని పర్యటించనున్నారు. ఆదిలాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు అదే రోజున బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఆ రోజు రాత్రి రాజ్‌భవన్‌లో బస చేయనున్నారు. మార్చి 5వ తేదిన సంగారెడ్డి జిల్లాలో పర్యటించిన పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసి బహిరంగ సభలో పాల్గొననున్నారు.

## ఇంటర్ పరీక్షలకు 4,88,113 మంది హాజరు



బుధవారం హైదరాబాద్‌లోని ఓ పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు

>> హాజరయ్యారు. 19,641 మంది విద్యార్థులు హాజరు కాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 15వందల 21 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు నిర్వహించారు. విద్యార్థులు కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా ఆర్టీసి ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేశారు. నిమిషం ఆలస్యంగా వచ్చిన వారిని సైతం కేంద్రాల్లోకి అనుమతించలేదు. ఎవరైనా కాపీ కొట్టినా ఒక వ్యక్తికి బదులు మరో వ్యక్తి పరీక్ష రాసినా క్రిమినల్ కేసు నమోదు చేస్తామని, నిబంధనలు ఉల్లంఘించకుండా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన విధించారు. విద్యార్థులు ఆయా కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా రవాణా వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కుత్బుల్లాపూర్‌లోని కేమ్‌బ్రిడ్జి కాలేజీ వద్ద నలుగురు విద్యార్థులు ఆలస్యంగా రావటంతో అధికారులు కేంద్రాల్లోకి అనుమతించలేదు. దీంతో విద్యార్థులు,వారి కుటుంబ సభ్యులు సెంటర్ వద్ద ఆందోళనకు దిగారు. వికారాబాద్‌లోని సిద్దార్థ కాలేజీలో పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా వచ్చిన ముగ్గురిని అనుమతించలేదు. నల్లగొండ ఉమ్మడి జల్లాలో కేంద్రాలకు ఆలస్యంగా వచ్చిన ఐదుగురిని అధికారులు పరీక్షలకు అనుమతించలేదు. సాగర్ ప్రభుత్వ కాలేజీల కేంద్రం నుంచి ఇద్దరు, మిర్యాలగూడ సెంటర్ నుంచి ముగ్గురు విద్యార్థులు వెనుదిరిగారు. సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఆలస్యంగా వచ్చిన కారణంగా ఇద్దరు విద్యార్థులు పరీక్ష రాయకుండానే వెనుదిరిగారు. కరీంనగర్, నిజామాబాద్,జనగామ జిల్లాల్లో మాల్ ప్రాక్టీస్ కేసులు ఒక్కొక్కటి చొప్పున నమోదు అయ్యాయి. ఇక ఇంటర్ బోర్డు నుంచి నల్లగొండ, మెదక్,జనగామ,నాగర్‌కర్నూల్,రంగారెడ్డి జిల్లాలకు అధికారులు వెళ్లి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. కాగాఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం బుధవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని శ్రీచైతన్య కాలేజీ ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షలకు వెళ్తున్న విద్యార్థి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో చోటు చేసుకుంది.

## ఐదుగురు ఐఎఎస్ అధికారులు బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి28:** తెలంగాణలో ఐదుగురు ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ కలెక్టర్‌గా, మెదక్‌లో ఉన్న రాజర్షి షా ఆదిలాబాద్ కలెక్టర్‌గా కుమురంభీమ్ ఆసిఫాబాద్ కలెక్టర్ బిహెచ్ సహదేవ్‌రావు జిహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా బదిలీ అయ్యారు.అక్కడ ఉన్న స్నేహ శబరీశ్ కుమురంభీమ్ ఆసిఫాబాద్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. నల్లగొండ అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) హేమంత కేశవ పాటిల్ హైదరాబాద్ అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా బదిలీ అయ్యారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 8 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, 32 డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. జగిత్యాల అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా పర్సా రాంబాబు, హనుమకొండ అదనపు కలెక్టర్‌గా ఎ. వెంకట్‌రెడ్డి, సూర్యపేట అదనపు కలెక్టర్‌గా బిఎస్ లత, ములుగు అదనపు కలెక్టర్‌గా సిహెచ్ మహేందర్, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్‌గా డి.వేణుగోపాల్ బదిలీ అయ్యారు.

## 11,062 టీచర్ పోస్టులతో నేడు కొత్త నోటిఫికేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి28:** పాత డిఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బుధవారం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా 11,062 టీచర్ పోస్టులతో గురువారంనాడు కొత్త నోటిఫికేషన్ పాఠశాల విద్యాశాఖ జారీ చేయనుంది. అయితే, ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని విద్యాశాఖ తెలిపింది.

## ఓఆర్ఆర్ టోల్ టెండర్ల అక్రమాలపై సిబిఐ దర్యాప్తు!

>> ముందు ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రతినెల గరిష్టంగా టోల్ వసూళ్లతో యేడాదికి రూ.600కోట్ల ఆదాయం వచ్చేదని అధికారులు సిఎంకు వివరించారు. ఈమేరకు 30 సంవత్సరాలకు రూ.18వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదని, అలాంటప్పుడు రూ.7,380కోట్లకు ఐఆర్‌బి కంపెనీకి ఎలా అప్పగించారని ముఖ్యమంత్రి ఆరా తీశారు. హెచ్ఎండిఎ అనుసరించిన టెండరు విధానంతోనే ప్రభుత్వం రూ.15వేల కోట్ల రూపాయలకుపైగా నష్టపోయిందని సమావేశంలో ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. హెచ్ఎండిఎ రెండు కంపెనీలతో డిపిఆర్ తయారు చేయించడం, ప్రభుత్వ ఆదాయానికి నష్టం తెచ్చే డిపిఆర్‌ను ఎంచుకుందని చర్చకు వచ్చింది. అందుకే ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణ చేయిస్తేనే నిజాలు బయటకు వస్తాయని సిఎం అభిప్రాయపడ్డారు. టెండరు దక్కించుకున్న కంపెనీ ప్రభుత్వం చేసుకున్న కాంట్రాక్టు అగ్రిమెంట్‌ను చూపించి 49శాతం వాటాను విదేశీ కంపెనీలకు అప్పగించిందని, విదేశీ కంపెనీ ఈ సంస్థ చేసుకున్న లావాదేవీలపై కూడా దర్యాప్తు చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు.

ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. క్రమంగా రీజినల్ రింగ్‌రోడ్డు వరకు హెచ్ఎండిఎ పరిధిని విస్తరించాలని సూచించారు. ఔటర్‌రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసంధానం ఉండేలా రేడియల్ రోడ్డును నిర్మించాలన్నారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన సిటీతో పాటు కొత్తగా విస్తరిస్తున్న చుట్టుపక్కల మున్సిపాలిటీలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాస్టర్‌ప్లాన్-2050కి అనుగుణంగా ప్రత్యేక కన్సల్టెన్సీతో సిటీ అభివృద్ధికి డాక్యుమెంట్‌ను రూపొందించాలని సిఎం సూచించారు.

హెచ్ఎండిఎ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలను పరిరక్షించాలని, మరోవైపు లాండ్ పూలింగ్‌ను వేగవంతంగా చేయాలని సిఎం సూచించారు. అవసరమైతే లాండ్ పూలింగ్, అక్కడి స్థలాల అభివృద్ధి విషయంలో జిల్లా కలెక్టర్ల సహకారం తీసుకోవాలని, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హెచ్ఎండిఎ పరిధిలో దాదాపు 8374 ఎకరాల లాండ్ పార్సిళ్లు ఉన్నాయి. వీటిలో 2031 పార్సిళ్లు వివిధ స్థాయిలో కోర్టు కేసుల్లో ఉన్నాయి. హెచ్ఎండిఏ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని డిజిటల్, జిపిఎస్ విధానాలతో ఎక్కడ ఎంత స్థలం ఉందో మ్యాపింగ్ చేయాలని సిఎం సూచించారు. తమ పరిధిలో ఉన్న స్థలాలలో హెచ్ఎండిఏ ఆదాయం పెంచుకునే చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రకటనల(అడ్వర్టయిజ్మెంట్లు) ద్వారా వచ్చే ఆదాయంపై కూడా దృష్టిపెట్టాలన్నారు. లాండ్ పూలింగ్, లాండ్ పార్సిల్స్, చెరువులు, కుంటలు అక్రమణకు గురవకుండా చూసేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించాలని సమావేశంలో చర్చ జరిగింది. డిఐజి స్థాయిలో ఒక ఐపిఎస్ అధికారిని నియమించాలని, ఇద్దరు ఎస్‌పి ర్యాంకు అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సిఎం సూచించారు. హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్ తదితర పట్టణాలన్నింటా లే అవుట్‌లలో కమ్యునిటీ అవసరాలకు ఇచ్చిన స్థలాలు తమ ఆధీనంలో ఉన్నాయా? లేదా ఆక్రమణకు గురయ్యాయా? వెంటనే సర్వే చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ స్థలాల్లో ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పాఠశాలల ఏర్పాటుకు ముందుకొచ్చే కార్పోరేట్ కంపెనీలు, పేరొందిన పాఠశాలల యాజమాన్యాలు వీటిని అప్పగించాలని సూచించారు. ఈ ప్రాంతాలలో పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు కనీసం 25శాతం కోటాగా ఉచితంగా అడ్మిషన్లు ఉండేలా చూడాలన్నారు. దీంతో అన్ని ప్రాంతాల్లో ఆదర్శ పాఠశాలలు అందుబాటులోకి వస్తాయని సిఎం అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ సమీపంలోని పరిసర ప్రాంతాలను ఆహ్లాదకరంగా ఉండే అందమైన జోన్‌గా తీర్చిదిద్దాలని సిఎం అధికారులకు సూచించారు. ఇటు అంబేడ్కర్ విగ్రహం,ఎన్‌టిఆర్ పార్కు, తెలంగాణ అమరుల జ్యోతి, అటు నెక్లెస్ రోడ్డు నుంచి ఇందిరాపార్కు, సంజీవయ్యపార్కు వరకు మొత్తాన్ని ప్ర దపంచస్థాయి సందర్శనీయ ప్రాంగణంగా తయారు చేయాలని సిఎం సూచించారు. హుస్సేన్‌సాగర్ చుట్టూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమణలను తొలగించి పర్యాటకులు, నగర ప్రజల తీరికవేళలో ఆనందంగా గడిపేలా ఈ ప్రాంతం ఉండాలని సిఎం అధికారులకు వివరించారు. దుబాయ్ తరహాపై స్కై వాక్, ఫుడ్ స్టాళ్లు, చిల్డ్రర్ అమ్యూజ్మెంట్ జోన్, గ్రీనరీ లాండ్ స్కేప్‌లు, అభివృద్ధి చేయాలని సూచించారు. అవసరమైతే ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలను మరోరూట్ మళ్లించి, దీన్ని పర్యాటక జోన్ మార్చాలని సూచించారు. వెంటనే అంతర్జాతీయ స్థాయి కన్సల్టెన్సీలతో ఈ ప్రాజెక్టునమూనాలు తయారు చేయాలని సిఎం సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎంముఖ్యకార్యదర్శి శేషాద్రి, సిఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్‌రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్ ఆమ్రాపాలీతో పాటు అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 29-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
పంచమి ఉ.6.23, చిత్త ఉ.10.21
వ.సా.4.31-6.17, దు.ఉ.10.31-11.18
2) మ.3.13-4.00, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.40-8.30
రాహుకాలం-ఉ.1.30-3.00 వరకు

### వార్తాఫలం

**మేషం:** వ్యాపారాభివృద్ధికై మీరు చేసే ప్రయత్నాలు సానుకూల ఫలితాలనిస్తాయి.

**వృషభం:** వాస్తవికత ప్రామాణికగా అడుగులు ముందుకు వేస్తారు. స్వల్ప ధనలాభ సూచన.

**మిథునం:** ఆహార ఆరోగ్య నియమాల పట్ల దృష్టిని సారించడం మంచిది.

**కర్కాటకం:** లాభనష్టాలను బేరీజు వేసుకుని నిర్ణయాలను తీసుకుంటారు. అధిక ధనవ్యయం.

**సింహం:** పత్తిడిని తగ్గించుకోవడానికి గాను బాధ్యతలను ఇతరులకు అప్పగిస్తారు. ఖర్చు అధికం.

**కన్య:** నిర్మాణాత్మక కార్యక్రమాలలో చురుకుదనాన్ని తీసుకువస్తారు. శుభకార్య చర్చలను సాగిస్తారు.

**తుల:** నూతన పంథాలో వినూత్న వ్యూహాలను అమలు పరుస్తారు. దైవదర్శనం చేసుకుంటారు.

**వృశ్చికం:** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. అగ్రిమెంట్స్ కలిసి వస్తాయి.

**ధనుస్సు:** సంగీ సాహిత్యాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. వస్తువుల కొనుగోలు అమ్మకాలు సాగిస్తారు.

**మకరం:** ఉన్నతాధికారుల మెప్పును అందుకోగలుగుతారు. ఋణాలు మంజూరు అవుతాయి.

**కుంభం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలను అందుకుంటారు. నిశ్చింతగా వ్యవహరిస్తారు.

**మీనం:** లౌక్యంగా వ్యవహరించి కార్యక్రమాలను సానుకూల పరచుకుంటారు. వాహనయోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:28/02/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 937952
2nd Prize Rs.7000/- 90608
3rd Prize Rs.3500/-
01144 07091 13305 19717 22316
29762 42546 43276 69542 70513
4th Prize Rs.200/-
0587 0791 1722 2739 6386 6450 7793
8262 8482 9663
5th Prize Rs.100/-
1141 1541 1740 1776 2627 4011 5330
5538 6201 7453
6th Prize Rs.50/-
0070 1420 3084 4413 5715 7371 9004
0081 1439 3087 4461 5765 7498 9052
0193 1443 3128 4600 5881 7521 9085
0210 1446 3129 4767 5971 7608 9129
0238 1540 3192 4807 6046 7732 9259
0348 1627 3204 4948 6318 7869 9490
0377 1703 3296 4991 6544 8058 9744
0696 1978 3363 5040 6551 8186 9758
0725 2071 3545 5156 6618 8226 9761
0792 2139 3546 5248 6920 8227 9953
0840 2238 3704 5254 6955 8383
1350 2360 3985 5294 7070 8629
1357 2683 4070 5454 7082 8645
1371 2841 4138 5549 7148 8947
1392 3013 4289 5630 7189 8983

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 786585
2nd Prize Rs.7000/- 52957
3rd Prize Rs.3500/-
10196 11226 23471 24325 33575
42326 80606 87348 88868 96896
4th Prize Rs.200/-
0776 2458 5029 5211 5764 7393 7737
8554 8592 8833
5th Prize Rs.100/-
0335 2564 2782 3114 5404 5569 6031
7534 8399 9403
6th Prize Rs.50/-
0315 1233 3020 5095 6581 7895 9192
0351 1236 3203 5137 6737 7907 9277
0477 1263 3532 5185 6765 8004 9294
0538 1459 3609 5270 6947 8041 9414
0564 1485 3631 5494 7016 8050 9416
0734 1508 3726 5659 7091 8097 9421
0758 1551 3863 5884 7292 8145 9610
0894 1643 4316 5917 7436 8238 9879
0913 1845 4323 5941 7482 8297 9920
0914 2265 4380 6229 7570 8324 9970
0937 2287 4865 6296 7573 8326
0944 2633 4970 6352 7610 8443
1014 2750 4993 6409 7698 8606
1086 2868 5059 6479 7742 8934
1120 2972 5086 6560 7767 9072

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:28/02/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 336343
2nd Prize Rs.7000/- 79601
3rd Prize Rs.3500/-
00873 06318 12897 13495 49577
64031 86929 90509 97103 97443
4th Prize Rs.200/-
0588 0811 0812 1049 1168 1618 2107
5559 6523 7257
5th Prize Rs.100/-
1060 1542 1844 2475 6606 7004 7200
7838 8086 9995
6th Prize Rs.50/-
0008 0751 2318 3915 5824 7066 8742
0036 0754 2411 3969 5860 7268 8915
0091 0853 2414 4010 5895 7412 8950
0094 0878 2489 4075 6098 7512 9199
0100 0973 2535 4262 6180 7520 9280
0139 0985 2599 4438 6196 7601 9372
0149 1029 2759 4465 6358 7992 9504
0261 1184 3033 4627 6378 8149 9551
0274 1545 3337 4872 6460 8178 9740
0319 1616 3341 4959 6531 8202 9934
0383 1629 3402 5161 6647 8306
0459 1705 3727 5513 6675 8466
0607 1921 3752 5727 6733 8537
0656 1957 3777 5745 6795 8627
0666 1987 3901 5752 7064 8679

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 146210
2nd Prize Rs.7000/- 33866
3rd Prize Rs.3500/-
19778 24114 24254 32353 47423
51332 66308 68088 91465 92083
4th Prize Rs.200/-
0006 1316 1714 2288 4054 5921 6264
7882 8305 9571
5th Prize Rs.100/-
0180 0774 0904 1754 3690 3911 5608
8078 8168 8969
6th Prize Rs.50/-
0236 1201 3052 4432 5831 7108 9051
0262 1433 3054 4537 5868 7618 9062
0312 1731 3078 4542 5914 7645 9113
0356 1764 3200 4581 5938 7848 9263
0364 1792 3511 4840 6039 7895 9392
0386 1942 3629 4923 6042 8089 9402
0640 1959 3684 4934 6120 8114 9649
0693 2099 3730 5003 6183 8300 9687
0706 2183 3937 5067 6265 8442 9840
0717 2218 4000 5075 6311 8501 9981
0737 2221 4104 5135 6351 8619
0788 2462 4167 5218 6837 8639
0971 2493 4332 5241 6876 8695
0978 2507 4341 5363 7050 8955
1117 2714 4358 5536 7061 9015

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:28/02/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 255306
2nd Prize Rs.7000/- 70932
3rd Prize Rs.3500/-
04831 07148 21069 25136 31697
36428 49811 67627 70368 70374
4th Prize Rs.200/-
1533 2178 3245 4017 4589 4699 6103
6544 7284 9448
5th Prize Rs.100/-
0893 0963 2711 3934 5182 5837 7172
8156 9702 9817
6th Prize Rs.50/-
0009 1600 2934 3765 4658 6038 8714
0138 1617 2943 3801 4686 6134 8863
0147 1927 3027 3869 4749 6151 8881
0154 1956 3087 4031 4932 6236 9330
0761 1987 3102 4081 5035 6452 9726
0889 2014 3121 4089 5158 6481 9735
1005 2069 3151 4160 5175 6663 9865
1062 2138 3215 4167 5317 6843 9913
1118 2164 3387 4186 5668 7137 9933
1156 2255 3402 4215 5733 7561 9963
1277 2470 3433 4224 5771 7574
1482 2624 3542 4237 5813 7835
1485 2789 3619 4345 5995 7867
1560 2826 3624 4496 6022 8316
1593 2855 3653 4503 6027 8319

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 697652
2nd Prize Rs.7000/- 57422
3rd Prize Rs.3500/-
02752 05883 17899 26137 26450
35340 37255 59560 63242 80929
4th Prize Rs.200/-
0165 2298 2362 4029 5364 5528 5908
6196 7050 7535
5th Prize Rs.100/-
0678 0941 1940 2534 2724 4627 6854
7809 8820 9850
6th Prize Rs.50/-
0216 1908 3214 4292 5721 7184 8840
0251 2053 3230 4329 5790 7623 8843
0257 2111 3253 4396 6026 7681 8898
0408 2430 3328 4476 6052 7706 8965
0418 2507 3353 4515 6184 7725 9318
0569 2620 3382 4522 6342 7748 9447
0673 2623 3401 4808 6535 7757 9494
0860 2743 3437 5055 6538 7778 9598
1034 2798 3555 5109 6711 7780 9614
1431 2822 3644 5176 6736 8108 9671
1437 2856 3659 5237 6790 8153
1477 2933 3740 5291 6816 8446
1496 3068 3873 5471 6894 8486
1653 3136 3972 5613 6932 8565
1796 3174 4235 5692 6987 8685

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:28/02/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 518194
2nd Prize Rs.7000/- 83741
3rd Prize Rs.3500/-
03345 18793 32683 47109 52030
65812 66521 71021 72504 76033
4th Prize Rs.200/-
0745 2398 2795 3111 3328 3904 4060
5946 7300 7447
5th Prize Rs.100/-
2263 3019 4001 4113 4409 7372 8132
8535 8688 9830
6th Prize Rs.50/-
0109 1678 3155 4914 6099 8375 9309
0171 1744 3342 4925 6235 8408 9313
0172 1753 3467 5005 6266 8420 9326
0201 1796 3491 5023 6278 8474 9383
0506 1815 3620 5024 6720 8503 9400
0576 1825 3623 5135 7116 8704 9417
0684 1895 3634 5298 7223 8712 9444
0747 2302 3637 5313 7232 8801 9618
0883 2378 3783 5366 7401 8869 9712
1089 2396 3821 5429 7499 8990 9996
1200 2696 4096 5550 7679 9147
1481 2720 4251 5560 7699 9252
1538 3039 4264 5665 7815 9253
1546 3087 4487 5705 7945 9279
1593 3148 4660 6090 8337 9303

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 831221
2nd Prize Rs.7000/- 70032
3rd Prize Rs.3500/-
03953 43831 49229 50944 60087
72451 74683 76633 93057 95119
4th Prize Rs.200/-
1531 1645 2598 3814 3939 6317 6391
8668 9300 9303
5th Prize Rs.100/-
0989 3396 3603 4446 5419 6351 7184
8006 9390 9490
6th Prize Rs.50/-
0026 1727 3487 4426 6070 7031 8777
0222 1910 3491 4635 6236 7152 8809
0233 2098 3500 4652 6322 7201 9060
0377 2302 3557 5072 6345 7464 9089
0405 2651 3677 5117 6398 7558 9532
0430 2987 3687 5137 6446 7652 9559
0507 3071 3693 5170 6452 7763 9725
0596 3109 3715 5201 6528 7782 9868
0840 3228 3766 5301 6546 7858 9930
0843 3248 3858 5310 6662 7994 9961
1222 3276 3977 5506 6691 8105
1252 3322 4016 5527 6781 8257
1312 3349 4096 5578 6817 8578
1385 3403 4266 5829 6875 8643
1436 3441 4289 5924 6963 8688

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:28/02/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 425111
2nd Prize Rs.7000/- 63340
3rd Prize Rs.3500/-
42045 46155 53923 70741 75331
83202 85519 95035 95482 98775
4th Prize Rs.200/-
0138 0280 0793 0890 1019 2511 5606
6164 6257 7346
5th Prize Rs.100/-
0000 0100 1486 2681 2864 2881 3468
4038 5772 7021
6th Prize Rs.50/-
0109 1842 2910 4082 5654 6765 8758
0367 1848 3347 4188 5756 6957 8964
0380 1949 3380 4344 5757 7094 9146
0510 1960 3381 4478 5792 7157 9265
0653 2013 3413 4529 5968 7336 9346
0802 2166 3415 4593 6017 7398 9393
0950 2183 3560 4638 6049 7580 9489
0963 2274 3692 4755 6102 7641 9630
0969 2320 3744 4986 6117 7768 9945
1230 2352 3784 5135 6212 8138 9961
1332 2427 3816 5166 6253 8143
1371 2433 3840 5252 6267 8180
1373 2470 3900 5343 6299 8228
1753 2571 3972 5527 6497 8338
1814 2742 4015 5533 6759 8691

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 554459
2nd Prize Rs.7000/- 46663
3rd Prize Rs.3500/-
23490 36620 37809 43135 51912
54265 63496 74558 83904 84770
4th Prize Rs.200/-
1873 2651 3136 5526 5777 6145 6975
7737 8372 9333
5th Prize Rs.100/-
0009 0031 1984 3031 3892 4988 5974
6440 8264 9521
6th Prize Rs.50/-
0003 1361 3161 4398 5880 7088 8809
0099 1502 3320 4519 5892 7134 8918
0456 2231 3587 4542 6086 7182 8947
0460 2239 3657 4555 6153 7244 9027
0501 2244 3680 4609 6215 7308 9290
0646 2271 3742 4700 6231 7352 9363
0679 2311 3758 4825 6338 7579 9504
0706 2377 3808 4859 6445 7654 9523
0810 2383 3816 4879 6480 7661 9698
0813 2393 3886 5024 6542 7796 9931
0881 2413 3895 5100 6768 7831
0952 2790 4095 5191 6851 8269
1074 2926 4111 5215 6853 8335
1301 3035 4121 5554 6887 8460
1343 3072 4139 5568 7031 8531

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:28/02/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 532800
2nd Prize Rs.7000/- 54442
3rd Prize Rs.3500/-
19606 21959 32449 43368 43784
65290 76246 76619 87258 98337
4th Prize Rs.200/-
0546 0851 3093 3260 3841 3850 4137
6377 6759 8633
5th Prize Rs.100/-
0234 0626 0951 2726 2902 4592 5325
6126 6728 9395
6th Prize Rs.50/-
0005 0868 1874 4349 5640 7027 8404
0063 0918 1929 4365 5730 7152 8418
0067 0969 2025 4395 5901 7169 8632
0099 1044 2456 4561 6143 7184 9009
0122 1057 2556 4641 6171 7218 9164
0205 1123 2572 4723 6346 7308 9166
0246 1178 2729 4820 6389 7344 9304
0335 1319 3069 4838 6517 7449 9552
0349 1323 3077 5032 6546 7618 9638
0355 1354 3102 5257 6612 7909 9763
0423 1454 3137 5356 6617 7925
0569 1470 3399 5404 6628 8112
0668 1600 3816 5430 6815 8135
0681 1690 4073 5486 6941 8170
0827 1756 4195 5524 6968 8192

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 831109
2nd Prize Rs.7000/- 53142
3rd Prize Rs.3500/-
18307 29473 31345 42663 53564
64370 75501 86679 97310 97521
4th Prize Rs.200/-
4473 4703 5176 6695 6795 7565 7645
8642 9078 9797
5th Prize Rs.100/-
0018 0822 1828 2226 3046 3091 6022
6326 7449 8806
6th Prize Rs.50/-
0125 1525 2864 4748 6217 7599 9128
0154 1546 3039 4757 6317 7622 9177
0199 1733 3307 4797 6572 7770 9270
0235 1806 3632 4803 6595 7878 9301
0254 1905 3872 4806 6630 7949 9323
0281 2106 3924 4998 6689 8006 9571
0399 2152 3980 5130 6881 8073 9604
0427 2243 4177 5336 6983 8377 9729
0457 2277 4332 5506 7015 8440 9820
0640 2298 4401 5663 7035 8469 9948
0753 2321 4431 5848 7080 8519
0875 2442 4561 5913 7267 8631
0877 2605 4563 6139 7279 8977
1191 2632 4622 6166 7377 8985
1226 2782 4627 6188 7413 9044

## రాకెట్ ప్రయోగం సక్సెస్

>> ఎన్నో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా కులశేఖరపట్టణంలో శ్రీహరికోటకు ప్రత్యామ్నాయంగా లాంచ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. వర్చువల్ విధానంతో కులశేఖరపట్టణం రాకెట్ ప్రయోగ కేంద్రానికి శంకుస్థాపన చేసిన ప్రధానమంత్రి తమిళనాడుకు తాము ఇస్తున్న ప్రత్యేక గౌరవాన్ని ప్రస్తావించారు. మంగళవారం ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా శ్రీహరికోటలో నిర్మితమైన పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి భవనాన్ని, తమిళనాడుకు చెందిన మహేంద్రగిరిలో, కేరళకు చెందిన తిరువనంతపురంలో రెండు భారీ ప్రాజెక్టులు ప్రారంభించారు. బుధవారం కులశేఖరపట్టణంలో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటుకు నిదర్శనంగా ఇస్రో శాస్త్రవేత్తలు అక్కడ ఆర్‌హెచ్ 200 రాకెట్‌ను ఎగురవేశారు. మధ్యాహ్నం సరిగ్గా 1.40 గంటలకు ఈ రాకెట్ నింగి వైపు దూసుకెళ్లింది. ఇదిలావుంటే ఇస్రో ఛైర్మన్‌గా కె.శివన్ ఉన్నప్పుడే భారత్‌లో కొత్త రాకెట్ ప్రయోగ కేంద్రం వైపు మొగ్గు చూపారు. తమిళనాడుకు చెందిన శివన్ ఆ రాష్ట్రంలోని సముద్ర తీరానికి దగ్గర ఉన్న కులశేఖరపట్టణాన్ని అనుకూలమైనదిగా భావించారు. అయితే అప్పట్లో భారీ ఎత్తున స్థలాన్ని ఇవ్వడానికి స్థానికులు అడ్డుచెప్పారు. ఆ తర్వాత ఎన్నో ప్రత్యామ్నాయాలు పరిశీలించినప్పటికీ కులశేఖర పట్టణం మాత్రమే రాకెట్ ప్రయోగ కేంద్రానికి అన్నివిధాలా శ్రేయస్కరమని కేంద్రప్రభుత్వం కూడా అనుమతినిచ్చింది. ఎట్టకేలకు అక్కడ ఏకంగా 2,292 ఎకరాలను సేకరించింది. సుమారు 985 కోట్లను కేటాయించింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఏక్ భారత్, శ్రేష్ట భారత్ నినాదంతో ప్రజల్లోకి వెళుతున్న నేపధ్యాన ఈ భారీ ప్రాజెక్టును ప్రారంభించారు. ఇస్రో ఛైర్మన్‌గా ఎస్.సోమనాథ్ ఇప్పటికే అప్రతిహత విజయాలు సాధించారు. కులశేఖరపట్టణంలో 2025కు ఉపగ్రహాలను మోసుకెళ్లే సామర్థ్యం కలిగిన తొలి రాకెట్ ప్రయోగం జరగనుంది. ఆ తర్వాత అవసరాలను బట్టి, అక్కడ జరిగే అభివృద్ధిని బట్టి భారీ రాకెట్లు, పెద్దపెద్ద ఉపగ్రహాలను సైతం అంతరిక్షంలోకి మోసుకెళ్లే అవకాశం ఉంది. కులశేఖరపట్టణం నుంచి రాకెట్ ప్రయోగం జరిగితే కొన్ని ఉపయోగాలు ఉంటాయని సీనియర్ శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ కారణం చేతనే ఏడేళ్లకు ముందు శివన్ ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు చెబుతున్నారు. శ్రీహరికోట నుంచి రాకెట్‌ను ప్రయోగించినప్పుడు అది శ్రీలంక దేశం ఆకాశ మార్గంపై వెళ్లాల్సి ఉంది. ఈ కారణంగా శ్రీలంకను తప్పించి మన రాకెట్లు అంతరిక్షంలోకి వెళుతున్నాయి. కులశేఖరపట్టణం అయితే శ్రీలంక అడ్డంకి కాదని, నేరుగా నిర్ణీత కక్ష్యకు దూసుకెళ్లవచ్చని శాస్త్రవేత్తల నమ్మకం. ఈ కారణంగా రాకెట్లలో ఉపయోగించే ఇంధనం ఖర్చు తక్కువ అవుతుంది. దీనికి తోడు తమిళనాడులోని మహేంద్రగిరిలో ద్రవ ఇంధనం, క్రయోజనిక్ ఇంజన్ల అభివృద్ధి ఉన్న కారణంగా అవి రాకెట్ ప్రయోగ కేంద్రానికి తొందరగా చేరుకునే అవకాశం ఉంది. శ్రీహరికోట అయితే బెంగళూరు నుంచి శాటిలైట్లు చేరుకోవడం, షార్‌లోనే ఘన ఇంధన కర్మాగారం ఉన్న కారణంగా ఎక్కువ అందుబాటులో ఉండేది. ప్రస్తుతం ఘన ఇంధనాన్ని మాత్రం షార్ నుంచి తరలించక తప్పదు. కాగా తూత్తుకుడి జిల్లా కులశేఖరపట్టణంలో బుధవారం ఉదయం ఒకవైపు నూతన రాకెట్ ప్రయోగ కేంద్రం ప్రారంభమైతే, అదేరోజు రాజకీయ వివాదం చోటుచేసుకుంది. తమిళనాడులోని ఒక రాష్ట్రమంత్రి, డిఎంకె పార్టీ నాయకుడు తాను ఇచ్చిన ప్రకటనలలో మన దేశీయ రాకెట్లు కాకుండా చైనా దేశం తయారు చేసే రాకెట్‌ను ముద్రించడం వివాదానికి దారితీసింది. డిఎంకె మంత్రి తిరుఅనితా రాధాకృష్ణన్ ఇచ్చిన ఈ ప్రకటన చైనా పట్ల డిఎంకె నిబద్ధత కలిగి ఉందని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని విస్మరించిందని భారతీయ జనతా పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. ముఖ్యంగా ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు అన్నామలై రాష్ట్రప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ప్రశ్నించారు.

## గల్ఫ్ బాధితులకు సాయం చేస్తా

### తెలంగాణలో అవకాశాలు బాగా ఉన్నాయి..

### ప్రభుత్వం బాధితులకు ఇచ్చిన మాట నిలుపుకోవాలి: మాజీ మంత్రి కెటిఆర్



బుధవారం సిరిసిల్లలో గల్ఫ్ జైలునుంచి విడుదలై వచ్చిన వారితో మాట్లాడుతున్న మాజీ మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పడిన తరువాత ఇక్కడ పుష్కలంగా అవకాశాలు ఏర్పడ్డాయని గల్ఫ్‌కు వెళ్లకుండ యువత ఇక్కడే ఉంటూ సంతృప్తికర జీవితం గడుపాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు పిలుపునిచ్చారు. బుదవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పెద్దూరు గ్రామస్తులు ఇటీవల జైలు నుంచి విడుదలై వచ్చారు. జైలు నుంచి విడుదలై వచ్చిన వారితో పాటు వారి కుటుంబాలతో కెటిఆర్ మాట్లాడారు. గత18 సంవత్సరాలుగా దుబాయ్ దేశంలోని జైలులో ఉండి విడుదలై వచ్చిన గ్రామస్తులు శివరాత్రి మల్లేశం, రవి కుటుంబాలను కెటిఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా జైలు నుంచి విడుదలై వచ్చిన మల్లేశం, రవిలు మాట్లాడుతూ మీరు లేకుంటే మా కుటుంబాలను చూసే వాళ్లం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాంతం మీకు రుణపడి ఉంటామని బాదితులు పెర్కొన్నారు. బాదితులు వారి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు కెటిఆర్ ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆ తరువాత కెటిఆర్ మాట్లాడుతూ మీ కాళ్లపై మీరు నిలబడేలా తాను వ్యక్తిగతంగా సాయం చేస్తానని గల్ఫ్‌జైలు నుంచి విడుదలైవచ్చిన వారికి భరోసా ఇచ్చారు.జైలులో ఉన్న బాదితుల విడుదల కోసం చాల మంది కృషి చేశారని తెలిపారు. తాను కేవలం పరామర్శకు రాలేదని ఏండ్ల తరబడి జైలులో ఉండి వచ్చిన వీరికి ఇక్కడ ఏం చేయాలో తెలియని పరిస్థితి ఉంటుందన్నారు. వీరంత వారి కాళ్లపై వారు నిలబడేలా తాను వ్యక్తిగతంగా సాయం చేస్తానని కెటిఆర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కూడ గల్ఫ్ బాధితులకు సహయం చేయాలని కోరారు. తెలంగాణ ఏర్పడిన తరువాత ఇక్కడ పుష్కలంగా అవకాశాలు ఏర్పడ్డయాని ఎక్కడెక్కడివారో వచ్చి మన దగ్గర పని చేస్తున్నారని తెలిపారు. గల్ఫ్ పోవాలనుకునే యువకులు ఇక్కడే తమ కుటుంబాలతో ఉండి సంతృప్తికర జీవితం గడుపాలని కోరారు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో దశాబ్దాలుగా వ్యవసాయం లేక భూమి ఉన్న నీరు లేక లక్షలాది మంది కుటుంబాలను విడిచిపెట్టి గల్ఫ్ దేశాలకు వలస వెళ్లారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణలో వ్యవసాయం బాగా అయిందని ఇక్కడే ఉండి పని చేసుకోవాలన్నారు. గల్ఫ్ దేశంలో గత 18 యేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొన్న వీరి జీవితాలే మనకు ఊదహరణ అన్నారు. మన దగ్గర అన్ని అవకాశాలున్నాయని మన వాల్లతో ఆనందంగా ఉండాలన్నారు. 2011లో జైలులో ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని దీంతో నేపాల్‌కు వెళ్లి బ్లడ్‌మనీ 15 లక్షల రూపాయలు ఇచ్చామన్నారు.వెంటనే విడుదలఅవుతారని అనుకున్న ప్పటికి దురదృష్టవశాత్తు అక్కడి చట్టాల వలన ఆలస్యం జరిగిందన్నారు. యేడేళ్ల శిక్షకంటే ముందు రావడం సంతోషకరమన్నారు. జైలు జీవితం గడిపి వచ్చిన వీరందరికి స్వయం ఉపాది కోసం తాను సాయం చేస్తానని కెటిఆర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి, కౌన్సిలర్ సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్ తదితరులున్నారు.

# పశుసంవర్ధక శాఖలో మరో స్కాం: ఆవుల పేరుతో రూ.3 కోట్లు స్వాహా!

ఏపి నుండి 1,200 యూనిట్ల కొనుగోలు

రూ.8 కోట్లలో సగం చెల్లించిన అధికారులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ పశు సంవర్ధక శాఖ కుంభకోణాలకు నిలయంగా తయారయింది. అవకాశం ఉంటే ఏ మాత్రం వదలకోలేని కొందరు అధికారులు కోట్ల రూపాయల మేర కుంభకోణాలకు పాల్పడ్డారు. ఇప్పటికే గొర్రెల పంపిణీ పథకంలో 2.10 కోట్ల రూపాయల కుంభకోణంలో పలువురు పశుసంవర్ధక శాఖ అధికారుల ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. దీనికి సంబంధించి 4 ప్రభుత్వ అధికారుల అరెస్ట్‌లు కూడా జరిగాయి. వీరిలో ఇద్దరు పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరక్టర్లు, ఒక డిప్యూటీ డైరక్టర్‌తో పాటు, జిల్లా భూగర్భ జల శాఖ అధికారిని అవినీతి నిరోధక శాఖ అరెస్ట్ చేసింది. తాజాగా ఇదే పశుసంవర్ధక శాఖలో మరో కుంభకోణం వెలుగులోకి వచ్చింది. గొర్రెల తరహాలోనే పశువుల (ఆవుల) కొనుగోలులోనూ కోట్ల రూపాయల మేర గోల్‌మాల్‌కు పాల్పడ్డారు. ఆవుల కొనుగోలు నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లోని పుంగనూరు సరఫరాదారులను నట్టేట ముంచినట్లు సమాచారం. పశువుల కొనుగోలు చేసే సమయంలో అడ్డగోలుగా అక్రమంగా 3 కోట్ల రూపాయలను పక్కదారి పట్టించి ఆ మొత్తాన్ని స్వాహా చేసినట్లు తెలియవచ్చింది. 2022 జనవరిలో రైతులకు ఆవులను పంపిణీ చేసేందుకు అప్పటి బీఆర్ఎస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఒక్కో ఆవు కలిగిన యూనిట్‌కు 70 వేల రూపాయల చొప్పున పశుసంవర్ధక శాఖ అధికారులు ఈ పథకానికి విలువను నిర్ణయించారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో 12 మంది నుండి సుమారు 1,200 యూనిట్లను అధికారులు కొనుగోలు చేశారు. దీని నిమిత్తం అప్పటి ప్రభుత్వం 8 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఆవులను సరఫరా చేసినందుకు గాను కొంత మేర 4 కోట్ల రూపాయలను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. అయితే మిగిలిన సొమ్ము నెలల తరబడి అవుతున్నా అధికారులు వారికి చెల్లించకుండా ఏదో ఒక సాకు చెబుతూ వచ్చారు. దీంతో 2022 మార్చి నెలలో పుంగనూరు ఆవుల సరఫరాదారులు మిగిలిన సొమ్ము గూర్చి వాకబుచేశారు. అయితే వారికి చెల్లించాల్సిన సొమ్మును అధికారులు అందతో వేరే ఖాతాలకు మళ్లించారు. కొనుగోళ్లతో సంబంధం లేని ఖాతాలకు సుమారు 4.50 కోట్ల రూపాయలను మళ్లించినట్లు తెలియడంతో సరఫరాదారులు అధికా రులను నిలదీశారు. దీంతో ఒకసారి 1.5 కోట్ల రూపాయలు, మరో సారి 40 లక్షల రూపాయలను బాధితులకు చెల్లించారు. మిగిలిన మొత్తం సొమ్ము కోసం వత్తిడి తెస్తున్నా ఫలితం లేకపోవడంతో ఈ విషయాన్ని పుంగనూరుకు చెందిన ఒక ప్రజాప్రతినిధికి ఫిర్యాదు చేశారు. అక్కడ కూడా న్యాయం జరగక పోవడంతో పాటు, ముఠా సభ్యులు ఆవుల సరఫరాదారులను బెదిరించడంతో బాధితులు అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు దీనికి సంబంధించి విచారణ జరిపిన అవినీతి నిరోధక శాఖ అధికారులు పశువుల పేరుతో 3 కోట్ల రూపాయలను దారి మళ్లించినట్లు గుర్తిం చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పశువుల కొనుగోలు నిమిత్తం 8 కోట్ల రూపాయలను విడుదల చేస్తే అందులో 3 కోట్ల రూపాయలను బినామీల ఖాతాల్లోకి మళ్లించినట్లు కనుగొన్నట్లు తెలియవచ్చింది.

# క్వింటా పసుపు రూ.14,225

## రైతుల్లో ఆశలు రేకెత్తిస్తున్న కొనుగోళ్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పసుపు ధరలు క్రమంగా పెరుగుతూ రైతుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి.నిజామాబాద్ వ్యవసాయమార్కెట్‌లో వన్నెల-బి గ్రామానికి చెందిన పన్నాల మహిత,వన్నాల రాజేందర్‌కు చెందిన పసుపుకు ఈ సీజన్‌లోనే అత్యంత ధర14225 అధికంగా పలికింది. 16 క్వింటాళ్లు కలిగిన లాట్‌లో అత్యధిక రేటు రావడంతో రైతులో ఆశలు చిగురించాయి. నిజామాబాద్‌లో బుధవారం మాడల్ ధర 11500రూపాయలు పలికింది. ఈ ఏడాది దిగుబడులు కాస్త తగ్గినా రేట్లు మాత్రం రోజు రోజుకూ పైపైకి చేరుతున్నాయి. రాష్ట్రంలో పసుపు పండించే జిల్లాల్లోని వ్యవసాయ మార్కెట్లలో పసుపు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. రైతులు తీసుకొచ్చిన పసుపునకు వ్యాపారులు మంచి ధరలు చెల్లిస్తున్నారు. తాజాగా క్వింటాలకు గరిష్టంగా 14,005 రూపాయల ధర పలికింది. ఈ ధర కొమ్ము పసుపు కాడి పలుకడం ఈ సంవత్సరం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక కనిష్టంగా 5 వేల రూపాయల చొప్పున ధరకు కొనుగోళ్లు జరిగాయి. పసుపు గోళ రకం గరిష్టంగా 11,511 రూపాయలు, కనిష్టంగా 5,001 రూపాయలు, పసుపు చూర రాకానికి గాను గరిష్టంగా 10,044 రూపాయలు, కనిష్టంగా 6,060 రూపాయలకు వ్యాపారులు కొనుగోలు చేశారు.

# రాష్ట్రంలో భారీఎత్తున కార్మికశాఖ అధికారుల బదలీలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కార్మిక శాఖలో వివిధ హోదాలలో పనిచేస్తున్న అధికారులను బదిలీ చేస్తూ ఆ శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య బుధవారం ఉతర్వులను జారీ చేశారు. కార్మిక శాఖ ప్రధాన కార్యాలయంలో సహాయ కమిషనర్-2గా పనిచేస్తున్న జి.నారాయణస్వామిని, సూర్యాపేట ఏసీఎల్‌గా, జి.బాలనర్సింహస్వామిని ఖమ్మం ఎసీఎల్‌గా బదిలీ అయ్యారు. అదే విధంగా వివిధ ప్రాంతాలలో సహాయ కమిషనర్-3గా పనిచేస్తున్న ఎ.సత్యనారాయణరెడ్డిని కార్మిక శాఖ ప్రధాన కార్యాలయంలో సహాయ కమిషనర్-2గా బదిలీ అయ్యారు. కార్మిక శాఖ ప్రధాన కార్యాలయంలో సహాయ కమిషనర్-3గా పనిచేస్తున్న ఎస్.వెంకటరాముడు భద్రాద్రి కొత్తగూడెం ఏసీఎల్‌గా, ప్రస్తుతం వరంగల్ ఏసీఎల్‌గా పనిచేస్తున్న కోలా ప్రసాద్‌ను కరీంనగర్ ఏసీఎల్‌గా బదిలీ అయ్యారు. కరీంనగర్ ఏసీఎల్‌గా పనిచేస్తున్న ఎం.కోటేశ్వర్లుని కామారెడ్డి ఏసీఎల్‌గా బదిలీ అయ్యారు. జగిత్యాల ఏసీఎల్‌గా పనిచేసునతన్న ఎ.రాజేశ్వరమ్మ వరంగల్ ఏసీఎల్‌గా, అదిలాబాద్ ఏసీఎల్‌గా పనిచేస్తున్న జి.శ్రావణి నిజామాబాద్ ఏసీఎల్‌గా బదిలీ అయ్యారు. మేడ్చల్ ఏసీఎల్‌గా పనిచేస్తుననన పి.ప్రభావతి మహబూబ్‌నగర్ ఏసీఎల్‌గా, మహబూబ్‌నగర్ ఏసీఎల్‌గా పనిచేస్తున్న ఎం.యాదయ్యను మేడ్చల్ మల్కాజిగిరి ఏసీఎల్‌గా బదిలీ అయ్యారు. అదే విధంగా సంగారెడ్డి ఏసీఎల్‌గా పనిచేస్తున్న బి.జనన్‌ను జగిత్యాల ఏసీఎల్‌గా, నిజామాబాద్ ఏసీఎల్ ఇ.ముత్యంరెడ్డిని కార్మిక శాఖ ప్రధాన కార్యాలయం ఏసీఎల్-2గా బదిలీ అయ్యారు. కామారెడ్డి ఏసీఎల్‌గా పనిచేస్తున్న ఎం.సురేంద్రకుమార్‌ను అదిలాబాద్ ఏసీఎల్‌గా, హైదరాబాద్ మెట్రోవాటర్ బోర్డు వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న పొట్ల కృష్ణవేణిలను కార్మిక శాఖ ప్రధాన కార్యాలయం ఏసీఎల్-2గా బదిలీ చేస్తూ కమిషనర్ కృష్ణఆదిత్య ఉత్తర్వులను జారీ చేశారు.

# బోగస్ ఓట్లతో ప్రజాస్వామ్యం అపహాస్యం

హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో 6లక్షల 64వేల నకిలీ ఓట్లు: టిపిసిసి జనరల్ సెక్రటరీ ఫిరోజ్ ఖాన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** బోగస్ ఓట్లతో ప్రాజాస్వామ్యం అపహస్యం పాలవుతుందని టిపిసిసి జనరల్ సెక్రటరీ ఫిరోజ్‌ఖాన్ అవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నో సంవత్సరాలుగా ఎంఐఎం పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో మొత్తం ఓట్లు 21లక్షలు ఉంటే అందులో 6లక్షల 64 వేల ఓట్లు నకిలీవి ఉండటం ఇందుకు నిదర్శనం అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు ఆధారాలను మీడియాకు వివరించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగితేనే ప్రజా స్వామ్యం వర్ధిల్లుతుందన్నారు. అలాంటిది ఒక్కపార్లమెంట్ నియోజకవర్గంలోనే ఈస్థాయిలో నకిలీ ఓట్లు ఉండటం ఏమిటని ప్రశ్నించారు. బూత్‌లెవల్ అఫీసర్స్ (బిఎల్‌వో) అవినీతి అక్రమాలతోనే ఈస్థాయి బోగస్ ఓట్లు నమోద య్యాయని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్ర ఎన్నికల అధికారివికాస్‌రాజ్, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రాస్ లకు ఫిర్యాదు చేయగా చర్యలకు ఉపక్రమిం చిన కొద్దిరోజులకే అప్పటి మంత్రులు ,హరీష్ రావు, కెటిఆర్‌లు వారిపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. బహదూర్‌పురాలో ఒకే ఇంటినెంబర్‌పై 600ఓట్లు పైచిలుకు ఓట్లు ఉండటమేంటని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# కిలో వెల్లుల్లి రూ.400: భారీగా పెరిగిన ధరలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** వెల్లుల్లి ధరలు కొండెక్కాయి. ప్రస్తుతం తెలంగాణలో వెల్లుల్లి కిలోకు 400 రూపాయల వరకూ ధర పలుకుతోంది. కొద్ది రోజుల క్రితం వరకూ కిలో 300 రూపాయల ఉండే రేటు రెండు వారాల్లోనే 100 రూపాయలు పెరగడం విశేషం. ఇతర రాష్ట్రాల నుండి వెల్లుల్లి దిగుమతి అవుతోంది. అయితే ప్రస్తుతం వీటి సరఫరా భారీగా తగ్గిపోయింది. ఈ సంవత్సరం వర్షాభావం కారణంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో వెల్లుల్లి దిగుబడి భారీగా తగ్గి పోయింది. దీంతో సరఫరా తగ్గి డిమాండ్ పెరిగి వినియోగ దారులకు భారంగా మారింది. రిటైల్ మార్కెట్‌లో అయితే కిలో 500 రూపాయలకు వ్యాపారులు విక్రయిస్తున్నారు. ఉత్తరాదిన అనూహ్య వర్షాలు, దక్షిణాధిన వర్షాభావం వల్ల వెల్లుల్లి దిగుబడి దెబ్బతిందని వ్యాపారులు చెబుతున్నారు. చాలా ప్రాంతాల్లో తుపాను కూడా వెల్లుల్లి పంటను నష్టపరిచింది. దీనివల్ల మార్కెట్‌లోకి వెల్లుల్లి సరఫరా తగ్గి ధరలు అమాంతం పెరిగాయి. కాగా మరోవైపు వెల్లుల్లి ధరలను నియంత్రిం చేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వెల్లుల్లి ఎగుమతిపై నిషేధం విధించింది. దేశంలోనే అతిపెద్ద వెల్లుల్లి మార్కెట్లలో ఒకటైన గుజరాత్‌లోని జాముసగర్, మండి మార్కెట్లలో కిలో వెల్లుల్లి టోకు ధర 300 రూపాయల నుండి 350 రూపాయలకు చేరుకుందని వ్యాపారులు వెల్లడిస్తున్నారు. ఇవి అన్ని ప్రాంతాలకు చేరేటప్పటికి కిలో 400 నుండి 500 రూపాయల వరకూ పెరుగుతోందని పేర్కొంటున్నారు. సాధారణంగా ప్రతీ సంవత్సరం చలి కాలంలో వెల్లుల్లి ధరలు పెరుగుతాయి. కొత్త పంట మార్కెట్లోకి వచ్చేంత వరకూ ఇదే పరిస్థితి కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

# తెలంగాణలో స్పెషల్ గ్రేడ్, డిప్యూటీ కలెక్టర్లు బదలీ

## 40 మందికి స్థాన చలనం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** తెలంగాణలో రెవెన్యూ శాఖలో 8 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, 32 డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ బుధవారం జీవో నం.107 జారీ చేశారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా ఉన్న పర్సా రాంబాబు, అగ్రమాడ వెంకట్‌రెడ్డి, బీఎస్ లత, సిహెచ్ మహేందర్‌జి, మహ్మద్ అసదుల్లా, జి.వీరారెడ్డి, డి.వేణు గోపాల్, బి.కృష్ణారావుకు స్థాన చలనం కల్పించింది. అలాగే, డిప్యూటీ కలెక్టర్లు కె.శ్రీనివాస్, సిహెచ్.రవీందర్ రెడ్డి, అంబాదాస్ రాజేశ్వర్, జగదీశ్వర్ రెడ్డి, రాజేశ్వర్, స్రవంతి, వినోద్‌కుమార్, శ్రీనివాసులు, కె.రమాదేవి, ఎన్.ఆనంద్ కుమార్, ఎం.వసుచంద్ర, ఎస్.అశోక్ చక్రవర్తి, దరూరు సుబ్ర హ్మణ్యం, పి.మధుసూధన్, వి.రామ్మూర్తి, కొల్లు దామోదర్ రావు, ఎం.మంగీలాల్, సిద్దం దత్తు, ఎల్.రమేశ్, బూరుగు రాజాగౌడ్, పి.రాంచందర్, బి.వసంత కుమారి, కె.నరసింహ మూర్తి, కె.మాధవి, డి.కొమురయ్య, కె..జ్యోతి, ఇ.నవీన్, మురళీకృష్ణ, డీఎస్ వెంకన్న, డి.చంద్రకళ, ఎన్. వెంకటేశ్‌తో పాటు కె.నారాయణకు ప్రభుత్వం స్థాన చలనం కల్పించింది.

# అమలు సాధ్యం కాని హామీలు ఎందుకు ఇచ్చారు?

## బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు అమలుకు సాధ్యం కాని హామీలు ఎందుకు ఇచ్చారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ప్రశ్నించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపిని టార్గెట్ చేస్తూ స్థాయిని మరిచి కాంగ్రెస్ నేతలు ప్రవర్తిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ వ్యతిరేకత కాంగ్రెస్‌కు లాభం చేకూర్చిం దన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహనం కోల్పోయి మాట్లాడుతున్నా రన్నారు. తెలంగాణలో భవిష్యత్తు బిజెపిదే అనేది తెలిసిపోయిందన్నారు. చాలా మంది సిట్టింగ్ ఎంపిలు మాతో సంప్రదింపులు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ నుంచి కూడా ఎంపిలు మాతో టచ్‌లో ఉన్నారన్నారు. పార్లమెంటు ఎన్నికలకు, ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ ముడిపెడుతుం దన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలు మోసపూరిత వాగ్దానాలు అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక రాజస్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింద న్నారు. రాజస్థాన్‌లో ప్రజలు కాంగ్రెస్‌కు కర్రకాల్చి వాత పెడతారన్నారు. పార్ల మెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ చేతులు విరిచితేగానీ గ్యారెంటీలు అమలు



కాదన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో సొంత ఎమ్మెల్యేలు తిరగబడ్డారని అన్నారు. రాజ్యాసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి ఓటు వేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ నిస్సాహాయ స్థితిలో ఉందన్నారు. మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఉంటే మూడు ముక్కలు అయ్యే పరిస్థితి ఉన్నాయన్నారు. రాష్ట్రంలో తుమ్మితే ఊడిపోయే పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని చెప్పిన రేవంత్‌రెడ్డి అమలుకు సాధ్యం కాని హామీలు ఎందుకు ఇచ్చారన్నారు. నిధులు ఎలా సమకూరుస్తారు, ఎట్లా అమలు చేస్తారో చెప్పాలన్నారు. మజ్లీస్ పార్టీ పట్ల ముస్లిం వర్గాలే వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. మెట్రో అంశంలో బిఆర్ఎస్ మజ్లీస్‌లు కలిసి మెట్రో రాకుండా కుట్రలు చేశారు అన్నారు. ప్రాంతీయ పార్టీలు ఇచ్చే సీట్ల కోసం కుక్కర్తిపడే స్థాయిలో కాంగ్రెస్ దిగజారి పోయిందన్నారు. ఎన్ని కుట్రలు చేసిన మా సంకల్పయాత్రలు అడ్డుకోలేరు అన్నారు. గెలిచే గుర్రాలను మాత్రమే బరిలోకి దించుతామన్నారు. దేశాన్ని విభజించే కుట్రలు కాంగ్రెస్ చేస్తుం దన్నారు. కాంగ్రెస్ విధివిధా నాలు లేని పార్టీ అన్నారు. రేవంత్‌రెడ్డి మాట్లాడే భాష, నోటి దురుసు మాకు రాదన్నారు. రైతాంగ సంక్షేమంపై కాంగ్రెస్ చర్చకు సిద్దమా అంటూ ప్రశ్నించారు. రైతాంగానికి యుపిఏ హాహాయంలో, మోడి హయాంలో ఎన్ని నిధులు కేటాయిం చామో చర్చకు కాంగ్రెస్ సిద్దమా అంటూ ప్రశ్నించారు.

# గిరిజన గురుకులాల్లో సమ్మె

## సంక్షేమ శాఖ అధికారుల సీరియస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో నడుస్తున్న గురుకులాలు, పోస్టుమెట్రిక్ హాస్టళ్లలో పనిచేసే కార్మికులు సమ్మెకు దిగారు. అందుకు దారి తీసిన పరిస్థితులపై గిజన సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనరేట్ అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. సమ్మెను విరమించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు స్పష్టం చేశారు. సంక్షేమ శాఖ అధికారుల వివరాల ప్రకారం ఖమ్మం జిల్లాని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే పోస్టుమెట్రిక్ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో పనిచేసే కార్మికులు మంగళవారం నుండి నిరవధిక సమ్మెకు దిగారు. జిల్లాలోని 30 పోస్టుమెట్రిక్ హాస్టళ్లు, 60 ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు ఉన్నాయి వీటిల్లో దాదాపు 400 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి గత సంవత్సరన కాలంగా వేతనాలు రావడం లేదు. ఈ విషయమై అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం కనిపించకపోవడంతో గత్యంతరం లేక సమ్మెకు దిగారు. క్యాటరింగ్ ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

# 112 మంది వైద్యులపై వేటుకు సిద్ధమైన తెలంగాణ సర్కార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి28:** రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పనిచేస్తున్న దాదాపు 112 మంది వైద్యులపై వేటు వేసేందుకు తెలంగాణ సర్కార్ సిద్దమైంది. ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా.... నెలలుగా డుమ్మా కొడుతున్న వైద్యుల లిస్ట్‌ను తెలంగాణ ఆరోగ్యశాఖ సిద్దం చేసింది. ఉద్యోగాల్లో ఉండి... కాలేజీలకు రాకుండా,విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా ఉన్న డాక్టర్లను విధుల నుంచి తొలగించాలని ఆరోగ్యశాఖ నిర్ణయించింది. వైద్యుల గైర్హాజరు కారణంగా అటు వైద్య విద్యార్థులకు తరగతులు జరగకపోగా... ఇటు అనుబంధ ఆసుపత్రుల్లో వైద్యసేవలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. టీచింగ్ హాస్పిటల్స్ కావడంతో రోగులకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతోంది. దవాఖానాల్లో ఓపీ తక్కువగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆబెసెన్సీలో ఉన్న 112 మంది వైద్యులను గుర్తించి నోటీసులు జారీ చేశారు. వీరిని సర్వీస్ నుంచి టర్మినేట్ చేసేందుకు అధికారులు సిద్దమయ్యారు. వీరి స్థానంలో కాంట్రాక్ట్ రిక్రూట్మెంట్ చేసేందుకు కూడా అధికారులు కసరత్తు ముమ్మరం చేశారని సమాచారం.


తెలంగాణ ప్రభుత్వం

ప్రజారోగ్యం మరియు మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం

నిటీలు/SE(PH)/DB/DPRs/Treated Water/2023-24 తేది: 27.02.2024

01 నం.లు పని: SE (PH) పడమర సర్కిల్ క్రింద ULB లలో ఎంపికైన ULB లు/గుర్తింపబడిన DMA లు కొరకు 24x7 నీటి సరఫరా అమలుకు ప్రతిపాదన తయారీ (నీటి సరఫరా/భూగర్భ డ్రైనేజీ/వరద నీటి కాలువలు) సంపూర్తి నిమిత్తం నాన్ రెవిన్యూ నీటి తగ్గింపు, వ్యర్థనీటిని శుద్ధి తర్వాత పునర్వినియోగం యొక్క సామర్థ్యం మదింపు యాక్విఫేర్ మేనేజిమెంట్ ప్లాన్ ప్రతిపాదన(లు) కొరకు (DPR లు అందుబాటులో వాటికి) DPR ల తయారీ/తాజా నవీకరణలకు కన్సల్టెన్సీ సర్వీస్‌లకు EOI కోరబడుతోంది. EOI దాఖలుకు ముగింపు తేది: 06.03.2024 సా.4.30గం. RFP వివరాలకు https://tender.telangana.gov.in దర్శించండి. సంప్రదించవలసినది: 9154299724.

సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్ (PH) వెస్ట్ సర్కిల్, హైదరాబాద్.

DIPR.No.2842-DP/CL/Advt/1/2023-24 తేది: 28.02.2024



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (5) & (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీత పేరు & చిరునామా: మెస్సర్స్ కార్తికేయ రైస్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్: శ్రీ బూరాడ సాయికిరణ్, తండ్రి: ఆదినారాయణ, డి.నెం. 4/1, కదుము గ్రామం, కాశీనగర్, పర్లాకిమిడి రోడ్డు, కొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా. వేరొక చిరునామా: ప్లాటు నెం. 11, వివేకానంద నగర్ కాలనీ, చర్లపల్లి, ఘట్‌కేసర్ మండలం, కె.వి.రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501301. హామీదారు: శ్రీ బూరాడ సాయి కిరణ్, తండ్రి: ఆదినారాయణ, డి.నెం. 3-104, కూసార వీధి, కదుము గ్రామం, కొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.27-09-2023న (సంక్షిప్త డిమాండ్ నోటీసు తేది.27.10.2023న దినపత్రికలలో ప్రచురించబడినది) జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.27-09-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.65,97,942/- (అక్షరాల అరవై అయిదు లక్షల తొంభై ఏడు వేల తొమ్మిది వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.04.01.2024న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.10-01-2024న (సాక్షి : శ్రీకాకుళం జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.27-09-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

చర మరియు స్థిరాస్తుల వివరములు

పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న మెస్సర్స్ కార్తికేయ రైస్ ఇండస్ట్రీ యొక్క స్టాక్స్, బుక్ డెబ్ట్స్, రిసీవబుల్స్, ప్లాంట్ & మెషినరీ మొ॥నవి.

పార్ట్-2: 1. శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం యస్ఆర్‌ఓ, కొత్తూరు మండలం, కదుము గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.28/9లోని 726 చ॥గ॥లు ఖాళీ స్థల యావధాస్తి శ్రీ బూరాడ సాయికిరణ్, తండ్రి: ఆదినారాయణ గారికి చెందినది. (డాక్యుమెంట్ నెం.2349/2020, తేది:02-11-2020). కొలతలు: తూర్పు నుండి పడమర: 33 అ॥లు (10.065 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం: 198 అ॥లు (60.39 మీ॥లు), హద్దులు: తూర్పు: మజ్జి దండశి గారి ఖాళీ స్థలం, పడమర: బూరాడ సాయి కిరణ్ గారి ఖాళీ స్థలం, ఉత్తరం: బూరాడ ధర్మారావు మరియు కోన కాంతారావు మరియు ఇతరుల ఖాళీ స్థలం, దక్షిణం : కాశీనగర్ నుండి పర్లాకిమిడికి వెళ్ళు ఆర్ & బి రోడ్డు.

2. శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం యస్ఆర్‌ఓ, కొత్తూరు మండలం, కదుము గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.28/8లోని 1720 చ॥గ॥ల విస్తీర్ణం గల ఆర్‌సిసి రూమ్, ఎసి షీట్ గోడౌన్, రైస్ మిల్ మరియు ఖాళీ స్థలం యావధాస్తి శ్రీ బూరాడ సాయికిరణ్, తండ్రి: ఆదినారాయణ గారికి చెందినది. (డాక్యుమెంట్ నెం.2358/2020, తేది:02-11-2020). కొలతలు: తూర్పు నుండి పడమర: 86 అ॥లు (26.23 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం: 180 అ॥లు (54.9 మీ॥లు). రైస్‌మిల్ ఎసిసి టిన్ రూఫ్: తూర్పు నుండి పడమర: 37 అ॥లు (11.28 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం: 54 అ॥లు (16.47 మీ॥లు). మొత్తం ఏరియా: 1998 చ॥అ॥లు (186.49 చ॥మీ॥లు). ఆర్‌సిసి స్లాబ్: తూర్పు నుండి పడమర: 12 అ॥లు (3.66 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం: 12 అ॥లు (3.66 మీ॥లు). మొత్తం ఏరియా: 144 చ॥అ॥లు (13.44 చ॥మీ॥లు). టిన్ రూఫ్ షెడ్డు: తూర్పు నుండి పడమర: 33.66 అ॥లు (10.26 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం: 30 అ॥లు (9.15 మీ॥లు). మొత్తం ఏరియా: 1014 చ॥అ॥లు (94.64 చ॥మీ॥లు). ఖాళీ స్థలం: తూర్పు నుండి పడమర: 11 అ॥లు (3.355 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం: 198 అ॥లు (60.39 మీ॥లు). మొత్తం ఏరియా: 242 చ॥అ॥లు (203.28 చ॥మీ॥లు) మరియు సర్వే నెం.28/9లోని 200 అ॥ల ప్రహరీగోడ వెడల్పుగా కలదు. హద్దులు: తూర్పు: అదే రోజు కొనుగోలు చేసిన బూరాడ సాయికిరణ్ గారి ఆస్తి, పడమర: కిల్లారి రామారావు గారి ఖాళీ స్థలం, ఉత్తరం: జగన్మోహన్ పాత్రో గారి ఖాళీ స్థలం, దక్షిణం: కాశీనగర్ నుండి పర్లాకిమిడికి వెళ్ళు ఆర్ & బి రోడ్డు.

తేది: 28-02-2024 ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# మేడిగడ్డ బ్యారేజీనా బొందలగడ్డనో కెసిఆర్ తేల్చాలి

కెసిఆర్ ఒకటి అంటే మేం వంద అంటాం

పొన్నంకు బండి క్షమాపణలు చెప్పాలి


టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజీనా లేక బొందలగడ్డనా ముందు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముందుగా తెలంగాణ ప్రజలకు స్పష్టత ఇవ్వాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ టి.జగ్గారెడ్డి నిలదీశారు. గాంధీభవన్‌లో బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ మేడిగడ్డకు ఏం పీకనీకి పోతున్నారని కెసిఆర్ నల్లగొండ సభలో ప్రశ్నించినదానికి మా సమాధానం ఏమంటే అవినీతిన పీకనీకి నువ్వు మూటల గట్టిన అనినీతి నోట్ల సంచులు పీకనీకి పోయామని అని తెలిపారు. మేడిగడ్డ బ్యారేజి పిల్లర్లు కుంగింది కూలింది నిజమా కాదా కెటిఆర్ హరీష్‌రావు ముందుగా సమాధానం చెప్పకుండా నీతులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు.ప్రజాధనం దుర్విని యోగం జరగొద్దని బాధ్యులపై చర్చలు ఉంటాయని రాహుల్‌గాంధీ చెప్పారు. ప్రజల పన్నులతో వచ్చిన డబ్బులతోనే ప్రాజెక్టులు కడుతారు. ఇరిగేషన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సభలోనే మేడిగడ్డ కుప్పకూలిపోతున్న తీరును కళ్ళకు కట్టినట్లు చూపారు, ఆర్థికపరమైన అక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కాగ్ రిపోర్ట్‌ద్వారానే అందిన సమాచారం ప్రజలకు వివరించారు. ప్రభుత్వం వచ్చిన తరువాత సిఎంమంత్రులు మేడిగడ్డ వెళ్ళిచూసి వచ్చారు. హరీష్‌రావు మీ మేనమామకు చెప్పు మనం ఇట్ల మాట్లాడటం సరిగా లేదని అని జగ్గారెడ్డి హితవు చెప్పారు. కెటిఆర్! మా సిఎం పిలిచినపుడు కెసిఆర్ ఎందుకు రాలేదు? అసెంబ్లీలో చర్చకు ఎందుకు రాలేదు కడియంశ్రీహరి మాటాలకు విలువలేదు. బాల్కసుమన్‌చిన్నపిల్లాడివి పిలగాడిగా వుండు .బండిసంజయ్ క్షమాపణలు చెప్పేవరకు ఆందోళనలు కొనసాగుతాయి అని అన్నారు. శ్రీరాముడు అనే దేవుడిని బండిసంజయ్,కిషన్‌రెడ్డి మోడి మాత్రమే మొక్కుతున్నట్లు దునియాలో ఎవరు మొక్కనట్లు బిల్డప్ ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. శ్రీరాముడు ఆదర్శమూర్తి రానున్నతరాలకు ఆదర్శంగా ఉంటాడని అన్నారు. రాముడి పేరుతో ఓట్లు అడిగి బిజెపి నేతలు రాజకీయంగా బతుకుతున్నారని అన్నారు.శ్రీరాముడు తల్లిమాటకు లోబడి అడువులకు పోయారు.రాముడు తల్లిని గౌరవించారు మరి నువ్వు తల్లిని గౌరవించవా నీ తల్లిని ఎవరైనా అంటే నీకు కోపం రాకపోవచ్చు కానీ మా అమ్మలగురించి మాట్లాడటం ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. మెదక్ ఎంపిగా పోటీ చేయాలని నాకు ఇంట్రెస్ట్‌లేదు పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి సహకరిస్తాను టైం బాగాలేక ఓడిపోయాను సంగారెడ్డి ప్రజలు ఐదేళ్ళు రెస్ట్ ఇచ్చారు గాంధీభవన్‌లో పార్టీ కోసం పనిచేస్తాను కడియం శ్రీహరి జీవితం తెగిన గాలిపటం అయిందిని ఎద్దేవా చేశారు ఏం అర్థం కాక ఆయన మాట్లాడు తున్నారని అన్నారు. టిడిపిలో ఉన్నప్పుడు చంద్రబాబు మాటేకదా మీరు విన్నది మా పార్టీలో కూడా మా నాయకుడి మాటనే వింటాం అని ఆయన అన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత పౌర సంబంధాల అధికారులదే

## ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలులో సమాచార, పౌర సంబంధాల అధికారులదే కీలక పాత్ర అని రాష్ట్ర ప్రభుత్వ పౌర సంబంధాలు, ప్రోటోకాల్ అంశాల సలహాదారు హర్కర వేణుగోపాల్ అన్నారు. బుధవారం తెలంగాణ సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార, పౌర సంబంధాల శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావుతో పాటు సీనియర్ అధికారులు హాజరైన ఈ సమావేశంలో వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వానికి కళ్లు, చెవులు మాదిరిగా ఉండే సమాచార శాఖ మరింత ప్రొఫెషనల్‌గా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం స్వల్ప కాలంలోనే ప్రవేశపెట్టిన విప్లవాత్మక పథకాలను ప్రజలకు చేరువయ్యేలా చేయాల్సిన బాధ్యత సమాచార శాఖ అధికారులపై ఉందన్నారు. ప్రధానంగా సోషల్ మీడియా ప్లాట్ ఫాంను మరింత విస్తృతంగా ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. గతంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఈ శాఖకు రేవంత్ రెడ్డి



నేతృత్వంలో పునర్వైభవం కల్పించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా శాఖాపరంగా ఆధునీకరణకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికార పత్రిక తెలంగాణ మాస పత్రికను రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామీణ స్థాయి జర్నలిస్టులకు ప్రత్యేకంగా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా హర్కర సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులకు సూచించారు.

# కెసిఆర్‌కు పట్టిన గతే మోడీకి పడుతుంది:ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు సమస్యల సాధన కోసం ఉద్యమిస్తుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా సంకల్పయాత్ర పేరుతో తిరుగుతోన్నదని ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో నిజామ్ కాలేజి చౌరస్తా నుంచి నెక్లస్ రోడ్‌వరకు ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్య మిస్తున్న రైతులకు మద్దతు తెలుపుతూ తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీని నిర్వ హించారు. మోడీ హటావో కిసాన్ బచావో అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే రైతుల పార్టీ అని రైతుకు ఎప్పుడూ అండగా వుండేది కాంగ్రెస్ మాత్రమేనని ఆయన అన్నారు.

# తెలంగాణలో పర్యాటకాభివృద్ధికి అందరూ సహకరించాలి

## పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** తెలంగాణ టూరిజం ప్రమోషన్‌లో భాగంగా సెలబ్రిటి క్రికెట్ లీగ్ (సీసీఎల్), తెలుగు వారియర్స్‌తో తెలంగాణ పర్యాటక శాఖ జట్టు కట్టింది. ఈమేరకు బుధవారం తారామతి బారాదరిలో జరిగిన తెలుగు వారియర్స్ ప్రీ ఈవెంట్ మీట్‌లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమా, క్రికెట్‌కు మన దేశంలో ఉన్న ఆదరణ మరే రంగానికీ లేదన్నారు. సినిమా రిలీజ్ ఉన్నా, క్రికెట్ మ్యాచ్ ఉన్నా అభిమానులు తమ పనులు పక్కనబెట్టి మరీ వాటిని చూడటానికి ఆసక్తి చూపుతారన్నారు. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న పర్యాటక కేంద్రాలకు తగిన ప్రచారం కల్పించి పర్యాటకులను రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఆకర్షించేందుకు ఎన్నో కార్యక్రమాలు రూపొందించబోతున్నట్లు చెప్పారు. పర్యాటక రంగం అభివృద్ధి వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయనీ, తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సిసిఎల్‌తో విజయవంతమైన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో మార్చి 1 నుంచి 3 తేదీ వరకు రెండో దశ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోటీలు జరుగనున్నాయి. హైదరాబాద్‌లో రోజుకు రెండు చొప్పున మూడు రోజుల పాటు 6 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఈ క్రికెట్ లీగ్‌లో మొత్తం సినీ పరిశ్రమల నుంచి 8 జట్లు పాల్గొంటున్నాయి. కాగా, ఫిబ్రవరి 23న షార్జాలో ఈ టోర్నమెంట్ ప్రారంభం కాగా, తొలి దశ లీగ్ మ్యాచ్‌లు ముగిసాయి.

# కొంగు బంగారం గ్రంథాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**తార్నాక, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** గిరిజన కుంభమేళా సమ్మక్క సారాలమ్మ జాతర చరిత్ర ప్రాశస్త్యం, ఆదివాసీ గిరిజన సంప్రదాయాలపైన పరిశోధనా దృష్టితో ఆచార్య సూర్యా ధనంజయ్ రాసిన కొంగు బంగారం(సమ్మక్క సారాలమ్మ) గ్రంథాన్ని మంత్రి సీతక్క ప్రగతిభవన్‌లో ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా మంత్రి మాట్లాడుతూ సమ్మక్క సారాలమ్మ జాతర చరిత్ర ప్రాశస్త్యం, ఆదివాసీ గిరిజన సంప్ర దాయాల గురించి ప్రపంచానికి తెలియజేసే ఉద్దేశ్యం తో కొంగు బంగారం పేరుతో రచించిన ఒ.యూ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ప్రొ. సూర్యాధనంజయ్‌ను మంత్రి సీతక్క అభినందించారు. ప్రకృతి ఆరాధకులైన ఆదివాసీల సంస్కృతికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలైన సమ్మక్క సారాలమ్మల గురించి బయటి ప్రపం చానికి తెలిసింది చాలా తక్కువని, వారి చరిత్ర,సంప్రదాయాలను రచించినట్లయితే ఆదివాసీల చరిత్రను, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసి నట్లేనని మంత్రి తెలిపారు.ఇలాంటి చరనలు మరెన్నో రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ పూర్వ వాణిజ్యపన్నుల అసిస్టెంట్ కమీషనర్ డా.ధనంజయ్ నాయక్, నిజాం కళాశాల సహాయచార్యుడు. డా. రాజారాం తదితరులు పాల్గొన్నారు.




గ్రంధాని ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క రచయిత్రి డా.సూర్య ధనంజయ్

అసంభవమైన గొప్ప వాగ్దానం కంటే చిన్న చిన్న మంచి పనులు మెరుగైనవి.

-మెకాలే

# మాటల్లో కాదు చేతల్లో చూపాలి

ఆటపాటల్లో సాంకేతిక వైద్యవిద్యతోపాటు అన్నిరంగాల్లోనూ భారత్ యువత ఎంతో కీర్తిప్రతిష్టలు సంపాదించి ప్రపంచంలోనే తమ కంటూ ఒక స్థానాన్ని ఏర్పర్చుకుంటుందని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తుందనే ఆవేదన వ్యక్తం అవుతుంది. ముఖ్యంగా ఇటీవల దేశవ్యాప్తంగా బయటపడుతున్న మాదకద్రవ్యాలు విస్తుపోయేలా చేస్తున్నాయి. వేలాది కోట్ల రూపాయల విలువైన మత్తుపదార్థాలు నిత్యం పట్టుబడుతూనేఉన్నాయి. బుధవారం అరేబియా సముద్రంలో గుజరాత్‌లో పోరుబందర్ తీరంవద్ద మూడువేల మూడువందల కిలోల మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. అక్కడే కాదు రోజూ ఎక్కడో ఒకదగ్గర ఈ మాదకద్రవ్యాలు పెద్దఎత్తున పట్టుబడుతూనేఉన్నాయి. ఈ మాదకద్రవ్యాల మత్తులో జరుగుతున్న అనర్థాలు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు దేశప్రతిష్టను మంటగలుపుతున్నాయి. ముఖ్యంగా గోవా, హైదరాబాద్, ఢిల్లీ, ముంబయితోసహా పంజాబ్ రాష్ట్రాల్లోనూ అనేక ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వ్యాపారం అంతకంతకు విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ఈవ్యాపారం వెనుక ముఖ్యంగా విదేశీయులే కీలకపాత్ర వహిస్తున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ఉపాధి, పర్యాటకం, వ్యాపారం, విద్యాభ్యాసం కోసం వీసాతీసుకొని భారత్‌కు వస్తున్న నైజీరియావంటి ఆఫ్రికా దేశాల యువతే ఈమత్తు పదార్థాల విక్రయంలో కీలకపాత్ర వహిస్తున్నారు. హైదరాబాద్‌లో పుడింగ్ మింక్, పబ్‌డ్రగ్స్ వ్యవహారంలో కీలకసూత్రధారి. నైజీరియా నుంచి వచ్చి భారత్‌లో తిష్టవేసిన పేరు మోసిన అంతర్జాతీయ స్మగ్లర్ టోనీ గ్యాంగ్‌తో సంబంధాలున్నాయని పోలీసులు అప్పట్లోనే గుర్తించారు. గోవాలో లక్షలాది రూపాయల విలువైన ఎండిఎంఎ మత్తుపదార్థాలతో ఒక నైజీరియన్ పట్టుబడ్డాడు. విదేశీయుల వీసా గడువు ముగిసిన తర్వాత భారత్‌లోనే తిష్టవేసిన వారి వివరాలు సేకరించి చర్యలుతీసుకోవడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయి. టోనీ విషయంలో కూడా అప్పట్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేవలం మూడునెలల వీసాతో భారత్‌కువచ్చిన టోనీ తొమ్మిదేళ్లుగా దేశంలో ఉంటున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారు. ఇలా ఎందరో భారత్‌లో గోవా, హైదరాబాద్, చండీగఢ్, ఢిల్లీ లాంటి నగరాల్లో యేళ్ల తరబడి వీసా ముగిసిన తర్వాత కూడా కొనసాగుతూ ఈ వ్యాపారాలు చేస్తున్నారు. పోలీసుల దాడుల్లో అప్పుడప్పుడు పట్టుబడుతున్న మాదకద్రవ్యాలు సరఫరా అవుతున్న దాంట్లో పదోవంతు కూడా ఉండకపోవచ్చునని అధికారులు వివరిస్తున్నారు. మొత్తంమీద దేశంలో మాదక ద్రవ్యాల వ్యాపారం రానురాను విస్తరించిపోతున్నది. గతంలో కొకైన్, బ్రౌన్‌షుగర్, చరస్‌వంటి మాదకద్రవ్యాలు పరిమితంగా ఉండేవి. ఎక్కడో మూలనో, సందుగొందుల్లో ఎంతో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వాడకం దార్లు కానీ పోలీసులు అంటే హడలెత్తిపోయేవారు. పట్టుబడితే అటు జైళ్లల్లోనే జీవితం ముగిసిపోతుందన్నట్లుగా భయపడేవారు. రానురాను ఆ భయభక్తులు సన్నగిల్లడం, చట్టంలో ఉన్న లొసుగులతో తప్పించుకోవచ్చుననే ధీమా పెరగడంతో క్రమేణ ఒక వ్యూహం ప్రకారం వాడకందార్లను పెంచుకుంటున్నారు. వాస్తవంగా తెలంగాణరాష్ట్రం వరకుపరిశీలించినా నూతన ముఖ్యమంత్రి మాదకద్రవ్యాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని, రాష్ట్రంలో ఎక్కడా మత్తుపదార్థాల వ్యాపారం కానీ, వినియోగం కానీ జరగకూడదని తీవ్రంగానే హెచ్చరించారు. అందుకు తగినట్టుగా యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నారు. దాడులు జరుగుతున్నాయి. పట్టుకుంటున్నారు. అయినా ఇవి ఆగడంలేదు. నిన్న హైదరాబాద్‌లో ప్రముఖ హోటల్‌లో జరిగిన డ్రగ్‌పార్టీ వ్యవహారంలో సరఫరాదారున్ని సైబరాబాద్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. హోటల్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. కొందరిని అరెస్టు చేశారు. మరోప్రముఖ సినీ డైరెక్టర్‌ను విచారణకు పిలిపిస్తున్నారు. అక్కడ ఎంతో కాలంగా డ్రగ్‌పార్టీలు జరుగుతున్నట్లు దర్యాప్తులో వెలుగు చూసింది. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో ప్రధానంగా బలైపోతున్నది యువతీయువకులే. ఇటీవలకాలంలో ఏడు, ఎనిమిదితరగతులు చదువుతున్న అన్నెంపున్నెం ఎరుగని విద్యార్థులను కూడా ఒక పథకం ప్రకారం ఈ విషవలయంలోకి దించుతున్నారు. సమాజంపై ఇంతటి ప్రభావం చూపుతున్నా పటిష్టమైన చర్యలు తీసుకోవడంలేదు. పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ముఖ్యంగా మాదకద్రవ్యాలతోసహా పట్టుబడుతున్నకేసుల్లో తిరుగులేని సాక్ష్యాలు సేకరించి రుజువులతో న్యాయస్థానాల ముందు నిందితులను ఉంచినేరాలు నిరూపించడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. దీంతో మళ్లీ, మళ్లీ నేరాలు చేసేందుకు నిందితులు వెనుకాడడం లేదు. అంతే కాదు పటిష్టంగా వ్యవహరించకపోవడం వల్లనోలేక చట్టంలో ఉన్నలొసుగులో ఏమోకానీ చిన్నపాటి శిక్షలతోజైలుకు వెళ్లినా తిరిగి వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఈ మహమ్మారిని పారద్రోలేందుకు నార్కోటిక్ విభాగమేకాదు స్థానికపోలీసుల సహకారం కూడా ఎంతోఅవసరం. స్థానిక పోలీసులను ఇందులో భాగస్వాములను చేయాలి. ఏదిఏమైనా మానవజీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అంతేకాదు వీటిని నిరోధించే విషయంలో బాధ్యతఅంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన తరుణమిది.



ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.

సెనెకా



కోపం ఒక ఘనత అనుకొని, లాభం అనుకొని దానికి లొంగిపోయిన వారికి, అందువల్ల కలిగే కీడు అనుభవించక తప్పదు.

తిరువళ్లువర్

# మితిమీరుతున్న కార్చిచ్చు ప్రమాదాలు

*ఉష్ణమండల వర్షారణ్యాల్లో లేదాఆకురాల్చే అడవుల్లోని ఉష్ణోగ్రత జోన్‌ల్లో అరుదుగా కార్చిచ్చులు సంభవిస్తుంటాయి. అయితే ఎక్కువ వర్షపాతం, పటిష్టమైన శీతోష్ణస్థితి కలిగిన అతి శీతల ప్రాంతాల్లో పెరిగే కోనిఫెరస్ అడవుల్లో నిత్యం హరితవనాలతో ఉండేప్రాంతాల్లో అంతగా మంటలు వ్యాపించకపోయినా, వేడి,పొడారే ప్రదేశాల్లో చెట్ల చిటారుకొమ్మలు మంటలకు బలైపోతున్నాయి. గాలి, ఇంధనం ఈ రెండూ పొడిగా ఉంటేనే మంటలు వ్యాపిస్తాయి. యూకలిప్టస్, ఓకు వంటి నిత్యహరిత వృక్షాల పచ్చని ఆకులు మందేతత్వం కలిగిన మైనపు పూతలతో ఉంటాయి. పచ్చదనం ఉన్నప్పటికీ భయంకరంగా జ్వాలలు రేపుతుంటాయి. ఒకసారి మంటపుడితే గంటకు 15కిమీ వేగంతో గాలివాటుబట్టి మంటలువ్యాపిస్తాయి. వాతావరణం మారే వరకు ఇంధనం అయిపోయేవరకు మంటలు వ్యాపిస్తూనేఉంటాయి.*



కనుకుల యాదగిరి రెడ్డి

ప్రపంచానికి అవసరమైన ఆక్సిజన్‌లో 20 శాతం ప్రాణవాయువును అమెజాన్ అడవులు అందిస్తుంటాయి. అందుకే ఈ అడవులను ప్రపంచానికి ఊపిరితిత్తులుగా అభివర్ణిస్తుంటారు. దక్షిణ అమెరికాలోని బ్రెజిల్, పెరూ, కొలంబియాల్లో విస్తరించిన ఈ అడవులు జీవ వైవిధ్యానికి పెట్టింది పేరు. బ్రెజిల్ వాయువ్య ప్రాంతం నుంచి పెరు, కొలంబియా, వెనిజులా, ఈక్వెడార్, బొలీవియా, గయానా, ఫ్రాన్స్ వరకు లక్షలాది కిలోమీటర్ల విస్తీర్ణంలో ఇవి వ్యాపించి ఉన్నాయి. అయితే బ్రెజిల్ పరిధిలోని ఈ అడవుల్లోనే తరచుగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రపంచంలోని జీవ వైవిధ్యంలో 10శాతం ఈ అడవుల్లోనే ఉంది. ఇలాంటి అడవులు తరచుగా దావాగ్నికి గురికావడం అత్యంత విషాదకరం. సహజంగా నిప్పంటుకునే లక్షణం ఈ అడవులకు లేకపోయినా, తరచుగా ఎందుకు దహించుకుపోతున్నాయన్నది ప్రశ్నగా మిగిలింది. చాలావరకు మానవ కల్పిత చర్యలే ఈ అడవులు దగ్ధం కావడానికి దారి తీస్తున్నాయని అనేక సంఘటనలను బట్టి తెలుస్తోంది. ఇటీవల చిలీ ద్వీపకల్పంలో అడవులు కార్చిచ్చుకు బలికావడం, దాదాపు 200 మంది వరకు ప్రాణాలు కోల్పోవడం తెలిసిందే. మనదేశంలోనూ అడవులను కార్చిచ్చు ప్రమాదాలు 52 శాతంవరకు పెరిగాయని కౌన్సిల్ ఆన్‌ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ విశ్లేషణ వెల్లడించింది. గత యేడాది 2023లో కూడా అగ్నిప్రమాదం అంటే ఎరుగని గోవాలోని తేమ అడవుల్లో, కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్ అడవుల్లోనూ కార్చిచ్చు సంఘటనలు సంభవించాయి. ఎల్‌నినో వాతావరణ పోకడవల్ల కూడా పొడివాతావరణం ఏర్పడి అడవుల్లో కార్చిచ్చు చెలరేగడానికి దోహదం చేస్తుందని ప్రపంచ వాతావరణ సంస్థ చెబుతోంది. మధ్య, తూర్పు ఉష్ణమండల పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు వేడెక్కడానికి ఎల్‌నినో వాతావరణానికి సంబంధం ఉంటుంది. అయితే భారత దేశంలో అడవులు తగులబడే సంఘటనల్లో చాలావరకు మానవ కల్పితమైనవిగానే ఉంటున్నాయి. అకాల అధిక ఉష్ణోగ్రతలు, లోటువర్షపాతం, ఇవన్నీ వృక్షసంపద తీవ్రమైన పొడిబారడానికి దారితీస్తాయి. ఫలితంగా అగ్నిప్రమాదాలు వేగంగా వ్యాపించడానికి కారణమవుతుంది. వచ్చే ఐదేళ్లలో ప్రపంచం 1.5 డిగ్రీల ఉష్ణోగ్రత స్థాయి పరిధిని అధిగమిస్తుందని ప్రపంచ వాతావరణ సంస్థ గత యేడాది మేలో తన నివేదికలో పేర్కొంది. అంటే రానున్న ఐదేళ్లలో ఉష్ణోగ్రత అసాధారణంగా పెరగడంతోపాటు అస్థిర వర్షపాత పోకడలు నెలకొని దుర్భిక్షానికి, వరదలకు దారి తీస్తుందని ఆ నివేదిక హెచ్చరించింది. అడవులు పొడిబారడం వల్లనే కాదు, మానవ చర్యల వల్ల ముఖ్యంగా స్థానికులు కొందరు తమ ప్రయోజనాల కోసం అడవులను తగులబెట్టడం జరుగుతోంది. అడవుల్లో ఎండిన ఆకులపై కాలిన సిగరెట్టు, బీడీల వల్ల కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీసే సంఘటనలు ఎదురవుతుంటాయి. ఈ కార్చిచ్చు ప్రమాదాలన్నీ సహజమైనవి కావని, రైతులు తమ పొలాలను ఖాళీ చేయడానికి పంటలకోతల తరువాత మిగిలిన గడ్డిని, పొట్టను తగులబెడుతున్నారని ఉపగ్రహాల ద్వారా తెలిసిందని గత యేడాది మార్చిలో అప్పటి ఒడిశా అటవీ, పర్యావరణ శాఖమంత్రి పికె అమిత్ వెల్లడించడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. అలాగే గత యేడాది మార్చిలోనే తమిళనాడులోని కోడైకెనాల్ కొండల సమీపంలో భారీఎత్తున అడవులు దగ్ధమయ్యాయి. గోవా, అసోం, మణిపూర్ అడవుల్లో మంటలు చెలరేగాయి. మణిపూర్ పోలీసులు గతయేడాది మార్చిలో అడవిలో ఎండుగడ్డిని తగులబెట్టిన ముగ్గురు తేనె వేటగాళ్లను అరెస్ట్‌చేశారు. ఈ వేటగాళ్ల దుందుడుకు చర్యవల్ల మణిపూర్‌లోని ఆగ్నేయ భాగం తెంతకాంగ్లా చింగ్టోల్ అడవుల్లో మంటలు చెలరేగాయి. సాధారణంగా మార్చి నుంచి వేసవి



ప్రారంభమై అడవుల్లో కార్చిచ్చు ఏర్పడే పరిస్థితులు కనిపిస్తుంటాయి. గత యేడాది మార్చి 14నాటికే దేశంలో 337 కార్చిచ్చు సంఘటనలు సంభవించాయని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం తెలుస్తోంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 38, జార్ఖండ్‌లో 18, మణిపూర్‌లో 16, మేఘాలయలో 15, మిజోరంలో 44, ఒడిశాలో 147 కార్చిచ్చు ప్రమాదాలు జరిగాయి. ఏదేమైనా మనదేశంలో వేసవి కాలంలో అడవుల కార్చిచ్చు సంఘటనలు జరగడం పరిపాటిఅయింది. 2020 నవంబర్ నుంచి 2021 జూన్ వరకు కార్చిచ్చు సీజన్‌లో మోడెరేట్ రీసల్యూషన్ ఇమేజింగ్ స్పెక్ట్రో రేడియోమీటర్ (ఎమ్‌ఒడిఐఎస్) ఉపయోగించి 52,785 కార్చిచ్చు సంఘటనలను గుర్తించగా, ఎస్‌ఎన్‌పిపి-విఐఐఆర్‌ఎస్ (సుయోమీ-నేషనల్ పోలార్ ఆర్బిటింగ్ పార్టనర్‌షిప్-విజిముల్ ఇన్‌ఫ్రారెడ్ ఇమేజింగ్ రేడియోమీటర్ సుయెట్) ఉపయోగించి 3,45,989 కార్చిచ్చు సంఘటనలను గుర్తించారు. పొడిబారి ఎండి, ఆకురాల్చే అడవుల్లో తీవ్రమైన కార్చిచ్చు సంఘటనలు సంభవిస్తుంటాయి. నిత్యం పచ్చగా ఉండే అడవుల్లో, పర్వత ప్రాంతాల సమశీతోష్ణ అడవుల్లో కార్చిచ్చు ప్రమాదాలు చాలా తక్కువగా ఉంటాయి. దేశంలోని అడవుల్లో 36 శాతం తరచుగా కార్చిచ్చు ప్రమాదాలకు దారితీసేవిగా ఉంటోంది. దాదాపు నాలుగుశాతం అడవులు తీవ్రమైన కార్చిచ్చు జోన్‌గా ఉండగా, ఆరుశాతం అడవులు చాలా భారీకార్చిచ్చు ప్రమాదాల జోన్‌గా ఉంటున్నాయి. ఫారెస్ట్ ఇన్వెంటరీ రికార్డులప్రకారం భారతదేశంలో 54.40శాతంఅడవులు, అప్పుడప్పుడు కార్చిచ్చులకు బలవుతుండగా, 7.49శాతం అడవులు మధ్యస్తంగా తరచుగా అగ్నిప్రమాదాలకు నెలవుగా ఉంటున్నాయి. 2.40 శాతం అడవులు అధికంగా కార్చిచ్చు సంభవించే స్థాయిల్లో ఉన్నాయి. కార్చిచ్చు కారణంగా చెట్టు, జీవ కణజాలం ప్రాణాంతక ఉష్ణోగ్రతకు బలైపోతుంది. చెట్టు బెరడు కిందనున్న ఫ్లోయెం, కాంబియం అనే జీవ కణజాలం నాశనమవుతుంది. 49డిగ్రీల సెంటిగ్రేడ్ (120 డిగ్రీలఫారన్‌హీట్)తో ప్రారంభమై ఒక గంటసేపు ఈ వేడి కొనసాగితే చెట్టు జీవకణజాలం మాడిమసైపోతుంది. చెట్లకలప పదార్థం జ్వలించే ఉష్ణోగ్రత సుమారు 343డిగ్రీల సెంటిగ్రేడ్ (650 డిగ్రీల ఫారన్‌హీట్) వరకు ఉంటుంది. అలాగే జ్వాల నుంచి వెలువడే ఉష్ణోగ్రత 870 నుంచి 980 డిగ్రీల సెంటిగ్రేడ్ (1600 నుంచి 1800డిగ్రీల ఫారన్‌హీట్)వరకు ఉంటుంది. ఉష్ణమండల వర్షారణ్యాల్లో లేదాఆకురాల్చే అడవుల్లోని ఉష్ణోగ్రత జోన్‌ల్లో అరుదుగా కార్చిచ్చులు సంభవిస్తుంటాయి. అయితే ఎక్కువ వర్షపాతం, పటిష్టమైన శీతోష్ణస్థితి కలిగిన అతిశీతల ప్రాంతాల్లో పెరిగే కోనిఫెరస్ అడవుల్లో నిత్యం హరితవనాలతో ఉండేప్రాంతాల్లో అంతగా మంటలు వ్యాపించకపోయినా, వేడి, పొడారే ప్రదేశాల్లో చెట్ల చిటారు కొమ్మలు మంటలకు బలైపోతున్నాయి. గాలి, ఇంధనం ఈ రెండూ పొడిగా ఉంటేనే మంటలు వ్యాపిస్తాయి. యూకలిప్టస్, ఓకు వంటి నిత్యహరిత వృక్షాల పచ్చని ఆకులు మందేతత్వం కలిగిన మైనపు పూతలతో ఉంటాయి. పచ్చదనం ఉన్నప్పటికీ భయం కరంగా జ్వాలలు రేపుతుంటాయి. ఒకసారి మంటపుడితే గంటకు 15కిమీ వేగంతో గాలివాటుబట్టి మంటలు వ్యాపిస్తాయి. వాతావరణం మారేవరకు ఇంధనం అయిపోయే వరకు మంటలు వ్యాపిస్తూనేఉంటాయి. ఈకార్చిచ్చు సంఘటనలను నివారించడంలో శాటిలైట్‌ఆధారిత రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ, జిఐఎస్ పరికరాలు సమర్థంగా పనిచేస్తున్నాయి. కెనడా ఫారెస్ట్ ఫైర్‌డేంజర్ రేటింగ్ సిస్టమ్ (సిఎఫ్‌ఎఫ్‌డిఆర్‌ఎస్)రూపొందించిన ఫైర్‌వెదర్ ఇండెక్స్ (ఎఫ్‌డబ్ల్యుఐ) ఆధారంగా ఇవి పనిచేస్తున్నాయి. కార్చిచ్చు ప్రమాదాలుఎప్పుడు ఏసమయంలో సంభవిస్తాయో ముందుగా ఈవ్యవస్థలు అంచనా వేయగలుగుతున్నాయి. కార్చిచ్చులను నివారించడానికి మూడు దశలవారీగా సమర్థవంతమైన చర్యలుచేపట్టడం అవసరం. మొదట ఇంటర్నెట్, భౌగోళిక క్షేత్రస్థాయి సాంకేతికతలను అందిపుచ్చుకోవడం తప్పనిసరి. అగ్నిప్రమాదాలకు ముందు ఎక్కడైతే ప్రమాదాలు ఏర్పడే పరిస్థితులు ఉంటాయో అక్కడ సమగ్రమైన సమీక్షచేయాలి. ఈ సమాచారాన్ని కార్చిచ్చు నివారణ ప్రణాళికల్లో ఉపయోగించుకోవాలి. అగ్నిప్రమాద ఆధారిత హాట్‌స్పాట్ డేటాతోపాటు ఇతర ప్రాంతాలను పరిగణనలోకి తీసుకోవాలి. అడవుల్లో అభివృద్ధి పేరిట మౌలిక సదుపాయాలు కల్పించడం, అడవుల ఆధారంగా నెలకొన్న ఆర్థిక, సామాజిక అంశాలను సమగ్రంగా అధ్యయనం చేయడం అవసరం. రెండో అంశం అడవుల్లో మంటలను నివారించడానికి అటవీ శాఖ సిబ్బంది మాత్రమే సరిపోదు. అడవులకు ఆనుకునిఉన్న స్థానికప్రజల సహాయం ఎంతోముఖ్యం. తమ జీవనాధారం కోసం అడవులపై ఆధారపడే సమాజాలను అలాగే తరచుగా కార్చిచ్చులకు బలైనష్టపోతున్న బాధితులను కూడా ఈ ప్రమాదాల నివారణలో బాధ్యతలు అప్పగించడం సమంజసమవుతుంది. దేశంలో చాలా చోట్ల స్థానిక ప్రజా సమాజాల సహకారంతోనే కార్చిచ్చు ప్రమాదాలు నివారించగలుగుతున్నారు. ●

# ప్రజావాక్కు



### ఉద్యోగుల ఆవేదన పట్టేదెవరికి?

రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖలో వివిధ విభాగాలలో గత 15ఏళ్లగాసుమారు 22వేలమంది వివిధహోదాలలో పని చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబాన్ని కూడా పోషించుకోలేక పస్తులుంటున్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గతంలో ప్రభుత్వానికి ఎన్నో వినతిపత్రాలు ఇచ్చినా స్పందన శూన్యం అని వాపోతున్నారు. 2023 ఆగస్టు 17 నుంచి 45 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో, ప్రదేశాల్లో సామూహిక, రిలే నిరాహార దీక్షలుచేశారు. అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రాలను సమర్పించారు. దీక్షలు విరమించి విధుల్లో చేరితేనే చర్చలు జరుపుతామని గత ప్రభుత్వం ప్రకటించడంతో విధులలో చేరారు. ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమానవేతనం చెల్లించేలా ఏర్పాటుచేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### నిజం నిలకడ మీద తెలుస్తుంది

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోయి పది సంవత్సరాలు అవుతోంది. పదిసంవత్సరాలలో ఎపిలో జరిగిన ఏ ఎన్నికల్లోను కాంగ్రెస్ గెలవలేకపోయింది. కనీసం ఖాతా తెరవలేకపోయింది. ధరావత్తును దక్కించుకోలేకపోయింది. ఎపిలో కాంగ్రెస్ పార్టీకి ఇలాంటి దయనీయమైన పరిస్థితిఎప్పుడూ ఎదురుకాలేదు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా విడగొట్టి రెండు ముక్కలు చేయడమే కాంగ్రెస్ పార్టీ ఈ స్థితికి కారణం. కాంగ్రెస్ ఈ విషయంలో తప్పు చేసింది. అయితే కాంగ్రెస్‌తోపాటు బిజెపి, టిడిపిలు కూడా తప్పు చేశాయి. అయితే ఆ పార్టీలకి ఎటువంటి నష్టం జరగలేదు.

-ఎం.ఎస్.శర్మ, హైదరాబాద్

### ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వాలి

నిరుద్యోగ సమస్యకి కొత్త పరిష్కారం లభించాలంటే వేరే రంగాలపై దృష్టిపెట్టాలి. స్వయం ఉపాధి, వ్యవసాయం, విదేశీయానం లాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఉద్యోగం లేకపోతే అన్నీ ఆగిపోతాయి. ఆదాయం చాలా అవసరం. వివాహం, సంతానం వగైరా ఉద్యోగం ఉంటేనే వీలుపడుతుంది. స్వయం ఉపాధి విద్యతో సంబంధం లేకుండా ప్రతీ వ్యక్తి తనకు నచ్చిన, వచ్చిన రంగాలలో ప్రభుత్వం ఉచితంగా ఆరు నెలల ట్రైనింగ్ ఇవ్వాలి.

-శశిధర్, విశాఖపట్నం

### స్వార్థ ప్రయోజనం వీడాలి

జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన పిదప ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లపై ఉక్కుపాదంమోపి వారి కోర్కెలపై ఆందోళన చేసేందుకు అవకాశం ఇవ్వకుండా అణచివేస్తోంది. ఈ విషయంలో ఉద్యోగసంఘాల కార్యాచరణ నానాటికీ తీసికట్టుగాఉన్నాయి. చలో విజయవాడకార్యక్రమానికి ఉవ్వెత్తున 'సిద్ధం' కాగా తాత్కాలికంగా వాయిదా వేయడం నాయకులు చేతకానితనానికి నిదర్శనంగా కనిపిస్తోంది. పదమూడు లక్షల మంది సంక్షేమం కంటే ప్రభుత్వ పెద్దల అడుగులకు మడుగులొత్తడమే నాయకుల ఎజెండాగా మారింది. కనీసం కరవుభత్యం బకాయిలనూ సాధించుకోలేని దౌర్భాగ్యస్థితిలో రాష్ట్ర జేఏసి ఉండడం నేతల చేతగాని తనానికి నిదర్శనం. నాయకత్వం వహించేవారుస్వార్థప్రయోజనాలకుస్వస్తిపలకకపోయినట్లయితే సభ్యులకు రక్షణ కల్పించవలసిన సంఘాలు కాలగర్భంలో కలిసిపోవడమే కాకుండా, నాయకులు చరిత్ర హీనులుగా నిలవగలరు.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### ప్రజలు గుణపాఠం చెప్పేనా?

అధికారంలోఉన్నన్నాళ్లు పేదవారికోసం ఏమిచేయలేదు. తమ పార్టీ వారి కోసం డబ్బులున్న వారికోసమే అన్ని చేశారు. బిఆర్ఎస్ పథకాల ఫలాలను వారే అందుకున్నారు. అందుకే బిఆర్ఎస్ ఓడి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వచ్చీ రాగానే పేద ప్రజలకు సేవచేయడంలో వేగాన్ని కనబరుస్తూ రెండు గ్యారెంటీలను అమలు చేసింది. మిగిలిన నాలుగు గ్యారెంటీల అమలు కోసం ప్రజాపాలన ప్రారంభించింది. అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. వారం రోజుల్లో లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికి ప్రభుత్వం న్యాయం చేయాలి. సంక్షేమ ఫలాలు అందించడానికి కృషి చేయాలి. ప్రతిపక్షాల వారు చాలా తొందర పడుతున్నారు. తాము చేయలేని పనులను చేస్తున్నందుకు కాంగ్రెస్‌పార్టీని విమర్శిస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పరిశోధనలు జరగాలి

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో విద్యవైద్యం వ్యవసాయం పంచాయతీరాజ్ అన్ని రకాల సంస్థలలో ఆయా శాఖలలో వివిధస్థాయిలలో ఉద్యోగాలుచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను ఆయా శాఖలో నూతన సంస్కరణలు చేపట్టాలి. సంస్థల అభివృద్ధికి అవసరమైన సలహాలను సూచనలను ఇవ్వడానికి పరిశోధనలను ప్రభుత్వ సంస్థలు నిర్వహించాలి.

-రాపాక రవీందర్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# జల వివాదాలకు ముగింపులేదా?

డాక్టర్ కోలాహలంరామ్ కిశోర్

తెలంగాణకు కృష్ణాజల్లాలో న్యాయమైన వాటాను సాధించే అంశంపై రేవంత్ రెడ్డి నూతన ప్రభుత్వం వెంటనే శ్రద్ధ చూపించాలి. తెలంగాణలో గత ప్రభుత్వంలో లోపాలు వెతకడానికి, చర్చించడానికి చాలా సమయంఉంది. ముందుగా తక్షణావసరాలపై నూతన ప్రభుత్వం చొరవచూపాలి. శ్వేతపత్రాలను విడుదల చేస్తూ ప్రాజెక్టుల చుట్టూ విమర్శలు, ప్రతి విమర్శలతో కాలక్షేపం చేయడంసరికాదు. కీలకమైన ట్రిబ్యు నల్‌కు సంబంధించిన అంశాలపై దృష్టిని సారించాల్సిన అవసరం ఉంది. వచ్చేనెల నుండే వాదనలు ప్రారంభం కావాల్సి ఉండగా అందుకు సంబంధించిన స్టేట్మెంట్ ఆఫ్ కేసుని ఇంతవరకు మన ప్రభుత్వం తరపున దాఖలు చేయలేదు. నూతన ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపకపోవడంతో ఇంటర్ స్టేట్ విభాగం అధికారులు ఏం చేయాలో తెలియని సంధిగ్ధ స్థితిలోఉన్నారు. కరవు వర్షపాతం లాంటి పరిస్థితులతోపాటు సాగుకు యోగ్యమైన భూములు క్యాచ్మెంట్ ఏరియా విస్తీర్ణం తదితర అంశాల వారీగా ట్రిబ్యునళ్లు నదీ జలాల్లో వాటాలను కేటాయిస్తాయి. అందుకు విరుద్ధంగా కేవలం అప్పటికే వినియోగంలో ఉన్నకృష్ణా జలాలను మాత్రమే ఎపి పునర్విభజన చట్టం2014లోని సెక్షన్ 89ప్రకారంప్రాజెక్టులవారీగా ఎపి, తెలంగాణకు జలాలను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం గతంలో బ్రిజేష్ కుమార్‌కు మార్గదర్శకాలను జారీ చేసింది. కానీ ఆ మార్గదర్శకాలతో తెలంగాణకు ఒరిగింది ఏమీ లేదు. అంతరాష్ట్ర జలవివాదాలు చట్టం 1956లోని సెక్షన్ మూడు ప్రకారం ట్రిబ్యునల్ విచారణ చేసే అధికారం కల్పించాలని సుదీర్ఘ పోరాటం చేసింది. దీంతో దిగివచ్చిన కేంద్రం సెక్షన్ మూడు ప్రకారం కృష్ణాజలాలను పంపిణీ చేయాలని కృష్ణాజల వివాద ట్రిబ్యునల్-2కు గత యేడాది అక్టోబర్ నెలలో నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. ఉమ్మడి



ఎపికి కేటాయించిన జలాలను ఇరురాష్ట్రాల మధ్య పునఃపంపిణీ చేయాలని, గోదావరి డైవర్షన్ ద్వారా వచ్చే 45 టిఎంసిల నీటి విషయాన్నికూడా తేల్చాలని ట్రిబ్యునల్ సిఫారసుచేసింది. దీనితో నూతన మార్గదర్శకాల ప్రకారం విచారణ చేపట్టేందుకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్-2సిద్ధమైంది. తెలంగాణకుఅత్యంత కీలకమైన కృష్ణాజలాల్లో న్యాయమైన వాటా సాధన కోసం ట్రిబ్యునల్ ఎదుట వాదనలను వినిపించాలి అంటే మన రాష్ట్ర ప్రభుత్వం అంతర్ రాష్ట్ర అంశాల్లో అనుభవజ్ఞులైన సమర్థులైన అధికారులు, సహాయకులను ఇంటర్ స్టేట్ విభాగంలో నియమించాలి. వారికి ఈ ఎన్సీ జనరల్ ఎప్పటికప్పుడు దిశా నిర్దేశనం చేస్తూ ఉండాలి. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయింది. శ్వేత పత్రం తయారీ, మేడిగడ్డ పర్యటనపై దృష్టి సారించి సమావేశాన్ని నిర్వహించి, వారికి దిశనిర్దేశం చేసినందుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవటం అవగాహన లోపమా? నిర్లక్ష్యమా అర్థంకావటంలేదు. మరొకవైపు ఇంటర్ స్టేట్‌విభాగం చీఫ్ ఇంజనీర్ మోహన్‌కుమార్ ఇటీవలే నెలరోజులు సెలవుపై వెళ్లడంతో ప్రభుత్వ బాధ్యతలను ఈఎంసి జనరల్ వద్దవిధులు నిర్వహిస్తున్న చీఫ్ ఇంజినీర్‌కు అప్పగించింది. తెలంగాణ తరపున ట్రిబ్యునల్ ఎదుటబలమైన వాదనలు వినిపించేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం సీనియర్ న్యాయవాదులను నియమించింది. కాని ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తమను కొనసాగిస్తుందా?లేదా?అనే సందిగ్ధంలో న్యాయవాదులు పడిపోయారు. ఆ న్యాయవాదులు విచారణకు సంబంధించిన అంశాలను పొందుపరచడానికి సందేహాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. నూతన ప్రభుత్వాన్ని నుంచి స్పష్టమైన హామీ ఇస్తేతప్ప ట్రిబ్యునల్‌కుసంబంధించిన అంశాలను ముట్టుకోకూడదనే భావనలో వారుఉన్నట్లు తెలుస్తుంది. అయినప్పటికీ అంతరాష్ట్ర జలవిభాగం అధికారులతోకానీ, న్యాయవాదులతోకానీ, రాష్ట్రప్రభుత్వం ఇప్పటివరకు సమావేశాన్ని నిర్వహించలేదు. దీంతో ఏంచేయాలో తెలీక అంతరాష్ట్ర జల విభాగం అధికారులు దిక్కుతోచనిస్థితిలో ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఎంతత్వరగా నిర్ణయాలను తీసుకుంటే అంత మంచిది. ●

# నాయకుల మాట తీరులో మార్పు రావాలి



డాక్టర్ సంగని మల్లేశ్వర్

భారత రాజకీయాలు నిరాశావాదంలో కూరుకుపోయాయి. ఆశావాదం మచ్చుకు కూడా కనిపించడం లేదు. నిరాశావాదం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేవ్యవస్థల మూలుగలను పీల్చేస్తుంది. మేలైన ప్రజాస్వామ్యం దాపరికంలేని తత్వం, ప్రజాస్వామ్య ఆవరణలో నిజాయితీగా చర్చించడం ఇలాంటి రాజకీయాలకు వెన్నెముక. ఈ సందర్భంలో రాజకీయ పార్టీలు నిర్దేశిత ప్రమాణాలను పాటించాలి. ఉత్తమ రాజకీయాలకు కట్టుబడి ఉండవలసిన రాజకీయ పార్టీలు దిగజారుడు ధోరణి ప్రదర్శిస్తున్నాయి. వ్యక్తిగతంగా నాయకులు, రాజకీయ పార్టీలు దాపరికం లేకుండా మర్యాదకరంగా వ్యవహరించాలని సమాజం కోరుకుంటుంది. తద్వారా రాజకీయ నాయకులు, పార్టీలు తమను, తాము కాపాడుకోవడంతో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం సాధ్యం అవుతుందని భావిస్తారు. బిఆర్‌ఎస్‌పై కాంగ్రెస్, కాంగ్రెస్‌పై బిజెపి, బిజెపిపై కాంగ్రెస్, కాంగ్రెస్ బిఆర్‌ఎస్ మాట్లాడుతుంటే అమ్మో బయట నిలబడి ఈ కారుకూతలు వింటుంటేనే కంగారుపుడుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థ మెరుగైంది అనడం అది అందరి ఆశయం అయినందువల్ల కాదు. అది ఉత్తమ రాజకీయ ఆచరణ మీద ఆధారపడింది. ప్రభుత్వం ఏర్పాటు చేసి 80 రోజులన్న సంగతి మర్చిపోయి పరుష పదజాలంతో ఇరుకున పెట్టే ప్రయత్నం చేయడాన్ని ప్రజలు అసహించుకుంటున్నారు. పైగా ముఖ్యమంత్రిని చిన్న, పెద్ద తేడా లేకుండా చౌకబారుగా మాట్లాడడం, ఓర్వలేమి పిశాచి దేశం మూల్గులను పీల్చేసెనోయ్ అని మహాకవి గురజాడ అన్నారు. దశాబ్దంగా అధికారం చెలాయించిన పార్టీకి ఆరు గ్యారెంటీల పేరుతో జనహిత కార్యక్రమాలు విపక్షాలకు కాకా పుట్టిస్తున్నాయనే విమర్శ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత శ్వేతపత్రం పేరుతో, స్వేద పత్రం పేరుతో ఒంటి కాలిపై లేస్తూ దిగజారిపోయి మాట్లాడుతున్నారు. అసెంబ్లీలో ఒకరిమీద ఒకరు వ్యంగ అస్త్రాలు విసురుకుంటున్నారు. స్వార్థంతో వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. గతప్రభుత్వం తొమ్మి



దేళ్లలో మమ్ములను కఠిన హీనంగా చూశారని, మాట్లాడనిచ్చే వారు కాదని చెప్పుకుంటూనే అదే పంథాలో మేమేం తక్కువేమీ కాదన్నట్టుగా కాలుదువ్వుతున్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్షం ప్రజల పక్షాన లేవనెత్తడం సహజం. అయితే సభలో ప్రతిపక్షం వ్యవహరిస్తున్నతీరు ప్రతీకార్చేతో వ్యవహరిస్తున్న మాదిరిగా బయటి ప్రపంచానికి కన్పించింది. ప్రతిపక్ష పార్టీకి అడిగే హక్కు ఉన్నప్పటికీ, అసెంబ్లీ వేదికగా సభ నడిచిన రోజుల్లో చెప్పుల ఉచ్చారణ, మాట్లాడే భాషపై ప్రజలు ఈసడించుకుంటున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి గత ముఖ్యమంత్రిని అవహేళన చేశాడని అన్నారు. అన్యభాషలు హక్కుగా మాట్లాడిన అధికార, విపక్ష నేతలకు తెలంగాణలోని చైతన్యవంతమైన ప్రజలు ప్రజాకోర్టులో బాసింగాలు కట్టడం ఖాయం. అధికారం ఉంది కదా అని విర్రవీగితే తెలంగాణ సమాజం పాతాళంలోకి తొక్కుతుంది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వక్రభాషలు, మాతృభాషకు గ్రహణమై పట్టిపీడిస్తున్న అజ్ఞాన గ్రహణ చీకట్లను తొలగించాల్సిన అవసరం ఉంది. మాతృభాష, సాహసం వదిలి, బూతు సాహిత్యానికి పట్టం కడుతున్నారు. నిత్యం మనం నాలుక మీద ఉండే వేమన పద్యాలకు బదులు బూతు పద్యాలు చదువుతున్నారు. వెక్కిరింతలతో ఒకరిపై మరొకరు నోరుపారేసుకోవడం చూసి జనాలు ముక్కన వేలేసుకుంటున్నా నేతల తీరులో పెద్దగా మార్పు కన్పించడం లేదు. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి తిట్టుకోవడం చూస్తే ప్రజాస్వామ్యం సిగ్గుపడుతుంది. ఏ భాష ఏది ఏమి వేషమురా, ఈ భాష ఈ వేశమెవరి మెప్పుకోసమురా అన్న 'కాళోజి' మాటలను గుర్తు చేసుకోవాల్సి వస్తుంది. అయితే నేతలు బూతుపురాణంలో పిహెచ్‌డి చేశారనే చర్చ మొదలైంది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్యన చౌకబారు విమర్శలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. పదవులకు గౌరవం ఇవ్వకుండా అహంకారం నెత్తికెక్కి ఎదురు దాడి చేస్తే ప్రజలు క్షమించరు. రాజకీయాలలో భాష సభ్యతతో ఉండాలనేది మర్చిపోయి, సహనానికి కూడా హద్దులుంటుందనేది గ్రహించక, ఇంగితజ్ఞానం లోపించి సంబోధించడం ప్రజలు జీర్ణించుకోవడం లేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఇప్పుడు బాధ్యతగల సిఎం కనుక తొక్కుడుబండకు ఉన్నంత ఓపిక తెచ్చుకుంటే కానీ ప్రజల మన్ననలు పొందలేరు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీల గెలుపు కోసం ఇంకా వికృతభాష వినాల్సి వస్తుందో, ఎన్ని సినిమాలు చూడాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారంటే అతిశయోక్తికాదు. ●

# సొంతపార్టీలకు షాకిచ్చిన ఎమ్మెల్యేలు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** రాజ్యసభలో ఖాళీకానున్న 56 స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా అందులో 41 స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. ఈ నేపథ్యంలోనే మిగిలిన 15 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ 15 స్థానాలకు కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలో ఎన్నికలు నిర్వహించారు. ఈ క్రమంలోనే రాజ్యసభ ఎన్నికల పోలింగ్‌లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఈ సందర్భంగానే పలు పార్టీలకు క్రాస్ ఓటింగ్ ప్రభావం చూపిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇందులో భాగంగానే హిమాచల్ ప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చినట్లు సమాచారం. ఉత్తరప్రదేశ్‌లో బిజెపికి అనుకూలంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఓటు వేయగా కర్ణాటకలో మాత్రం బిజెపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉత్తరప్రదేశ్‌లో 10 రాజ్యసభ స్థానాలకు ఓటింగ్ జరిగింది. ఈ పది స్థానాలకు బిజెపి 8 మంది అభ్యర్థులను పోటీలో నిలిపింది. సమాజ్‌వాది పార్టీ ముగ్గురిని బరిలో ఉంచింది. అయితే యూపిలో ఏడుగురు సమాజ్‌వాది పార్టీ ఎమ్మెల్యేలు బిజెపికి అనుకూలంగానే క్రాస్ ఓటింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఇక హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ అక్కడ బిజెపికి అనుకూలంగా క్రాస్ ఓటింగ్ జరగడం పెను సంచలనంగా మారింది. హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలతో పాటు మరో ముగ్గురు ఇండిపెండెంట్లుకూడా బిజెపికి మద్దతుగా ఓటు వేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ అభ్యర్థిగా పోటీలోఉన్న అభిషేక్ సింఘ్వీకి నిరాశ తప్పలేదు. ఇక కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఓటు వేయడం సంచలనంగా మారింది. రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి, జెడిఎస్ కూటమికి గట్టి షాక్ తగిలింది. బిజెపికి చెందిన ఎమ్మెల్యే ఎస్‌టి సోమశేఖర్ కాంగ్రెస్ అభ్యర్థి అజయ్‌మాకెన్‌కు ఓటేసినట్లు తెలుస్తోంది. మరో ఎమ్మెల్యే శివరాం హెబ్బర్ ఓటింగ్‌కు దూరంగా ఉండిపోవడం కూడా బిజెపికి ఎదురుదెబ్బగా మారింది. దీంతో కాంగ్రెస్ 3 స్థానాల్లో విజయం ఖాయం కాగా బిజెపికి ఒకచోట గెలిచే అవకాశం ఉంది. కర్ణాటక బిజెపిపై గత కొన్ని రోజులుగా అసంతృప్తితో ఉన్న ఈ ఇద్దరు రెబల్ ఎమ్మెల్యేలు ఎస్‌టి సోమశేఖర్, శివరాం హెబ్బర్ గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీతో సన్నిహితంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ నేపథ్యంలో ఎస్‌టి సోమశేఖర్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకునే అంశంపై స్పీకర్‌తో మాట్లాడతామని విపక్షనేత, కర్ణాటక మాజీ ఉపముఖ్యమంత్రి ఆర్ అశోకా తెలిపారు. ఓటింగ్ అనంతరం విలేకరులతో మాట్లాడిన ఎస్‌టి సోమశేఖర్ ఈ రాజ్యసభ ఎన్నికల్లో తన మనస్సాక్షికి అనుగుణంగానే ఓటు వేశానని చెప్పడం మరిన్ని ఊహాగానాలకు దారి తీస్తోంది.



# రష్యాకు ఉత్తర కొరియా ఆయుధాలు!

**సియోల్,ఫిబ్రవరి 28:** ఉత్తర కొరియా నుంచి భారీగా మందుగుండు,ఆయుధాలు రష్యాకు చేరుకొన్నట్లు సమాచారం. ఈ విషయాన్ని దక్షిణ కొరియా కూడా ధ్రువీకరిస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకు అండగా ఉత్తరకొరియా అధినేత కిమ్ నిలబడ్డారు. తాజాగా ఈవిషయం మరోసారి రుజువైంది. గతే డాది జులై మొదలు కొని ప్యాంగ్యాంగ్ నుంచి దాదాపు 6,700 షిప్పింగ్ కంటైనర్లలో ఆయుధాలు, మందు గుండు సామాగ్రిని మాస్కోకు తరలించినట్లు తెలుస్తోంది.ఈ విషయాన్ని దక్షిణ కొరియా చెబుతుంది.ఆ దేశ మంత్రి షిన్ ఒన్ సిక్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ ఈ కంటైనర్లలో 30 లక్షలు 152 ఎంఎం శతిఘ్ని గుండ్లను 5,00, 000 వరకు 122 ఎంఎం రౌండ్స్ గానీ తరలించి ఉండొచ్చని పేర్కొన్నారు.ముడి పదార్థాలు, విద్యుత్తు కొరత కారణంగా ఉత్తర కొరియాలో ఆయుధ కర్మాగారాలు సామర్థ్యంలో 30 శాతం మేరకు పనిచేస్తున్నాయి. కానీ, రష్యాకు తరలించే గుండ్లను మాత్రం ఏకంగా ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో ఉత్తర కొరియా మరో ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చనున్నట్లు తెలుస్తోంది. దీనికి రష్యా పూర్తి స్థాయి సహకరిస్తోందని ఆరోపించారు. వైమానిక ఇతర పరికరాలు సాంకేతికతను కిమ్ సర్కారు అడుగుతోంది. మరోవైపు అమెరికా విదేశాంగ శాఖ లెక్కలు మాత్రం ఇంత కంటే అధికంగా ఉన్నాయి. గత సెప్టెంబర్ మొదలు కొని ఉత్తర కొరియా నుంచి దాదాపు 10 వేల కంటైనర్లలో ఆయుధాలు రష్యాకు సరఫరా అయినట్లు అవి చెబుతున్నాయి. దీనికి ప్రతిగా ప్యాంగ్యాంగ్‌కు 9,000 కంటైనర్లలో ఆహార పదార్థాలను మాస్కో సరఫరా చేసినట్లు తెలుస్తోంది. వీటితో ఆ దేశంలో ధరలను అదుపు చేసినట్లు సమాచారం. ఇటీవలే కిమ్-పుతిన్ స్నేహం మరోసారి ప్రపంచానికి తెలిసింది. వ్యక్తిగతంగా ఉత్తర కొరియా అధినేత వాహనాలంటే చాలా ఇష్టం. ఆయన వద్ద అత్యంత విలాసవంతమైన కార్లు చాలా ఉన్నాయి. సెప్టెంబర్‌లో రష్యా పర్యటనకవెళ్లిప్పుడు పుతిన్ కారు ఆరస్ సెనేట్ లిమోసిన్‌ను కిమ్ ఆసక్తిగా పరిశీలించారు. దీన్ని గమనించి పుతిన్ ఆయన్ని కారులో ఎక్కించుకొని స్వయంగా డ్రైవ్ చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. ఆ తర్వాత అదేకారును ఆయన బహుమతిగా పంపారు. కిమ్ దగ్గర మెర్సిడెస్, రోల్స్ రాయిస్‌వంటి పలులగ్జరీకార్లు ఉన్నట్లు సమాచారం. వాస్తవానికి వీటిని ఉత్తర కొరియాకు ఎగుమతి చేయడంపై ఐరాసనిషేధం విధించింది. తాజాగా పుతిన్ కారు పంపడం సైతం ఆంక్షల ఉల్లంఘన కిందికే వస్తుందని అంటున్నారు.



## అక్రమ మైనింగ్ కేసులో అఖిలేష్ యాదవ్‌కు సిబిఐ సమన్లు

**లక్నో, ఫిబ్రవరి 28:** ఉత్తరప్రదేశ్ మాజీ సిఎం, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్‌కు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ బుధవారం సమన్లు జారీ చేసింది. అక్రమ మైనింగ్ కేసుకు సంబంధించిన విచారణ కోసం ఫిబ్రవరి 29న కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశించింది. అఖిలేష్ యాదవ్‌ను ఈ కేసులో సాక్షిగా సిబిఐ గురువారం ప్రశ్నించనున్నది. కాగా, ఉత్తర ప్రదేశ్‌లోని ఏడు జిల్లాలైన షామ్లీ, కౌశాంబి, ఫతేపూర్, డియోరియా, సహరాన్ పూర్, హమీర్‌పూర్, సిద్ధార్థనగర్‌లో అక్రమ మైనింగ్ కేసులు నమోదయ్యాయి. 2012,2016 మధ్య ప్రభుత్వ అధికారులు నియమాలు, నిబంధనలను ఉల్లఘించి మైనింగ్ సైట్‌లను కొందరికి అక్రమంగా కేటాయించినట్లు సిబిఐ ఆరోపించింది. ఎన్‌జిటి ఆదేశాలను ఉల్లంఘించి మైనింగ్ హక్కులు ఇచ్చినట్లు అభియోగాలు మోపింది. 2012,2013 జూన్ మధ్య మైనింగ్ శాఖ నిర్వహించిన అఖిలేష్ యాదవ్‌ను సాక్షిగా విచారణకు రావాలంటూ సిబిఐ సమన్లు జారీచేసింది.

# గగన్‌యాన్ వ్యోమిగామి నాభర్తే

## వెల్లడించిన ప్రముఖ నటి



**తిరువనంతపురం, ఫిబ్రవరి 28:** గగన్‌యాన్ యాత్రకోసం ఎంపికైన వ్యోమగామి ప్రశాంత్ నాయర్ తన భర్తేనని ప్రముఖనటి లీనా వెల్లడించారు. ఈ మేరకు ఆమె ఇన్‌స్టాలో పోస్టు పెట్టారు. భారత్ ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్ యాన్'కోసం ఎంపికైన నలుగురు వ్యోమగాముల పేర్లను నిన్న ప్రధాన నరేంద్ర మోడీ ప్రకటించారు.ఇందులో ఒకరైన గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ తాను ఇటీవల వివాహం చేసుకున్నట్లు ప్రముఖ మలయాళ నటి లీనా వెల్లడించారు. గగన్‌యాన్ బృందాన్ని ప్రధాని ప్రకటించిన కొద్ది గంటల తర్వాత లీనా ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నారు. 'ఫిబ్రవరి 27న మన ప్రధాని మోడీ తొలి 'ఆస్ట్రోనాట్ వింగ్స్'ను ఎయిర్‌ఫోర్స్ ఫైటర్ పైలట్, గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్‌కు అమర్చారు. ఇది మనదేశానికి, కేరళ రాష్ట్రానికి, వ్యక్తిగతంగా నాకు ఎంతో గర్వించదగ్గ విషయం.

వృత్తిపరంగా కొన్ని కారణాల వల్ల ఓ విషయాన్ని ఇప్పటి వరకు రహస్యంగా ఉంచాల్సి వచ్చింది. దాన్ని చెప్పేందుకు ఇంత కంటే గొప్ప సమయం ఉండదు.ఈ ఏడాది జనవరి 17న నేను ప్రశాంత్‌ను వివాహం చేసుకున్నా. మాది పెద్దలు కుదిర్చిన వివాహం. సంప్రదాయ పద్ధతిలో కొద్ది మంది అతిథుల సమక్షంలో జరిగింది' అని లీనా రాసుకొచ్చారు. తమ పెళ్లి ఫొటోతోపాటు, ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో కలిసి దిగిన చిత్రాలతో ఉన్న వీడియోను ఆమెపంచుకున్నారు. అయితే, ఈమె ప్రకటనపై ప్రశాంత్ కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. 1976లో కేరళలో జన్మించిన ప్రశాంత్ .. ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటి 'స్వోర్డ్ ఆఫ్ ఆనర్' దక్కించుకున్నారు.1998 డిసెంబరులో వాయుసేనలో ఫైటర్ ఫైలట్‌గా చేరారు. 3వేల గంటల ఫ్లయిర్ అనుభవాన్ని సాధించారు. 'కేటగిరి- ఏ' ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్ హోదా పొందారు. అమెరికాలోని యూఎస్ స్టాఫ్ కాలేజీలో శిక్షణ తీసుకున్నారు. ఇప్పుడు ప్రతిష్టాత్మక గగన్‌యాన్‌కు ఎంపికయ్యారు. ఇక, మలయాళ చిత్రసీమలో నటి, రచయిత, స్క్రిప్‌రైటర్‌గా లీనా గుర్తింపు తెచ్చుకున్నారు. మలయాళంతో పాటు హిందీ, తమిళ, తెలుగు భాషల్లో దాదాపు 175 చిత్రాల్లో అలరించారు. ఇటీవల విడుదలైన తెలుగు వెబ్‌సిరీస్ 'సైతాన్'లో ఈమె నటించారు. కాగా .. లీనాకు ఇది రెండో వివాహం. అంతకు ముందు అభిలాష్ కుమార్ అనే వ్యక్తిని పెళ్లిచేసుకోగా.. 2013లో విడాకులు తీసుకున్నారు.

# రాజీవ్ గాంధీ హత్యకేసు దోషి మృతి



**చెన్నై, ఫిబ్రవరి 28:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకేసులో జీవిత ఖైదు అనుభవించి విడుదలైన దోషి శాంతన్ గుండెపోటులో మృతి చెందాడు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ హత్యకేసులో జీవిత ఖైదును అనుభవించిన దోషుల్లో ఒకడైన శాంతన్ (55) మృతి చెందాడు. అనారోగ్యంతో తమిళనాడులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడు బధవారం తెల్లవారు జామున గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయాడు. శాంతన్ అలియాస్ సుతేంద్రరాజా శ్రీలంకకు చెందిన వ్యక్తి. తిరుచిరాపల్లిలోని ప్రత్యేక శిబిరంలో ఉంటున్న అతడు లివర్ ఫెయిల్యూర్ కారణంగా రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. చికిత్స పొందుతూ గుండెపోటుతో అస్వస్థతకు గురయ్యాడు. శాంతన్‌ను కాపాడేందుకు వైద్యులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. బుధవారం అతను మృతి చెందినట్లు ప్రకటించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని శ్రీలంకకు తరలించేందుకు చట్టపరమైన ఏర్పాటు కొనసాగుతున్నట్లు తెలిపారు.1991 మే 21న తమిళనాడులో శ్రీ పెరుంబుదూరులో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజీవ్ గాంధీపై థాను అనే ఎల్‌టిటిఇ ఉగ్రవాది ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఆ దుర్ఘటనలో రాజీవ్ గాంధీతోపాటు 14 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఏడుగురిని దోషులుగా తేలుస్తూ కోర్టు మరణశిక్ష విధించింది. దోషుల్లో శాంతన్ కూడా ఒకడు. 2001లో పేరరివాళన్‌తోపాటు శాంతన్, మురగన్ మరణశిక్ష జీవిత ఖైదు తగ్గించింది. 2022లో శాంతన్‌ను సుప్రీం కోర్టు విడుదల చేసింది.

# కర్ణాటక అసెంబ్లీలో పాకిస్థాన్ జిందాబాద్ నినాదాలు



## బాధ్యులను విడిచిపెట్టేది లేదన్న సిఎం

**బెంగళూరు, ఫిబ్రవరి 28:** రాజ్యసభ ఎన్నికల ఫలితాల సందర్భంగా కర్ణాటక శాసనసభలో జరిగిన సంఘటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థి గెలుపొందడంతో ఆయన మద్దతుదారులు అసెంబ్లీలోనే సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌కు అనుకూలంగా నినాదాలు చేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారం పెను దుమారం రేపింది. ఈ నినాదాలపై ప్రతిపక్ష బిజెపి తీవ్ర విమర్శలు వ్యక్తం చేసింది. దీంతో కర్ణాటక అసెంబ్లీలో చోటు చేసుకున్న ఘటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై విచారణకు ఆదేశించారు. దోషులుగా తేలిన వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. కర్ణాటకలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో 4 స్థానాలకుగాను మూడింటిని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఇక మరొక స్థానంలో బిజెపి విజయం సాధించింది. అయితే గెలిచిన ముగ్గురు కాంగ్రెస్ నేతల్లో ఒకరైన నసీర్ హుస్సేన్ గెలుపు తర్వాత ఆయన మద్దతుదారులు కర్ణాటక అసెంబ్లీలో సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే నసీర్ హుస్సేన్ మద్దతుదారులు 'పాకిస్తాన్ జిందాబాద్' అంటూ పాక్ అనుకూల నినాదాలు చేశారని బిజెపి నేతలు ఆరోపించారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం బిజెపి చేస్తున్న ఆరోపణల్ని ఖండించింది. దీంతో రెండు పార్టీల మధ్య మరో కొత్త వివాదం వచ్చి పడింది. ఇక కర్ణాటక అసెంబ్లీలో నసీర్ హుస్సేన్ సన్నిహితులు, మద్దతుదారులు పాక్ అనుకూల నినాదాలు చేశారని బిజెపి నేతలు చేస్తున్న ఆరోపణలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. ఈ నినాదాలు నిజమని ప్రతిపక్ష బిజెపి నిరూపిస్తే అలాంటి నినాదాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ ఆరోపణలపై ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ విచారణకు సిఎం ఆదేశించారు. కర్ణాటక అసెంబ్లీలోని వాయిస్ నివేదికను ఎఫ్‌ఎస్‌ఎల్‌కి పంపామని, దాని నివేదిక అందిన తర్వాత నిజానిజాలు తెలుస్తాయని సిఎం అన్నారు. ఈ వ్యవహారంలో ఎవరైనా దోషులుగా తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. కేవలం బిజెపి నేతలతోపాటు మీడియా కూడా అవే ఆరోపణలు చేసిందని, నిందితులు ఎవరైనా అలాంటి వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని సిద్ధరామయ్య పేర్కొన్నారు. మరోవైపు ఇదే వ్యవహారంపై నాసిర్ హుస్సేన్ కూడా స్పందించారు. పాక్ అనుకూల నినాదాలు చేసిన వ్యక్తి ఎవరో తనకు తెలియదని, శత్రుదేశానికి అనుకూలంగా నినాదాలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ నినాదాలను ఖండించిన నాసిర్ హుస్సేన్ అధికారులు దర్యాప్తుచేసి నిందితులను గుర్తించాలని కోరారు. కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ మాట్లాడుతూ ఇది అంతా బిజెపి కుట్ర అని కొట్టిపారేశారు. ఇలా అసత్యాలు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ఆరోపణలతో కర్ణాటక అసెంబ్లీలో బుధవారం గందరగోళం నెలకొంది.

## మురికివాడను సందర్శించిన బిల్‌గేట్స్

### నివాసితులతో సంభాషణ

**భువనేశ్వర్, ఫిబ్రవరి 28:** అమెరికా కుబేరుడు, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఒడిశాలో పర్యటించారు. బుధవారం ఉదయం భువనేశ్వర్‌లో ఒక మురికివాడను ఆయన సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో కలిసి మా మంగళ బస్తీలోని బిజూ ఆదర్శ్ కాలనీకి బిల్ గేట్స్ వెళ్లారు. మురికివాడ నివాసితుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ పనిచేసే మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఆయన మాట్లాడారు. కాగా, మురికివాడల నివాసితులకు భూమి హక్కులు కల్పించడంతోపాటు నీటి కనెక్షన్లు, మరుగుదొడ్లు, కరెంటు సదుపాయం వంటి వసతులు సమకూర్చడానికి బిల్‌గేట్స్‌కు చూపించినట్లు ఆ రాష్ట్ర డెవలప్‌మెంట్ కమిషనర్ అనుగార్గ్ తెలిపారు. స్లమ్ ఏరియాను మోడల్ కాలనీగా అభివృద్ధి చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాలు బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్నాయని అన్నారు. సిఎం నవీన్ పట్నాయక్‌తో బిల్‌గేట్స్ సమావేశమవుతారని అధికారులు వెల్లడించారు.

# మణిపూర్‌లో అదనపు ఎస్పీ కిడ్నాప్

## ఆయుధాలు వదిలి పోలీసుల నిరసన

**ఇంఫాల్,ఫిబ్రవరి 28:** మణిపూర్‌లో అదనపు ఎస్పీ అపహరణకు గురికావడంపై ఆ రాష్ట్ర పోలీసు కమాండోలు నిరసన తెలిపారు. బుధవారం కొద్దిసేపు ఆయుధాలను విడిచిపెట్టి విధులకు హాజరయ్యారు. నిన్న పశ్చిమ ఇంఫాల్‌లోని అదనపు ఎస్పీ అమిత్ సింగ్‌తోపాటు మరొకరిని అపహరించుకుపోయారు.ఈ ఘటనలో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. ఏఎస్పీ అపహరణకు గురయ్యారనే సమాచారంతో అప్రమత్తమైన భద్రతా బలగాలను చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టి గంటల వ్యవధిలోనే ఆయన్ను విడిచినట్లు మణిపూర్ పోలీసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికినిరసనగా బుధవారం కమాండోలు ఆయుధాలను విడిచిపెట్టి నిరసన తెలిపారు. అంతకు ముందు వాహనం దొంగిలించారనే ఆరోపణలతో ఆరంబై టెంగోల్ గ్రూప్‌నకు చెందిన ఆరుగురు వ్యక్తులను ఏఎస్పీ అదుపులోకి తీసుకున్నారు. దీనిపై ఆగ్రహించిన వర్గం వారిని విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తూ దాడికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో పరిస్థితులు అదుపులో ఉన్నట్లు తెలిపారు. మరోవైపు ఎసీన స్థాయి అధికారి అపహరణకు గురికావడంపై రాష్ట్ర హోంశాఖ అప్రమత్తమైంది.

గత వారం రాష్ట్రంలో కుకీలు-మైతేయ్‌ల మధ్య వైరానికి కారణమైన పేరాను తొలగిస్తున్నట్లు మణిపూర్ హైకోర్టు ప్రకటించింది.మైతేయ్‌లకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న అంశాన్ని పరిశీలించాలని గతేడాది మార్చి 27న కేంద్ర గిరిజనశాఖకు హైకోర్టు ప్రతిపాదన చేసింది. అయితే,వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని, నాగా, కుకీ-జోమీ తెగ డిమాండ్ చేశాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి.

# అమెరికన్లు ఇష్టపడే మహిళగా మిచెల్ ఓబామా



**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా భార్య, మాజీ ఫస్ట్‌లేడీ మిచెల్ ఒబామాకు రోజురోజు ఈ క్రేజీ పెరిగిపోతోంది. అమెరికన్లు ఇష్టపడుతున్న మహిళల్లో ఆమె టాప్‌ప్లేస్ కొట్టేశారు. మాజీ ఫస్ట్‌లేడీ హిల్లరీ క్లింటన్ ఆ స్థానం నుంచి 17 ఏళ్ల తరువాత తప్పుకోవాల్సి వచ్చింది.మిచెల్ ఒబామా ఇటీవల బికమింగ్ అనే స్వీయ చరిత్ర పుస్తకాన్ని రాశారు. ఇప్పుడు అది మార్కెట్‌లో బెస్ట్ సెల్లర్. 1025 మందికి నిర్వహించిన సర్వేలో ఆమెకు 15 శాతం ఓట్లు పడ్డాయి.

మాజీ ఫస్ట్ లేడీగా ఉన్న సమయంలో మిచెల్ అనేక సంక్షేమ కార్యకలాపాలు చేపట్టారు.మహిళల హక్కుల కోసం కూడా ఆమె తీవ్రంగా శ్రమించారు. వైట్‌హౌస్‌తో పాటు బయట కూడా ఆమె అనేక కేసుల్ని లీడ్ చేశారు. ఈ ఏడాది ఆరంభంలో యూగోవ్ నిర్వహించిన పోల్‌లో మిచెల్ ఒబామా ప్రపంచంలోనే సెకండ్ మోస్ట్ అడ్మైర్డ్ వుమెన్‌గా నిలిచారు. ఆ పోల్‌లో ఏంజలినా జోలి ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నారు. గ్యాలప్ పోల్‌లో హిల్లరీ క్లింటన్ మూడవస్థానంలో నిలిచారు. రెండోస్థానంలో ఒప్రావిన్ ఫ్రే ఉన్నారు. ఆ జాబితాలో చోటు సంపాదించిన వారిలో మెలానియా ట్రంప్, క్వీన్ ఎలిజబెత్, ఎంజెలా మెర్కెల్ ఉన్నారు.

## స్లగింగ్ రాకెట్‌ను ఛేదించిన భారత నేవీ

### గుజరాత్ తీరంలో 3,300 కేజీల డ్రగ్స్ స్వాధీనం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** భారత నౌకాదళం భారీ స్థాయిలో మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరోతో ఈ సంయుక్త ఆపరేషన్‌ను నిర్వహించింది. అరేబియా సముద్రంలో భారీ అంతర్జాతీయ స్మగ్లింగ్ రాకెట్‌ను భారత నౌకాదళం ఛేదించింది. నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరోతో జరిపిన సంయుక్త ఆపరేషన్‌లో భాగంగా 3,300 కేజీల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. గుజరాత్‌లోని పోర్‌బందర్ తీరంలో నౌక నుంచి వాటిని సీజ్ చేసింది.ఈ మధ్యకాలంలో ఈ స్థాయిలో డ్రగ్స్‌ను పట్టుకోవడం ఇదే తొలిసారని అధికారులు పేర్కొన్నారు. నిన్న అనుమానాస్పదంగా భారత జలాల్లోకి ప్రవేశించిన ఒక చిన్నపాటి నౌకను గుర్తించిన అధికారులు వెంటనే దానిని ముట్టడించారు. దాని నుంచి 3089 కేజీల చరాస్, 158 కేజీల మెథామెప్తమైన్, 25 కేజీల మార్ఫిన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఐదుగురు వ్యక్తుల్ని అరెస్టు చేశారు. వారంతా పాకిస్థాన్ జాతీయులు.

# సందేశ్‌ఖాలీలో దారుణాలు: నిర్మలా సీతారామన్



**కలకత్తా, ఫిబ్రవరి 28:** సందేశ్‌ఖాలీ నెలకొన్న పరిస్థితిని ఎత్తిచూపుతూ మమతా బెనర్జీ సర్కారుపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ విమర్శలు గుప్పించారు.తృణమూల్ కాంగ్రెస్ అధికారంలోని పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందంటూ కేంద్ర మంత్రి నిర్మాలా సీతారామన్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి కారణంగా ఈ పరిస్థితి నెలకొందన్నారు. కోల్‌కతా బిజెపి అనుబంధ సాంస్కృతిక బృందం ఖోలాహవా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె దీదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'టీఎంసీ హయాంలో రాష్ట్రంలో అవినీతి, అశాంతి, దోపిడీ రాజ్యమేలుతున్నాయి. సందేశ్‌ఖాలీ దారుణాల గురించి మాట్లాడుతుంటే నాకు వణుకు పుడుతోంది.

ఇంత జరుగుతున్నా.. ప్రభుత్వం దోషులను అరెస్టు చేయడం లేదు. మణిపూర్ అంశంపై వారు పార్లమెంట్‌లో ఎలాంటి ప్రశ్నలు లేవనెత్తారో గుర్తుంది. కానీ, ప్రస్తుతం సందేశ్‌ఖాలీలో జరుగుతున్నది ఏంటీ? మహిళలపై లైంగిక వేదింపులకు పాల్పడి,వారి భూములను ఆక్రమించిన నిందితుడు, టిఎంసి నేత షాజహాన్ షేక్ ఎక్కడ ఉన్నాడో మీకు తెలుసు. లేదంటే వారం రోజుల్లో అరెస్టు చేస్తా మని ఎలా చెప్పగలిగారు?' అని దీదీ సర్కారును ప్రశ్నించారు. తమ మంత్రులను తప్ప ఇతరులను సందేశ్‌ఖాలీని సందర్శించేందకు టిఎంసి ప్రభుత్వం అనుమతించడంలేదని ఆరోపించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకం నిధులను కేంద్రం వెనక్కు తీసుకుంటోందని సిఎం మమతా బెనర్జీ చేసిన ఆరోపణలకు ఆమె ఈ సందర్భంగా బదులిచ్చారు.

రాష్ట్రంలో 25 లక్షలమంది నకిలీ జాబ్ కార్డులున్నాయని.. అలాంటప్పుడు కేంద్రం నిధులను ఎలా విడుదల చేయగలదన్నారు. ఇది ప్రజలు సొమ్ము.. ప్రైవేటుఆస్తి కాదంటూ దుయ్యబట్టారు. తమ రాజకీయాల ద్వారా టీఎంసీ ప్రభుత్వం రాష్ట్రంలో 'ఆయుష్మాన్ భారత్ ' పథకాన్ని అమలు చేయడం లేదన్నారు.

# టెక్సాస్‌ను కముకున్న కార్చిచ్చు

## 60 కౌంటీల్లో విపత్తుగా ప్రకటన

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అమెరికాలో కారిచ్చులు విజృంభించాయి. టెక్సాస్ రాష్ట్రంలోని లక్షల ఎకరాల భూమిలోపచ్చదనాన్ని భస్మం చేశాయి. అమెరికా లోని టెక్సాస్ రాష్ట్రం దావాగ్నుల్లో చిక్కుకొంది.ఈ కార్చిచ్చులకు ఎండిపోయిన గడ్డి, గాలి తోడు కావడంతో చూస్తుండగానే రెండింతలయ్యాయి.వీటిల్లో పెద్దదాన్ని స్మోక్‌హౌస్ క్రీక్ ఫైర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ కార్చిచ్చు కారణంగా అక్కడి ప్రభుత్వం చాలా చిన్నచిన్న గ్రామాలను ఖాళీ చేయిస్తోంది. ఆ రాష్ట్ర గవర్నర్ గ్రెగ్ అబాట్ పరిస్థితిని సమీక్షించి 60 కౌంటీల్లో విపత్తుగా ప్రకటించింది. దాదాపు 780 కిలోమీటర్ల పరిధితోని 2,00,000 ఎకరాల్లో ఉన్న వృక్షాలను ఈ అగ్నికీలలు దహించివేశాయి. స్మోక్‌హౌస్ క్రీక్ ఫైర్ లక్షల ఎకరాలను, గ్రేప్‌వైన్ క్రీక్ ఫైర్ 30,000 ఎకరాలను,విండీ డ్యూసీ ఫైర్ 8,000 ఎకరాలు భస్మం చేశాయి. టెక్సాస్ ఏ అండ్ ఎం ఫారెస్ట్ సర్వీస్ ఈ కార్చిచ్చుకు కారణాలను మాత్రం వెల్లడించలేదు. రాష్ట్ర ఉత్తర భాగంలోని ఇరుగ్గా ఉండే ప్రాంతంలో ఈ అగ్ని వ్యాపించడంతో తీవ్రత కూడా ఎక్కువగానే ఉంది. 'రాష్ట్ర ప్రజలు తమ కార్యక్రమాలను తగ్గించుకోవాలి. అప్రమత్తంగా ఉండాలి. ఆత్మీయులను రక్షించుకోవాలి' అని గవర్నర్ అబాట్ సూచించారు. వేర్వేరు ప్రాంతాల్లో కూడా మంటలు అంటుకొన్నట్లు తమకు సమాచారం వస్తోందని అధికారులు తెలిపారు. హెంప్‌హిల్, రాబర్ట్స్ కౌంటీ, కెనేడియన్‌టౌన్ నివాస ప్రాంతాల్లోకి కూడా మంటలు వ్యాపించాయి. అమెరికాలో దాదాపు 11మిలియన్ల మంది కార్చిచ్చు ముప్పునకు సమీపంలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జాతీయ రహదారులు పక్కన కూడా అగ్నికీలలు ఎగసి పడుతుండటంతో మూసివేశారు.

# దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 181

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 181 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50, 29,455కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44, 95,056మంది కోలుకోగా 914 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,485కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.




నకిలీ అల్ల వెల్లుల్లి పేస్ట్,మెటీరియల్‌తో పట్టుబడిన నిందితులు

# బేగంపేటలో కల్తీ అల్లం,వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న నలుగురు ముఠా సభ్యుల అరెస్ట్

## డక్కన్ ట్రేడర్స్ పేరుతో తయారీ

## 700కిలోల కల్తీపేస్ట్, 625కిలోల నాసికరమైన వెల్లుల్లి,100కిలోల నాసిరకం అల్లం, కెమికల్స్ సీజ్

## సుమారు రూ.5లక్షల విలువైన సరుకు స్వాధీనం

**హైదరాబాద్ (బేగంపేట), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** జంట నగరాలలో మరో కల్తీ దందా గుట్టును పోలీసులు రట్టు చేసారు. తాజాగా అధికారులు జరిపిన దాడులలో బేగంపేట కేంద్రంగా కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారు చేసి విక్రయిస్తున్న నలుగురు ముఠా సభ్యులను పోలీసులు అరెస్ట్ చేసారు.వారి నుంచి సుమారు 5 లక్షల రూపాయల విలువైన 700 కేజీల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్, 625 కేజీల వెల్లుల్లి, 100కేజీల అల్లం ,150 కేజీల క్రిస్టల్ సాల్ట్, 20 కేజీల కుళ్లిన అల్లం వెల్లుల్లి పేస్ట్.కొన్ని లిక్విడ్లు,ఒక వెయిట్ మిషిన్,సీలింగ్ ఫ్యాకింగ్ మిషిన్ 1,గ్రైండర్‌లను అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేసారు.పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గుజరాత్ రాష్ట్రానికి చెందిన రహీం చరణీయ కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వలస వచ్చి సికింద్రాబాద్ బేగంపేటలో స్థిర పడ్డాడు.అతను సులువుగా డబ్బు సంపాదించడానికి దక్కన్ ట్రేడర్స్ పేరుతో ఉప్పర్‌పల్లి రాజేంద్ర నగర్‌లో అక్రమంగా ఏర్పాటు చేసిన తయారీ యంత్రాలు,సిట్రిక్ యాసిడ్,నకిలీ కాంపోనెంట్‌లను ఉపయోగించి పేరులేని రసాయనం ఎరుపు రంగుపొడిని ఉపయోగించి కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌లను తయారు చేసి వివిధ ప్రాంతాల్లోని కిరాణా జనరల్ స్టోర్‌లకు ఒరిజినల్ ఉత్పత్తిగా సరఫరా చేసి అక్రమ పద్ధతిలో భారీ లాభాలను ఆర్జిస్తున్నాడు. అతను బేగంపేట ఓల్డ్ పాటిగడ్డకు చెందిన డ్రైవర్ పాండు రంగారావు, బేగం బజార్‌కు చెందిన అజయ్‌కుమార్ అహీర్,ప్రదీప్ శుక్లా లల ద్వారా కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా సరఫరా చేసేవాడన్నారు.ఈ విషయంపై 27వ తేదీన పక్కా సమాచారంతో బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓల్డ్ పాటిగడ్డ మోడల్ మార్కెట్ వద్ద కల్తీ వెల్లుల్లి పేస్ట్‌ను విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని మోడల్ మార్కెట్ లోని ఓ గది దగ్గర నలుగురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసుకుని వారి నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులను సీజ్ చేసినట్లు ఎస్సై ఆర్.జయచందర్ తెలియ జేసారు.

# అదనపు కట్నం కోసం అత్తమామలపై కాల్పులు

## తప్పిన ప్రాణాపాయం, పరారీలో నిందితుడు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త నెట్‌వర్క్ :** మంచిర్యాల జిల్లా శివారులోని ఒక గ్రామంలో అర్ధరాత్రి సమయంలో అత్తమామలపై పిస్తోల్‌తో కాల్పులు జరిపి నిందితుడు పరారైన ఘటన సంచలనం కలిగించింది. స్థానికులు, పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం సాలిగామ గ్రామానికి చెందిన గోరేటి శంకర్, లక్ష్మిలతో మంగళవారం అర్ధరాత్రి సమయంలో కరీంనగర్‌కు చెందిన అల్లుడు గోమాస నరేందర్ ఘర్షణకు దిగి ఆవేశంతో తనతో తెచ్చుకున్న పిస్తోల్‌తో రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో అత్తమామలు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. గత కొంతకాలంగా నరేందర్ అదనపు కట్నం కోసం భార్యతోను, అత్తమామలతో ఘర్షణ పడుతున్నాడు. పది లక్షల రూపాయలు పట్టుకుని రావాలని డిమాండ్ చేస్తూ భార్త అత్తారింటికి పంపించాడు. కొన్నిరోజులు వేచిచూసిన నరేందర్ తన స్నేహితుడు మహేష్‌తో కలిసి సాలిగామ గ్రామానికి వచ్చాడు. అక్కడ అత్తమామలతో కట్నం కోసం ఘర్షణ పడ్డాడు. వారి పేరుపై ఉన్న ఆస్తులను తనపేర రిజిస్ట్రేషన్ చేయాలని, లేదా డబ్బు ఇవ్వాలని వత్తిడి చేశాడు. దీనికి వారు అంగీకరించకపోవడంతో ఒక దశలో కోపోద్రిక్తుడైన నరేందర్ తనతో తెచ్చుకున్న పిస్తోల్‌తో రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. అల్లుడు ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడతాడని ముందే గ్రహించిన అత్తమామలు హుటాహుటిన పరిగెత్తి పెరటిగుమ్మం నుంచి పారిపోయారు. అనంతరం నరేందర్ తన స్నేహి తుడితో కలిపి అక్కడి నుంచి పారిపోయాడు. మామ శంకర్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనాస్థలాన్ని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ సందర్శించారు. రెండు రౌండ్ల బుల్లెట్లు గోడకు తగిలిన ఆనవాళ్లను గుర్తించడమే కాకుండా అక్కడ లభించిన బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, నరేందర్ కరీంనగర్‌లో బీడీ కాంట్రాక్టర్‌గా ఉన్నాడు. నిందితుడి వద్దకు పిస్తోల్ ఎక్కడి నుంచి వచ్చిందన్న విషయంపై పోలీసులు దృష్టి సారించారు.

పరారీలో ఉన్న నిందితుడి పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. అత్తమామలను హతమార్చడానికి వచ్చాడా లేక బెదిరించేందుకు కాల్పులు జరిపాడా అన్న విషయం కూడా దర్యాప్తులో తేలనుంది.

# కారు, బైక్ ఢీ: ముగ్గురు మృతి



బైక్‌ను ఢీ కొట్టి కాల్వలో పడిన కారు

**నంగునూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం రాంపూర్ శివారులో బుధవారం బైక్, కారు ఢీ కొనగా ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరో 5గురు గాయపడిన సంఘటన చోటు చేసుకుంది. కారు డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి బైక్‌ను ఢీ కొట్టడంతో బైక్‌పై ఉన్న ఇద్దరు, కారులో ఉన్న ఒకరు మృతి చెందారు. రాజగోపాల్‌పేట ఎస్ఐ భాస్కర్‌రెడ్డి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బద్దిపడగ గ్రామానికి చెందిన కట్ట రవి(55), నాగరాజుపల్లి గ్రామానికి చెందిన ముక్కెర ఐలయ్య బైక్‌పై సిద్దిపేట నుంచి బద్దిపడగ వస్తుండగా హుస్నాబాద్ నుంచి సిద్దిపేట వైపు వస్తున్న దుద్దెడ గ్రామానికి చెందిన కారు రాంపూర్ గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీ కొట్టడంతో బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు, కారులో ఉన్న జక్కుల మమత అక్కడికక్కడే మృతి చెందగా కారులో ఉన్న జక్కుల అనిల్, బాబు, కీర్తన, చరణ్, భాను ప్రసాద్, వైష్ణవి, ప్రణయ్ గాయాలకు గురయ్యారు. ఈ మేరకు రాజగోపాల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కవిత పిటిషన్‌పై విచారణ మార్చి 13కి వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మహిళలను విచారించే క్రమంలో దర్యాప్తు సంస్థలు వారి ఇళ్లవద్దకే వెళ్లాలని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో బుధవారం జరిగిన విచారణ మార్చి 13వ తేదీకి వాయిదా పడింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఈడీలు తనను విచారించే నిమిత్తం అదేపనిగా నోటీసులు ఇవ్వడాన్ని సవాల్ చేయడంతో పాటు తనను ఇంటి వద్దే విచారించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కవిత సుప్రీం కోర్టును కోరడం తెలిసిందే. నళిని చిదంబరం, అభిషేక్ బెనర్జీ కేసులను ఈ సందర్భంగా ఆమె ఉటంకించారు. వారిద్దరి విషయంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు వ్యవహరించినట్లుగానే తనకు వెసులుబాటు వుండేలా చూడాల ని ఆమె కోరడం విదితమే. దీనిపై మొదట సుప్రీం కోర్టు విచారణ చేబట్టి నళిని చిదంబరం, అభిషేక్ బెనర్జీల కేసులతో పాటే దర్యాప్తు జరిగేలా చూసేందుకు పరిశీలన చేసినా, వారి కేసులు వేరే విధంగా వుండడంతో కవిత కేసును ఒక్క దానినే విచారించేందుకు అంగీకరించింది.

దీనిపై బుధవారం విచారణ జరగాల్సి వున్నా కోర్టు గడువు ముగుస్తున్న సమయంలో విచారణకు రావడంతో దీనిపై మార్చి 13వ తేదీన విచారిస్తామని సుప్రీం ధర్మాసనం ప్రకటించింది.

# ఇంటర్ పరీక్షలకు టీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పరీక్షలకు వెళ్లే విద్యార్థులు బస్సు ఆపమన్న చోట ఆపాలనీ, సెంటర్ల వద్ద బస్సు ఎక్కే సమయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని సంస్థ అధికారులు సిబ్బంది, ఉద్యోగులకు సూచించారు.ఈమేరకు రాష్ట్ర రవాణా, బీసీశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం టీఎస్ఆర్టీసీ అధికారులకు తగిన సూచనలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న చోట అవసరమైతే మరిన్ని అదనపు బస్సులు నడపాలని ఆదేశించారు. రేపటి భవిష్యత్ పునాది ఇంటర్మీడియట్ కాబట్టి ఇక్కడ మంచి ఫలితాలు చూపిస్తే మరింత ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చన్నారు.

విద్యార్థులు చాలా జాగ్రత్తగా పరీక్షలు రాయాలన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ పరీక్షలు రాయనున్న విద్యార్థులందరికీ మంత్రి పొన్నం శుభాకాంక్షలు తెలిపారు.

# శివరాత్రి జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## ప్రత్యేక పాసుల విధానం రద్దు , ప్రత్యేక దర్శనానికి రూ.300 టికెట్ల జారీ: సమన్వయ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:** మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఓపెన్ స్లాబ్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌లతో కలిసి మంత్రి పాల్గొన్నారు. మార్చి 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు మహాశివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను మంత్రి శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాతర నిర్వహించాలి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరు గాంచిన



బుధవారం వేములవాడలో జరిగిన సమన్వయకమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రిపొన్నం ప్రభాకర్

వేములవాడ క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని మంత్రి సూచించారు. జాతర సందర్భంగా మార్చి 7 నుంచి 9 వరకు ఎక్కువ బస్సు సర్వీసులను వేములవాడకు నడపాలని, మహాలక్ష్మి పథకం నేపథ్యంలో మహిళలకు ఉచిత ప్రయాణం ఉన్నందున అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మెనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని మంత్రి సూచించారు. జాతర సందర్భంగా గతంలో అందించే ప్రత్యేక పాసులను పూర్తి స్థాయిలో రద్దు చేస్తున్నామని, వాటి స్థానంలో ప్రత్యేక దర్శనానికి 300 టికెట్ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. బ్రేక్ దర్శనం, అభిషేకం, కుంకుమ పూజలు స్విహించేందుకు ఆలయంలో అందించే ప్రతి సేవకు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్‌లో పొందు పర్చడం వంటివి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.

వేములవాడ ఆలయ ప్రధాన అర్చకులు భీమ శంకరవర్మ మాట్లాడుతూ జాతర సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. మార్చి 7న రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాల సమర్పణ ఉంటుందని, 8 తెల్లవారుజామున 12గంటల నుంచి 2.30గంటల వరకు పుర జనులకు సర్వదర్శనం, తెల్లవారుజామున 2.30 గంటల నుంచి ఉదయం 3.30గంటల వరకు ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులకు దర్శనం, ఉదయం 3.30 నుంచి 3.40గంటల వరకు మంగళ వాయిద్యాలతో ప్రదర్శన, ఉదయం 3.40 నుంచి 4.30గంటల వరకు సుప్రభాత సేవ, ఆలయశుద్ధి, ఉదయం 4.30గంటల నుంచి 6 గంటల వరకు ప్రాత కాల పూజ, అనువంశిక అర్చకుల దర్శనం ఉంటుం దని, అదేవిధంగా తదితర కార్యక్రమాలను మార్చి 8 నుంచి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సమావేశం అనంతరం దేవాలయ ప్రాంగణం, పరిసరాలు పరిశీలించి, దైవదర్శనం చేసుకున్నారు. సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఎస్పీనాగేంద్రచారి,ఈవో కృష్ణ ప్రసాద్, ప్రజాప్రతినిధులు,అధికారులు, తదితరులున్నారు.



# రాష్ట్ర అభివృద్ధికి శ్రీకారం

## ఎమ్మెల్సీ లక్ష్మణ్

**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభీష్టం మేరకు చక్కటి పాలన అందిస్తుందని, తెలంగాణా అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరింతగా ముందుకెళుతున్నారని ఎంఎల్‌సి ఎ.లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి రేవంత్ కృషి చేస్తారన్నారు. రానున్న ఎంపి ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేసి సంపూర్ణ మద్దతు తెలియజేస్తారన్నారు. తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాలని, అన్ని విధాలా మంచి జరగాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఉదయం ఆయన శ్రీవారి దర్శనార్థం ఆలయం వద్దకు విచ్చేశారు. టిటిడి అధికారులు స్వాగతంపలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సేవా సంస్థలను ప్రభుత్వం ప్రోత్సహించాలి

## సుప్రీంకోర్టు మాజీ సీజేఐ ఎన్.వి.రమణ

**హైదరాబాద్ (నార్సింగి), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థుల ఆకలిని తీరుస్తున్న అక్షయ పాత్ర ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అమోఘమైనవని సుప్రీంకోర్టు మాజీ సీజేఐ ఎన్.వి.రమణ పేర్కొన్నారు. బుధవారం కోకాపేట్‌లోని అక్షయపాత్ర కేంద్రంను ఆయన సందర్శించారు. కోకాపేట్‌లోని కేంద్రీకృత వంటశాలలో రెండు ఆటోమేటెడ్ రైస్-వాషింగ్ మిషన్లను, కర్రి తయారీకి ఉపయోగించే ఆధునిక యంత్రాలు, పాత్రలను పరిశీలించారు. అనంతరం ఎన్.వి.రమణ మాట్లాడుతూ అక్షయపాత్ర ఫౌండేషన్ ఒక మంచి లక్ష్యంతో సమాజానికి అందిస్తున్న సేవలను కొనియాడారు. హరిత విప్లవం మన సాగు భూముల ఉత్పాదకతను పెంపొందిచినప్పటికి, మన యువతరంలో పోషకాహార లోపాల సమస్య నేటికి ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద బిడ్డల ఆకలికి తీర్చేందుకు ఈ సంస్థ చేస్తున్న పని అనితర సాధ్యమైందన్నారు. శాంతియుత, సుసంపన్నమైన సమాజాలు ఆకలి వంటి ప్రాథమిక జీవన అవసరాలను పరిష్కరించడం వల్లనే సాధించబడుతాయన్నారు. ఇలాంటి సేవా సంస్థలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సహించాలన్నారు. మన బిడ్డలకు పౌష్టికాహారం అందిచేందుకు శ్రీకృష్ణ భగవానుని కార్యంను నిర్వహించడంలో అక్షయపాత్ర ఫౌండేషన్ అద్భుతంగా పని చేస్తుందన్నారు. అనంతరం



కోకాపేట్‌లోని అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వంట కార్యక్రమాన్ని బుధవారం పరిశీలిస్తున్న సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ.

ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ మధు పండిత్ దాస మాట్లాడుతూ తెలంగాణలో ఈ 15.ఏళ్ల ప్రయాణం కేవలం ఒక మైలురాయి మాత్రమే అన్నారు. సామూహిక సంకల్ప శక్తికి నిదర్శనమన్నారు. మనం వడ్డించే ప్రతీ భోజనంతో జీవన పరివర్తనకు బీజం వేద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ట్రస్టీ అధ్యక్షులు సత్యగౌర చంద్రదాసు మాట్లాడుతూ తెలంగాణలో అక్షయ పాత్ర ప్రారంభం నుంచి 25.కంటే ఎక్కువ భోజనాలను అందించిందన్నారు. పిల్లలకు సేవ చేసఏందుకు మాకు అవకాశం ఇచ్చినందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు, సమాజంలో ఒక పరివర్తన కోసం కొనసాగిస్తున్న ఈ ప్రయాణాన్ని సుసాధ్యం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న భాగస్వాములు, దాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. భారతదేశం లోని 16.రాష్ట్రాలు, 2.కేంద్ర పాలిత ప్రాంతాలలోని 72.వంటశాలల ద్వారా 24,082 పాఠశాలల్లో ఉన్న 20.లక్షల మంది పిల్లలకు నిత్యం ఆహారంను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అక్షయపాత్ర ప్రతినిధుల బృందం తదితరులు పాల్గొన్నారు.



# వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలంగాణ ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన అనుచరులతో కలసి తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామి వారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆటోను ఢీకొన్న ఆర్టీసి బస్సు: నలుగురు మహిళా కూలీలు మృతి

## గ్రామంలో అలుముకున్న విషాధఛాయలు

## గాయపడ్డ వారిని పరామర్శించి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, ఎస్పీ

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఖమ్మం - సూర్యాపేట 365 జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మహిళా కూలీలు మృతిచెందగా మరో 8 మంది గాయపడ్డారు. మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలో క్రాస్ చేస్తున్న క్రమంలో కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీ





రోడ్డుప్రమాదంలో మృతిచెందిన మహిళలు(ఫైల్)

కొట్టడంతో ముగ్గురు మహిళా కూలీలు అక్కడిక్కడే మృతిచెందారు. గాయపడ్డ వారిని సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరో మహిళా కూలీ మృతిచెందారు. మిగిలిన 8 మంది కూలీలు గాయపడగా వైద్యం అందిస్తున్నారు. 12 మంది కూలీలతో ఆటో సూర్యాపేట జిల్లా మునగాల మండలం రామసముద్రం నుండి మోతె మండలం హుస్సేన్‌బాద్ గ్రామానికి వెళ్తుంది. సదరు కూలీలంతా మిరప చేన్‌లో పని చేసేందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో అటుగా వస్తున్న మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టడంతో అక్కడిక్కడే ముగ్గు రు మహిళా కూలీలు మృతిచెందారు. రామసముద్రం గ్రామానికి చెందిన చెవుల నారా యణమ్మ (56), కందుల నాగమ్మ (65), రెమిడాల సౌభా గ్యమ్మ (75), పోకల అనసూర్య (65) మృతిచెందారు. ఒకే గ్రామానికి చెందిన నలుగురు మహిళా కూలీలు మృతిచెందడంతో గ్రామంలో విషాధఛాయలు అలుము కున్నాయి. సమాచారం తెలుసు కున్న గ్రామస్తులు, బంధు వులు, హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. జరిగిన సంఘటనను చూసి కలత చెంది బోరున విలపించారు. బంధువుల ఆక్రంధనలు మిన్నంటాయి. ఇలాంటి పరిస్థితి జరుగుతుందని ఊహించలేదని, కంటతడి పెట్టారు. మునగాల మండల వ్యాప్తంగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం కొద్ది సేపట్లోనే జిల్లా వ్యాప్తంగా దావాణంలా వ్యాపించింది. సమా చారం తెలుసుకున్న కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, మోతె ఎస్సై యాదవేందర్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గాయపడ్డ వారిని హుటాహుటిన సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కలెక్టర్ ఎస్.వెంకటరావు, జిల్లా ఎస్పీ రాహూల్‌హెగ్డే ఆసుపత్రిలో చికిత్స పొం దుతున్న వారిని పరామర్శించారు. జరిగిన సంఘటనపై ఆరాతీశారు. మోతె పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బస్సు ప్రమాదంలో చనిపోయిన వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని, తీవ్రంగా గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు కోరారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.30లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. గాయ పడ్డ వారికి రూ.1లక్ష చొప్పున ఆర్థిక అందించాలని కోరారు.భవిష్యత్తులో ఇలాంటి సం ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



# అందరికీ మంచి జరగాలని ప్రార్థించా

## తెలంగాణ డిజి సౌమ్యమిశ్రా

**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని వేడుకున్నట్లు తెలంగాణ డిజిపి(అగ్నిమాపకశాఖ) సౌమ్యమిశ్రా తెలిపారు. బుధవారం ఉదయం ఆమె విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జిఎస్ఐ సమాచారంతో దేశ సుస్థిరాభివృద్ధి

## నేషనల్ జియోసైన్స్ డాటా రిపోజిటరీ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ పై వర్క్‌షాప్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** జిఎస్ఐ పరిశోధన సంస్థ సేకరించిన డేటాతో ఖనిజ అన్వేషణతో పాటు వ్యవసాయం, పర్యావరణం, ఆరోగ్యప్రమాణాలు నిర్దేశించేందుకు కార్యచరణ ప్రణాళిక తయారించుకొని మానవ జీవనశైలిని మరింత సుఖవంతంగా రూపొందించుకొనే అవకాశం ఉందని తెలంగాణ ప్రభుత్వ భూగర్భశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బెన్హూర్ మహేశ్ దత్త ఎక్క అన్నారు. నేషనల్ జియోసైన్స్ డాటా రిపోజిటరీ అండ్ ఎమర్జింగ్ టెక్నోలోజి సదుస్సు లో ఆయన బుధవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఎన్‌జిడిఆర్‌పోర్టల్‌లో ఉన్న సమాచారం ద్వారా దేశంలో సుస్థిరమైన అభివృద్ధి అన్నిరంగాల్లో సాధించడానికి వీలవుతుందని అన్నారు. ప్రైవేటు సంస్థలు కూడా ఈ సమా చారం దేశాభివృద్ధికి వాడుకోవడానికి జిఎస్ఐ అధికారులు సహకారం అందిస్తారని తెలిపారు. ఖనిజ అన్వేషణ భౌగోళిక పర్యావరణ అధ్యయనం ప్రకృతిలో జరిగే మార్పులను అధ్యయనం చేయడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుం దని చెప్పారు. జిఎస్ఐ దక్షిణ భారత ప్రాంతీయ అధికారిఏడిజి విభాగపు అధిపతి సిహెచ్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఎన్‌జిడిడిఆర్ వెబ్‌సైట్ నుంచి ఉచితంగా లభించే డాటాను ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ మెషిన్‌లర్నింగ్ టెక్నిక్ వంటి ఉత్పత్తి చేయడానికి కూడా ఉపయోగించుకోవచ్చని ఆయన



తెలిపారు. పట్టణ ప్రణాళిక,పర్యావరణ నిర్వహణ, ఖనిజ అన్వేషణ సాంకేతిక ఆధారిత అంశాలను జిఎస్ఐ డాటను జోడించి మంచిఫలితాలు మానవ నాగరికతను మరింత ముందుకు తీసుకెళ్ళడానికి వీలవుతుందని ఆయన తెలిపారు. జియో కెమికల్,జియో ఫిజి కల్ జియోలాజికల్ బేస్‌లైన్ పరిశోధనలు వంటి డాటాలు కొత్త ఆవిష్కరణలకు ఉపయోగించుకొనేలా రూపొం దిస్తున్నామని వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో లాలన్ ప్రసాద్‌సింగ్‌తోపాటు శాస్త్రజ్ఞులు పాల్గొన్నారు.

# మార్చి1న 'చలో మేడిగడ్డ'కు బందోబస్తు కల్పిస్తాం

## బిఆర్ఎస్ నేతలకు డిజిపి రవి గుప్తా హామీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి28:** మార్చి 1వ తేదీన బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన చలో మేడిగడ్డ కార్యక్రమానికి అనుమతి కోరుతూ డిజిపి రవి గుప్తాకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ నేతృత్వంలోని బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా మేడిగడ్డకు వెళ్లే రూట్ మ్యాప్‌ను కూడా డిజిపికి అందజేశారు. బిఆర్ఎస్ వినతిపత్రంపై డిజిపి సానుకూలంగా స్పందించారు. చలో మేడిగడ్డ పర్యటనకు తగిన బందోబస్తు కల్పిస్తామని బిఆర్ఎస్ నేతలకు రవి గుప్తా తెలిపారు.

# ఓట్ల చీలికకు అవకాశం ఇవ్వొద్దు

## క్రైస్తవులకు అండగా నిలుస్తాం,మెదక్ చర్చిని సందర్శిస్తా: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి28:** జాతీయ ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీల ఔచిత్యం లేదని,ప్రాంతీయ పార్టీలు గెలుచుకునే సీట్లన్ని నరేంద్రమోడీకి ఉపయోగపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కెసిఆర్ 2014లో 11,2019లో 9 ఎంపీ సీట్లు గెలిచారని, నరేంద్రమోడీ తెచ్చిన 370 రద్దు, జిఎస్టీ,నోట్ల ఉపసంహరణ,రైతు వ్యతిరేక బిల్లులకు మద్దతు ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రతి దశలోనూ కెసిఆర్ మోదీకి మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో ఓట్ల చీలికకు అవకాశం ఇవ్వవద్దన్నారు. జాతీయ స్థాయిలో లౌకిక ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం సచివాలయంలో మెదక్ డయాసిస్ బిషప్ పద్మారావు,రెవరెండ్ జాన్ జార్జ్, డాక్టర్ ఏఎంజె కుమార్,శ్యామ్ అబ్రహం,



అనిల్ ధామస్‌తో పాటు వివిధ చర్చిలకు చెందిన క్రైస్తవ సంఘాల ప్రతినిధులు సిఎం రేవం త్‌రెడ్డిని కలిశారు. ఇండిపెండెంట్ చర్చిల ఆస్తుల ఆక్రమణ సహా తాము ఎదు ర్కొంటున్న పలు సమస్యలను వారు ముఖ్యమంత్రికి వివరించారు. సమాజంలో శాంతి,ప్రేమ సందేశాలను పంచే క్రైస్తవులకు అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. స్పందించిన ముఖ్యమంత్రి చర్చిల ఆస్తులకు రక్షణ కల్పిస్తామని, కొత్త చర్చిల నిర్మాణానికి అనుమతులు సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. క్రైస్తవుల శ్మశాన వాటికలకు అవసరమైన స్థలం కేటాయిస్తామన్నారు. మెదక్ చర్చిని సందర్శించాలని చర్చి ప్రతినిధులు కోరగా అందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుని హోదాలో ఎన్నికలకు ముందు మెదక్ చర్చిని సందర్శించానని, తప్ప కుండా మరోసారి మెదక్‌చర్చిని సందర్శిస్తానని తెలిపారు.

**దేశంలో భయానక పరిస్థితులు.**

2014లో కేంద్రంలో నరేంద్రమోడీ, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భయానక పరిస్థితులు నెలకొన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో లౌకిక ప్రభుత్వం ఏర్పడిందని, కేంద్రంలోనూ లౌకిక ప్రభుత్వం ఏర్పాటుకు అంతా సహకరించాలని ఆయన కోరారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# నూతన విద్యావిధానమే శరణ్యం: గవర్నరు తమిళిసై

**వైభవంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పదహారవ స్నాతకోత్సవం**

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ఈ సాంకేతికయుగంలో మారుతున్న కాలానుగుణంగా తరగతి గది నుండి ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నూతన విద్యావిధానమే శరణ్యమని, అన్ని రాష్ట్రాలు దీన్ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డా. తమిళిసై సౌందర్‌రాజన్ సూచించారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత విద్యావంతులు కావడానికి సులువుదారులుండవని, ప్రగతికి లక్ష్యశుద్ధి శ్రమే మూలధనమని స్పష్టం చేశారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుధవారం ఉదయం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పదహారవ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ అధ్యక్షురాలు, గవర్నరు తమిళిసై ముందుగా విశ్వవిద్యాలయ పదహారవ స్నాతకోత్సవాన్ని ప్రకటించిన అనంతరం ప్రఖ్యాత ఆంధ్రనాట్య గురువు, కేంద్ర సంగీత నాటక



స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నరు డా. తమిళిసై సౌందర్‌రాజన్

అకాడమీ అవార్డు గ్రహీత కళాకృష్ణను గౌరవ డాక్టరేట్‌తో ఘనంగా సత్కరించి ప్రసంగించారు. స్నాతకోత్సవం విశ్వవిద్యాలయానికి పెద్ద, చదువుల, కన్నుల పండుగని అభివర్ణిస్తూ, విద్యార్థులు, ఆచార్యులు, విశ్వవిద్యాలయం, సమాజమనే ఈ నాలుగు స్నాతకోత్సవానికి మూలస్థంభాలని, ఈ నాలుగింటి సమాహారమే స్నాతకోత్సవమన్నారు. తెలుగుభాష లలితమైనదని, దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా తెలుగు మాట్లాడేవారెందరో ఉన్నారని, తెలుగుజాతి సంస్కృతి, ఔచిత్యాన్ని చాటుతున్నారని, డిగ్రీలు పొందిన విద్యార్థులు తెలుగుభాష పరిమళాన్ని, భాషా సంస్కృతిని అందరికీ చేర్చాలని, ముఖ్యంగా ఇతర భాషల వారికి తెలుగును నేర్పించాలని, తద్వారా సోదరభావం, రాష్ట్రాల మధ్య స్నేహం వెల్లివిరుస్తుందని గవర్నరు డా. తమిళిసై సౌందర్‌రాజన్ వెల్లడించారు. సామాన్యులకు అర్థమయ్యేరీతిలో చిన్నచిన్న పుస్తకాలను విశ్వ విద్యాలయం ద్వారా ముద్రించి అందు బాటులో ఉంచుతామని ఆమె తెలిపారు. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షోపన్యాసంలో తెలుగుభాష, సాహిత్యం, కళలు, సంస్కృతుల సర్వతోముఖ వికాసానికి 1985 డిసెంబరు 2న నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తత్సంకల్పంతో ఒక విశిష్టమైన విద్యాసంస్థగా స్థాపింపబడిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ఆవిర్భావం చరిత్రలో అమూల్య ఘట్టమన్నారు. విశ్వవిద్యాలయం 30 బోధనాంశాలు, 52 సర్టిఫికెట్, డిప్లొమా, గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్, రీసెర్చ్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా, కొన్నిసాయంకాల కోర్సుల రూపంలో అందిస్తుందని తెలిపారు. చివరిగా గవర్నరు డా. తమిళిసై చేతులమీదుగా ఉపాధ్యక్షుడు తంగెడ కిషన్‌రావు, భట్టురమేష్‌లతో కలిసి 1189మందికి డిగ్రీలను, 78మందికి ఎం.ఫిల్., పిహెచ్.డి., డిగ్రీలను; 30మందికి ఎం.ఫిల్, పిహెచ్.డి విద్యార్థులకు స్వర్ణపతకాలను, పీజి, యుజి, డిప్లొమా, పిపి డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులలో 31మంది విద్యా ర్థులకు స్వర్ణపతకాలను అందజేసి శుభాభినం దనలు తెలిపి భవిష్యత్తులో మరింత రాణించాలని ఆకాంక్షించారు.వంశీ ఆర్ట్ థియేటర్స్ హైదరాబాద్ అధినేత రామరాజు తొలిసారిగా విశ్వవిఖ్యాత మహా గాయకుడు ఘంటసాల పేరిట ఏర్పాటు చేసిన స్వర్ణపతకాన్ని ఎం.ఏ సంగీతంలో అత్యధిక మార్కులు పొందిన మహ్మద్ లాయక్ అహ్మద్ అందుకున్నారు.

# రాడిసన్ డ్రగ్స్ కేసులో దర్యాప్తు వేగవంతం

**శుక్రవారం విచారణకు వస్తానంటున్న డైరెక్టర్ క్రిష్**

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

గచ్చిబౌలి రాడిసన్ బ్లూ డ్రగ్స్ పార్టీ కేసు విచారణ కొనసాగుతుంది. ఈ కేసులో వ్యాపార, సినీ ప్రముఖుల ప్రమేయం ఉండడంతో పోలీసులు జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. రాడిసన్ బ్లూ హోటల్‌లో నిర్వహించిన డ్రగ్స్ పార్టీలో మొత్తం 10మంది పాల్గొన్నట్లు పోలీసులు కేసు నమోదు చేయగా, ఇప్పటికే నలుగురిని అరెస్టు చేశారు. కాగా మిగిలిన వారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. కాగా విచారణలో రాడిసన్ బ్లూ హోటల్‌లో గతకొన్ని రోజులుగా ప్రతి వారాంతంలో పార్టీలు జరిగేవని సమాచారం అందుతుంది. మరోవైపు దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులు బస చేసే రాడిసన్ హోటల్‌లో సిసి కెమెరాలు పనిచేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఫిబ్రవరి 25వ తేదీన గచ్చిబౌలి రాడిసన్ బ్లూ హోటల్‌లో డ్రగ్స్ పార్టీ జరుగుతుందని సమాచారం అందుకున్న పోలీసులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో డ్రగ్స్ వాడేందుకు ఉపయోగించిన సామాగ్రిని పోలీసులు రాడిసన్ హోటల్‌లోని 1200,1204 గదుల్లో స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పార్టీ నిర్వహించింది మంజీరా గ్రూప్ డైరెక్టర్, బిజెపి నాయకుడు యోగానంద్ కుమారుడు గజ్జెల వివేకానంద్‌గా గుర్తించిన పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. మొత్తం 10మంది కలిసి పార్టీ చేసుకుకోగా, వివేకానంద్ ఇచ్చిన సమాచారంతో టాలివుడ్ నిర్మాత కేధారినాథ్, వ్యాపారవేత్త నిర్భయ్‌లను పోలీసులు అదేరోజు అదుపులోకి తీసుకొని, ముగ్గురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో ముగ్గురు కొకైన్ తీసుకున్నట్లు తేలడంతో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వీరికి కొకైన్ సరఫరా చేసిన హోటల్ మాజీ ఉద్యోగి సయ్యద్ అబ్బాస్ ఆలీ జాఫ్రీని మంగళవారం అరెస్టు చేయడంతో ఈకేసులో అరెస్టుల సంఖ్య నాలుగుకు చేరింది. కాగా వీరితో పాటు పార్టీలో పాల్గొన్న టాలివుడ్ ప్రముఖ దర్శకుడు క్రిష్, నటి లిషీ గణేషా, యూట్యూబర్ శ్వేత, సందీప్, రఘుచరణ్, నీల్‌ల మీద పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా దర్శకుడు క్రిష్ విచారణకు వచ్చేందుకు రెండు రోజుల సమయం కోరినట్లు తెలుస్తుంది. క్రిష్ మొదట శుక్రవారం విచారణకు వస్తానని చెప్పాడని, కానీ ప్రస్తుతం క్రిష్ ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుందని పోలీసులు పేర్కొంటున్నారు. క్రిష్ ముంబయికి వెళ్లినట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం అందుతుంది. కేసులో మరో నిందితుడు రఘుచరణ్ మొదట తాను బెంగళూరులో ఉన్నానని, విచారణకు హాజరవుతానని పోలీసులకు తెలుపగా, ప్రస్తుతం రఘుచరణ్ సైతం ఆచూకీ లేకుండా పోయినట్లు సమాచారం. వీరితో పాటు నటి లిషీ గణేషా, శ్వేత, సందీప్, నీల్‌లు ఆచూకీ లేకుండా పోవడంతో పోలీసులు వీరి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. ప్రముఖ వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులైన వీరి ఆచూకీ కనిపెట్టడంలో పోలీసులు విఫలమవుతుండగా, వీరంతా సంఘటన జరిగిన తరువాత నుంచి అజ్ఞాతంలోకి వెళ్లడం విశేషం .

# బిఆర్ఎస్ మేడిగడ్డకు పోవాలి కెసిఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

## సాగునీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేతలు మాత్రమే కాదు చీఫ్ ఇంజనీర్ కెసిఆర్ కూడా మేడిగడ్డకు పోవాలి అక్కడే ప్రజలకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. జలసౌధాలో బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ పేరు కోసం కాళేశ్వరం ప్రాజెక్టును సరైన ప్రణాళికలేకుండా నాసిరకంగా కట్టి తెలంగాణ రాష్ట్రంను సర్వనాశనం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విజిలెన్స్ రిపోర్టు అందినది న్యాయసలహాలు తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉత్తమ్‌కుమార్ వివరించారు.అన్నారంలో లిఫ్ట్ చేసే నీళ్ళు కూడా లేవని కెటిఆర్ డిప్రెషన్‌లో మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి జిమ్మిక్కులు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మేడిగడ్డ ఓవైపు శిథిలమైతే బిఆర్ఎస్ నేతలు ఇంకా తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ ప్రణాళిక రాహిత్యం కారణంగా 2019లో ధ్వంసమైనప్పుడే మేడిగడ్డను రిపేర్ చేస్తే ఇంతఘోరంగా కూలిపోయేదికాదని అన్నారు. బిఆర్ఎస్ ఉచిత సలహాలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికార సంస్థకు మేడిగడ్డ సమీక్షబాధ్యత అప్పగించామని వారి నివేదిక ఆధారంగా నిర్ణయాలు వుంటాయని ఆయన తెలిపారు.ప్రతియేటా 65 టిఎంసిలు మించి నీళ్ళు కాళేశ్వరం నుంచి ఇవ్వలేదు. అది కూడా ఆరు లక్షల యాభైవేలు మాత్రమే పంటలు పండాయి. 94వేల కోట్ల రూపాయలు కాళేశ్వరంకోసం ఖర్చు చేస్తే ఐదు ఏళ్ళలో లిఫ్ట్ చేసింది 160 టిఎంసిల నీరు మాత్రమే అని ఆయన అన్నారు. కమషన్లకోసం ప్రాజెక్టులను కట్టారు.ఇంకా ఈ ప్రాజెక్టును కట్టడానికి లక్షా 47వేల కోట్ల రూపాయలు కావాలి . డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు లేకుండానే 25వేల కోట్ల పనులు అలాట్‌చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం వలే మేం కాళేశ్వరం వద్ద నిషేధితప్రాంతంగా ప్రకటించలేదు బిఆర్ఎస్ నాయకులకు ప్రాజెక్టులో జరిగిన వైఫల్యాలు కళ్ళకు కట్టినట్లు అధికారులు వివరించాలని దగ్గర ఉండి చూపించాలని ఇప్పటికే ఆదేశించాము .వేల కోట్ల రూపాయలు ఎలా ఫ్రాడ్



చేశారో ఆ పార్టీ నాయకులకు కూడా తెలియాలి మేమేదో తప్పు చేసినట్లు మమ్మల్ని విమర్శిస్తున్నారు అని ఆయన అన్నారు.

# సిసిఎస్‌కు పట్టుబడ్డ అంతర్ రాష్ట్ర వాహనాల దొంగల ముఠా

## ఢిల్లీలో ఖరీదైన వాహనాల చోరీ... దక్షిణాది రాష్ట్రాల్లో అమ్మకాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు ఓ అంతరాష్ట్ర వాహనాల దొంగల ముఠాను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద ను ంచి మూడున్నర కోట్ల రూపాయల విలువచేసే 12 ఖరీదైన కార్లను జప్తు చేశారు. ఈ వాహనాలన్నీ ఢిల్లీలో చోరీ అవగా పలుమార్గాల్లో ఇవి హైదరాబాద్‌కు చేరుకోగా, ఇక్కడ వీటిని తక్కువ ధరకు కొని అవసరం వున్న వారికి కొంత ఎక్కువ ధరకు విక్రయించేందుకు యత్నిస్తున్న ఏడుగురు లోకల్ నేరగాళ్లు దొరికిపోగా ఎపి, బెంగళూరు కు చెందిన మరో ముగ్గురు పరారీలో వున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి శ్వేత రెడ్డి బుధవారం మీడియాకు వెల్లడించారు.

దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల కాలంలో ఖరీదైన కార్లు వరుసగా చోరీ అవు తుండడం కలకలం రేపుతోంది. ఈ దొంగతనాలపై దేశ వ్యాప్తంగా అన్ని నగరాల పో లీసులు నిఘా వుంచారు. హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు కూడా దీనిపై నిఘా వుంచగా ఈ నెల 20వ తేదీన లోకల్ నేరగాళ్లు కార్తిక్, షేక్ అబ్దుల్లా, మహమ్మద్ ఫె రోజ్, షేక్ షాహిద్ అలీ, గాంధీ శివకుమార్. మహమ్మద్ తౌసిఫ్‌లు అరెస్టయ్యారు. వీరి అనుచరుడు లవణ్ కుమార్ కోసం





సిసిఎస్‌కు పట్టుబడ్డ చోరీ వాహనాలు

గాలించసాగారు. ఇందులో భాగంగా బుధవారం తెల్లవారుజామున పాతబస్తీలోని పురానాపూల్ వద్ద వాహనాలను సిసిఎస్ పోలీసులు తనిఖీ చేయసాగారు. ఈ సమయంలో నంబర్ ప్లేట్‌లేని ఓ కారు వేగంగా వెళుతుండగా సిసిఎస్ పోలీసులు దానిని ఆపేందుకు యత్నించగా కారు డ్రైవర్ కారును ఆపకుండా వేగంగా వెళ్లాడు. అయితే పోలీసులు ఆ వాహనాన్ని వెంబడించి ప ట్టుకుని డ్రైవర్‌ను విచారించగా ఆ వాహనం దొంగ వాహనంగా తేలింది. దీని తరువాత కారు డ్రైవర్ లవణ్ కుమార్‌గా తేలింది. ఈ నెల 20వ తేదీన పట్టుబడ్డ అంత రాష్ట్ర వాహనాల దొంగల ముఠాలోని ఏడవ నేరగాడు ఇతనేనని తేలింది. ఇతన్ని మరింత విచారించగా తమది నేరగాళ్ల ముఠా అని చెప్పాడు.

తామంతా ఢిల్లీలో చోరీ అయి హైదరాబాద్‌కు తరలించిన ఖరీదైన వాహనాలను ఇక్కడ తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిని కొంత ఎక్కువ ధరకు అవసరం అనుకునే వారికి అమ్ముతుంటామని చెప్పాడు. లవణ్ కుమార్ ఇచ్చిన సమాచారం ఆధారంగా ఎపిలోని మదనపల్లికి చెందిన సోను, సైఫ్ అలీఖాన్, బెంగళూరు నివాసి సయ్యద్‌ల కోసం గాలింపు చే బట్టగా వారు పారిపోయారు. కాగా పట్టుబడ్డ ఏడుగురు నేరగాళ్ల నుంచి ఢిల్లీలో చోరీ అయిన 11 ఖరీదైన వాహనాలతో పాటు బెంగళూరులో దొంగతనం అయిన మ రో వాహనాన్ని జప్తు చేశారు. వీటి విలువ మూడున్నర కోట్ల రూపాయలుగా తేలింది. కాగా ఈ కేసులో పట్టుబడ్డ ఏడుగురు, పారిపోయిన ముగ్గురు నేరగాళ్లు ఓఎల్ఎక్స్ ద్వారా చోరీ వాహనాలను కొనడం, అమ్మడం చేస్తుంటారని తేలింది. అయితే వీరు కొనడం, అమ్మడం చేస్తున్న చోరీ వాహనాలను ఎవరు దొంగిలించేవారనేది ఇంకా వె లుగు చూడలేదు. ఈ నేరగాళ్ల కోసం సిసిఎస్ పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ కేసుల్లో పట్టుబడ్డ 12 వాహనాలు హైదరాబాద్‌లో దొరికాయి. ఈ కేసును సిసిఎస్ ఎసిపి వెంకటేశ్వర్ రెడ్డి నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ బిక్షపతి బృందం విచారిస్తోంది.

## మహాజాతర అనంతరం తగ్గకుండా వస్తున్న భక్తజనం

**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతర ముగిసినప్పటికి తిరుగు పండుగకు తరగని భక్తులు తరలి వస్తున్నారు. భక్తుల మొక్కులు తనివితీరని విధంగా ఉన్నాయి. లక్షలాది మంది భక్తులు వస్తున్నారు. గద్దెల నిండా కిటకిటలాడుతున్న గద్దెల ప్రాంతమే కాకుండా రోడ్లన్ని భక్తులతో నిండిపోతున్నాయి. చిలకలగుట్ట, ఐటిడిఏ క్యాంపు కార్యాలయం, జంపన్నవాగు ఆర్టీసీ బస్టాండ్, రోడ్లన్ని భక్తులతో కిక్కిరిసిపోతున్నాయి. కోట్లాది మంది భక్తులు మహాజాతరకు వచ్చినప్పటికి ఆ జాతర అనంతరం తిరుగు పండుగకు కూడా తరగతి విధంగా రావడం గమనార్హంగా ఉందంటున్నారు. గతంలో మునుపెన్నడూ లేని విధంగా లక్షలాది మంది రావడాన్ని చూస్తే ఇంకా భక్తులు రాక కొనసాగే విధంగా ఉందంటున్నారు. భక్తులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక బస్సులు నడపడం గతంలో జరిగిన జాతరల కంటే ఈ సారి జరిగిన జాతరకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. దీంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా సునాయసంగా రాకపోకలు సాగిస్తున్నారు.

## తెలంగాణలో లక్ష ఎకరాల్లో ఆయిల్‌పామ్

### అత్యధికంగా ఖమ్మంలో 13 వేల ఎకరాల లక్ష్యం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చే 2024-25 ఆర్థిక సంవత్సరంలో లక్ష ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంటను సాగు చేయాలని ఉద్యాన శాఖ నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అనుకూలమైన జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగుకు ప్రణాళికను రూపొందించింది. అందుకు అనుగుణంగా జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్ధారించింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, అత్యల్పంగా ఆసిఫాబాద్ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలని లక్ష్యాంగా కలిగి ఉంది. తెలంగాణలో అధికారులు నిర్ధారించిన ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, కొత్తగూడెంలో 11 వేల ఎకరాలు, నల్లగొండలో 6,700 ఎకరాలు, మహబూబాబాద్‌ల 5,000 ఎకరాలు, సిద్ధిపేట్‌లో 4,800 ఎకరాలు, సూర్యాపేట్‌లో 4,800 ఎకరాలు, నిర్మల్‌లో 4,200 ఎకరాలు, జగిత్యాలలలో 3,850 ఎకరాలు, వరంగల్‌లో 3,800 ఎకరాలు, భువనగిరిలో 3,500 ఎకరాలు, జనగామ్‌లో 3,400 ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 3,000 ఎకరాల్లోనూ ఆయిల్‌పామ్‌ను సాగు చేయాలని లక్ష్యాలను నిర్ణయించింది.

## వరి విత్తనాలతో నష్టాలపాలైన అన్నదాతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** నకిలీ వరి విత్తనాలతో తెలంగాణలోని పలువురు రైతులు నష్టాలపాలయ్యారు. మంచి దిగుబడి వస్తుందని నమ్మబలికి ఒక కంపెనీ రైతులను నిలువునా ముంచింది. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట సాగు చేసిన రైతులకు కన్నీరే మిగిలింది. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నకిలీ వరి విత్తనాలను అంటగట్టింది. వాటిని నాటిన తదుపరి 90 రోజుల్లో పంట చేతికి వస్తుందని ఎదురు చూసిన అన్నదాతలకు తీవ్ర నిరాశే ఎదురైంది. వరి చేలు ఏపుగా పెరిగినా కంకులన్నీ తాలు కావడంతో ఖంగుతిన్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాల్లో నకిలీ విత్తనాల మూలంగా నష్టపోయిన రైతులు తమ గ్రామానికి వచ్చిన సంబంధిత డీలర్లను గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్భంధించారు. వారి మాటలు నమ్మి 60 ఎకరాల్లో వరి వస్తే అవి నకిలీ కావడంతో తాము నష్టపోవాల్సి వచ్చిందని దాదాపు 25 మంది రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కంపెనీ వచ్చి నకిలీ విత్తనాలతో నష్టపోయిన పంటకు నష్టపరిహారం ఇచ్చేంత వరకూ డీలర్లను వదలిపెట్టేది లేదని కరాఖండిగా చెప్పారు. గ్రామ పెద్దల సూచన మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో విత్తనాలు అమ్మిన డీలరుపై, కంపెనీపై రైతులు ఫిర్యాదు చేశారు.

## ఆర్ఎ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్‌గా అవనీష్‌కుమార్



**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఎఐ) హైదరాబాద్ చాప్టర్ చైర్మన్‌గా నీరూస్ ఎండి అవనీష్‌కుమార్ నియమితులయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో చైర్మన్‌తో పాటు, తెలంగాణ కో చైర్మన్‌గా అపోలో ఫార్మసీ సీఈవో పి జయకుమార్‌ను నియమించారు. తెలంగాణ-హైదరాబాద్ అధ్యయానికి నాయకత్వం వహించడానికి, మార్గనిర్దేశం చేయడానికి రిటైల్ పరిశ్రమ నుండి ప్రముఖ వ్యక్తుల సర్వీసులను వినియోగించుకోవడంలో భాగంగా వీరిని ఎంపిక చేయడ జరిగింది. అవనీష్‌కుమార్, జయకుమర్‌లు రిటైల్ రంగంలో అనుభం, నైపుణ్యం కలిగి ఉన్నట్లు ఆ ప్రకటనలో వెల్లడించింది. ఈ సందర్భంగా అవనీష్‌కుమార్ మాట్లాడుతూ ఆర్ఏఐ సంస్థ అత్యంత గౌరవమైన పదవిని తనకు కట్టపెట్టడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. సంస్థ పురోగతితోపాటు, తెలంగాణ రాష్ట్రానికి చెందిన తోటి రిటైలర్ల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంస్థ మార్గనిర్దేశం, మార్గదర్శకత్వం, మద్దతుతో కీలక సవాళ్లను పరిష్కరించేందుకు పనిచేస్తానన్నారు.

## మోడీ హయాంలోనే దేశంలో శాంతి భద్రతలు: కిషన్‌రెడ్డి

**జహీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హయాంలోనే భారత దేశంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని కేంద్ర మంత్రి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం విజయ సంకల్ప యాత్రలో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌కు సంకల్ప యాత్ర బుధవారం రాత్రికి చేరుకుంది. జహీరాబాద్‌కు చేరుకున్న యాత్రను పార్టీ నాయకులు బైక్ ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలోని జాతీయ రహదారి పక్కలో ఉన్న కుమార్ హోటల్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గత కాంగ్రెస్ పార్టీ హయాంలో దేశంలో మతకలహాలు, తీవ్రవాదుల దాడులు పెరిగియాని గుర్తు చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి, కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, బిజెపి నాయకులు బద్దం మైపాల్‌రెడ్డి, పైడి ఎల్లారెడ్డి, యం జైపాల్‌రెడ్డి, ఆలే భాస్కర్, అంజిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, జగన్, మాణిక్యరావు, అనంతరావు కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పెరిగిన ఉష్ణోగ్రతలు

### సాధారణం కంటే మించి 3 డిగ్రీలు అధికం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉష్ణోగ్రతల్లో పెరుగుదల చోటు చేసుకుంది. దీంతో ఎండల తీవ్రత రాష్ట్రంలో పెరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో సాధారణం కన్నా 1.6 నుండి 4 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతల్లో పెరుగుదల చోటు చేసుకుంది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, హైదారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్ తదితర ప్రాంతాల్లో సాధారణం కంటే మించి ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. వివిధ ప్రాంతాల్లో 32 నుండి 37 డిగ్రీల మధ్యన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవి మార్చిలో మరింతగా పెరుగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి డాక్టర్ నాగరత్న వెల్లడించారు.

## విద్యార్థులు తమ ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలి

### నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ గ్రేగ్ సెమేంజా

**నాచారం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** విద్యార్థులు తమ తమ ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని ప్రణాళికతో చదువుకోవాలని నోబెల్‌బహుమతి గ్రహిత డాక్టర్ గ్రేగ్ సెమేంజా పేర్కొన్నారు. పల్లవి అంతర్జాతీయ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు గీతం విశ్వవిద్యాలయంకు వెళ్లి అక్కడున్న వివిధ సైన్స్ అంశాలపై అవగాహన కల్పించారు.

## విద్యార్థుల కోసం హెలికాప్టర్ సేవలు: ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ చొరవ

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లోని సుక్మా, దంతెవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దులో ఉన్న జేగురుగొండలో 10వ తరగతి ఇంటర్ విద్యార్థుల ఫైనల్ పరీక్షల సౌకర్యార్థం అక్కడి ప్రభుత్వం ప్రశ్నాపత్రాల తరలింపు కోసం హెలికాప్టర్‌ను వినియోగించనుంది. జేగురుగొండలో ఈ ఏడాది 10వ తరగతి ఇంటర్ పరీక్షలు 36 మంది పరీక్షలు రాయనున్నారు. మార్చి నుండి ప్రారంభమయ్యే పరీక్షల కోసం బుధవారం హెలికాప్టర్‌లో ప్రశ్నాపత్రాలు పంపించారు. రోడ్డు మార్గంలో ప్రభుత్వ వాహనాలలో ప్రశ్నాపత్రాలు తరలించాలంటే మావోయిస్టులతో ప్రమాదం పొంచి ఉంది. అందుకే అక్కడి ప్రభుత్వం పరిపాలన విమాన మార్గాన్ని ఎంచుకుంది.

## సీఎం రేవంత్ వాఖ్యలపై కడియం ఫైర్

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** చేవెళ్ల సభలో సీఎం రేవంత్‌రెడ్డి వాఖ్యలపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్ అయ్యారు. హనుమకొండలోని అయన స్వగృశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడియం మాట్లాడుతూ కేటిఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి మాటలు జిగుపసాకారంగా ఉన్నాయన్నారు. ఒక ముఖ్యమంత్రిని అనే సోయి మరిచి మాట్లాడుతున్నాడని, రేవంత్‌రెడ్డి వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వరంగల్ జిల్లా ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌పై వరంగల్‌లో కోడిగుడ్లతో దాడికి యత్నం

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** బండి సంజయ్ చేపట్టి ప్రజాహిత యాత్రపై కాంగ్రెస్ కార్యకర్తలు కోడిగుడ్లతో దాడికి యత్నించారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోకి యాత్ర ఎంటర్ కాగానే కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ కాన్వాయ్‌పై కోడిగుడ్లతో దాడి చేశారు. బండి సంజయ్‌పై కోడిడుగ్లు విసిరిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నాపై దాడి చేస్తుంటే పోలీసులు చోద్యం చ్తున్నారని మండిపడ్డారు. కోడిగుడ్లతో దాడి చేస్తున్న వ్యక్తులను కనీసం నిలువరించకపోవడమేంటని నిలదీశారు. అట్లాంటప్పుడు మీ భద్రత నాకు అక్కర్లేదు... వెళ్లిపోవాలంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నా రక్షణ సంగతి మా కార్యకర్తలే చూసుకుంటారని చెప్పారు. కాగా తీవ్ర ఉద్రిక్త మధ్య వంగరలో బండి సంజయ్ ప్రజాహిత యాత్ర కొనసాగింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు గజ్జుల సురేష్ దాడికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.


# పాన్ ఇండియా రిలీజ్‌కు 'ది గోట్ లైఫ్'

మలయాళ సూపర్‌స్టార్ పృధ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమా వెబ్‌సైట్‌ను లాంచ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఈ సినిమాను వరల్డ్ క్లాసిక్ మూవీ లారెన్స్ ఆఫ్ అరేబియాతో పోల్చారు.. ది గోట్ లైఫ్ ఇనిమా ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వస్తుందని అన్నారు. రెహమాన్ ఈచిత్రానికి సంగీతం అందించారు.. ఈసినిమాకు సంబంధించి ఆడియో వేడుకను మార్చి 10న గ్రాండ్‌గా ర్వహించను




న్నారు.. మార్చి 28న చిత్రం మలయాళంతోపాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది. ఈసినిమాలో పృధ్వీరాజ్ సుకుమారన్‌తోపాటు హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రీక్ అబే ఇతర పాత్రల్లో నటించారు.. బెన్యామిన్ రాసిన గోట్ లైఫ్ నవల ఆధారంగా ఈ సినిమాను అవార్డు విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు.. ఈసినిమాను యజ్ఞంలా యూనిట్ పూర్తిచేసింది.. ఎడారి లొకేషన్స్ ప్రతికూల వాతావరణాన్ని తట్టుకుంటూ అరుదైన లొకేషన్స్‌లో చిత్రీకరణ చేశారు.. పాన్‌ఇండియా స్థాయిలో ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతి అందించనుందని మేకర్స్ తెలిపారు.

# న్యూజిలాండ్‌లో విష్ణు మంచు 'కన్నప్ప' రెండో షెడ్యూల్




డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప రెండో షెడ్యూల్ ప్రారంభమైంది.. ఈమేరకు యూనిట్ న్యూజిలాండ్‌కు వెళ్లింది. అక్కడ రెండో షెడ్యూల్‌ను ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.. అల్‌రెడీ న్యూజిలాండ్‌లో 90 రోజులపాఉట నిర్విరామం గా ఫస్ట్‌షెడ్యూల్‌ను కంటిన్యూ చేశా రనే సంగతి తెలిసిందే.. ఇది అయ్యా క యూనిట్ ఇండియాకు వచ్చింది.. తిరిగి కాస్త గ్యాప్ తీసుకుని టీం ఇపుడు రెండో షెడ్యూల్‌ను గ్రాండ్‌గా ప్రారంభించింది.. ఈ మేరకు అక్కడ దిగిన విష్ణు మంచు ఓ వీడియోను షేర్ చేశారు. ఇందులో మోహన్ బాబు, విష్ణు కన్పిస్తు న్నారు.. ఈ రెండో షెడ్యూల్‌లో ఒళ్లు గగుర్పొడిచే సీన్స్ చిత్రీకరిస్తున్నట్టుగా తెలుస్తోంది.. ఈచిత్రం అంతర్జాతీయ స్థాయిలో కూడా భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ముందెన్నడూ చూడిన దృశ్యకావ్యంగా ఇది ఉండబోతోందని తెలిపారు.. పాన్‌ఇండియా వైడ్‌గా రాబోతున్న ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ , అవా ఎంటర్‌టైన్ డమెంట్స్ బ్యానర్లపై మోహన్‌బాబు నిర్మిస్తున్నారు.

# 'డాక్టర్ యోగి డైరీస్' ప్రారంభం

అకీరా డ్రీమ్ క్రియేషన్స్ పతాకంపై యోగేష్, ఆకృతి అగర్వాల్ హీరోహీరోయిన్లుగా సన్నీలియోన్ మరో ప్రధాన పాత్రలో నిర్మిస్తున్న చిత్రం డాక్టర్ యోగి డైరీస్.. ఇటీవల ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.. సరికొత్త, కథ,కథనాలతో హర్షవర్ధన్, శ్రీదేవి మద్దాలి నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి రాజేష్ ప్రసాద్ ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ పూజా కార్యక్రమానికి దర్శకులు వీరశంకర్, చంద్రమహేష్, వివిన్ ఆదిత్య, గవిరెడ్డి శ్రీనివాస్,





సూర్యతేజ, గీతా ఆర్ట్స్ అనీష్, వెంకటేష్, ఎన్ఎన్ గంగాధర్ తదితరులు హాజరయ్యారు.. దర్శకుడు వీరశంకర్ క్లాప్ ఇచ్చారు.. వివిన్ ఆదిత్య కెమెరా స్విచ్చాన్ చేశారు.. చంద్ర మహేష్ గౌరవ దర్శకత్వం వహించారు. నిర్మాత హర్షవర్ధన్ మాట్లాడుతూ, మంచి కథతో కుదిరిన కథే అని అన్నారు.. రాజేష్, ప్రసాద్ కథ చెప్పగానే లైవ్‌లో కూడా ఇలా జరుగుతాయా? అనే ఆశ్చర్యానికి లోనయ్యానని తెలిపారు.. 45 రోజుల్లో షూటింగ్‌ను పూర్తిచేయటానికి ప్లాన్ చేశామన్నారు.. మరో నిర్మాత శ్రీదేవి మాట్లాడుతూ, మంచి కథలను ప్రేక్షకులు అంగీకరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో నటుడు ఆదత్య శ్రీవాస్తవ్, హీరో యోగీష్ డిఓపి ప్రభాకర్‌రెడ్డి, సంగీత దర్శకుడు చైతన్ భరద్వాజ్, దర్శకుడు రాజేష్, ప్రసాద్ మాట్లాడారు.

# 'భూతద్దం భాస్కర నారాయణ' అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది: హీరో శివ కందుకూరి

శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్దం భాస్కర నారాయణ.. అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమాపై హ్యూజ్‌బజ్ క్రియేట్ చేస్తోంది.. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈచిత్రంకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహించారు.. డిఫరెంట్ కంటెంట్‌తో రూపొందుతోంది.. మార్చి 1న విడుదల కానుంది.. ఈనేపథ్యలో ప్రీరిలీజ్ ట్రైలర్ వేడుకను ఘనంగా నిర్వహించారు.. హీరో శివ కందుకూరి మాట్లాడుతూ, ఈసినిమా ప్రమోషనల్ కంటెంట్‌ను ప్రేక్షులు అద్భుతంగా రిసీవ్ చేసుకోవటం ఆనందంగా ఉందన్నారు.. ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు అని తెలిపారు.. ట్రైలర్ కూడ అందరికీ నచ్చుతుందని తెలిపారు.. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందని, సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నామని తెలిపారు.. పరిశ్రమ నుంచి కూడ మంచి ఆదరణ లభించిందని తెలిపారు. ఓటిటి డీల్ క్లోజ్ కావటంతో మా సినిమాపై మరింత నమ్మకం పెరిగిందన్నారు. దర్శక, నిర్మాతలకు థాంక్స్ అన్నారు.. మార్చి 1న సినిమా రాబోతోందని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, పదేళ్లుగా పరిశ్రమలో ఉన్నానని, ఈసినిమాతో దర్శకుడిగా నా కల నెరవేరుతుందని అన్నారు.. కార్యక్రమంలో హీరోయిన్ రాశీసింగ్, శ్రీచరణ్ పాకాల, రాజ్‌కందుకూరి, నిర్మాత స్నేహాల్, శశిధర్ తదితరులు మాట్లాడారు.





న్యూ ఫొటో షూట్ రకుల్‌ప్రీత్ సింగ్

# కొత్త మూవీ వివరాలు

యంగ్ హీరో శర్వానంద్ నటించిన సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చి చాలా రోజులైంది.. ఈఏడాదిలో ఆయన రెండు చిత్రాలతో అలరించనున్నారు. శర్వానంద్ ప్రస్తుతం శమంతకమణి, దేవదాస లాంటి చిత్రాలతో ఆకట్టుకున్న శ్రీరామ్ ఆదిత్యతో సినిమా చేస్తున్నారు.. శర్వా 35వ సినిమాలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. కొన్ని నెలల క్రితం ఈ మూవీ షూటింగ్ లండన్‌లో జరిగినట్టు అప్‌డేట్ వచ్చింది. ఆ తర్వాత హైదరాబాద్‌లో కూడ జరిగినట్టు తెలిసింది.. అయితే పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈచిత్రానికి బిఒబి అనే టైటిల్ ఫిక్స్ చేసినట్టు అప్పట్లో



టాక్ విన్పించింది.కథ మొత్తం ఓ భామ చుట్టూ తిరుగుతుందట.. అందుకే బిఒబి అని టైటిల్‌ను ఫిక్స్ చేశారని అంటున్నారు. కాగా మనమే అనే టైటిల్‌ను కూడ రిజిస్టర్ చేశారని తెలిసింది.. ఈ రెండింటిలో ఏదోఒకటి టైటిల్‌ను త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారని తెలిసింది.. ఈ చిత్రంలో కీలకంగా ఉండే బాలుడి పాత్రను దర్శకుడు శ్రీరామ్‌కుమారుడు పోషిస్తూ బాలనటుడిగా ఎంట్రీ ఇవ్వబోతున్నారని తెలిసింది.. ఈ మూవీ నుంచి త్వరలో టీజర్ విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. అంతేకాకుండా శర్వా సామజవరగమనతో సూపర్‌హిట్ కొట్టిన డైరెక్టర్ రామ్ అబ్బ రాజుతో మరో సినిమా చేస్తున్నారు. ఇటీవల పూజాకార్యక్రమాల కూడ జరిగాయి.. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈచిత్రంలో ముగ్గురు భామలు ఉండనున్నట్టు తెలిసింది..

# 'రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి' ట్రైలర్ రిలీజ్ ఈవెంట్

వెంకట శివ సాయి ఫిల్మ్స్ పతాకంపై మణికొండ శంకర్ రంజిత్ దర్శకత్వంలో సత్యరాజ్‌ను దర్శకుడిగా పరిచయంచేస్తూ ముత్యాల రామదాసు , నున్నాకుమారి సంయుక్తంగా నిర్మించిన చిత్రం రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి. ట్రైలర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది.. తెలుగు సినీ దర్శకుల సంఘం అధ్యక్షడు వీరశంకర్ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం



ఆయన మాట్లాడారు.. అందరికీ కనెక్ట్ అయ్యే టైటిల్ అని అన్నారు.. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుందన్నారు.. సత్యరాజ్ మొదటి సినిమాగా దర్శకత్వం వహించారని తెలిపారు.. హీరో రవితేజ నున్నా ట్రైలర్‌లో బాగాచేశాడని అన్నారు.. పక్కింటి అబ్బాయిలా కన్పిస్తున్నాడని అన్నారు.. ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత ముత్యాల రామదాసు మాట్లా డుతూ, టైటిల్‌తోనే సినిమా పట్ల ఆసక్తి కలిగేలా చేశారన్నారు.. దర్శకుడికి మంచి విజన్ ఉందన్నారు. హీరో రవితేజ నున్నా మాట్లాడుతూ, నిర్మాతగారు మా వెనుకుండి సినిమాను విజయవంతం గా పూర్తి చేయించారన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సత్యరాజ్ తదితరులు మాట్లాడారు.

# 'అరి' నుంచి వినోద్ వర్మ క్యారెక్టర్ ఫస్ట్‌లుక్

ఆర్వి రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, శేషుమారంరెడ్డి నిర్మిస్తున్న చిత్రం అరి. వినోద్‌వర్మ, సూర్య పురిమెట్ల, అన సూయ భరద్వాజ్, సాయికుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.. పేపర్‌బాయ్ చిత్రంతో ప్రతిభావంతమైన దర్శ కుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శక త్వంలో ఈ సినిమా రూపొందుతోది.. అరిలో ముఖ్యపాత్రలో నటించిన వినోద్‌వర్మ క్యారెకటర్ ఫస్ట్‌లుక్‌ను ఇవాళ విడుదల చేశారు.. ఓ పెద్ద లైబ్రరీలో ఇంపార్టెంట్ విషయాలు నోట్ చేసుకుటున్న వినోద్ వర్మ స్టిల్ ఆసక్తికరంగా ఉంది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది.. ఈ మూవీలో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ భాగస్వామి కానుంది.. త్వరలో రిలీజ్‌కు రాబోతోంది..



# సేవాకార్యక్రమాలతో జీవితం ఆనందంగా మారిపోయింది....

మన అమెరికా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 17 నుంచి మార్చి 10 వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.. కాగా బుధవారం కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో జరుగుతున్న కంటి కాటరాక్ట్ ఆపరేషన్ల శిబిరం ముగిసింది..ఈ సందర్భంగా మాట అధ్యక్షుడు శ్రీనివాస్ గనగోని మాట్లాడుతూ, మాట ప్రారంభించిన పదినెలల్లోనే 22 బ్రాంచిలను దాదాపు 5వేల మందితో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు.. ఇండియా ఈనెల 17న వరంగల్‌లో




500 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు , జనరల్ మెడిసిన్ ట్రీట్‌మెంట్, ఉచిత మందులు అందించటం జరిగిందని తెలిపారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలతో నా జీవితం ఆనందంగా మారిపోయిందన్నారు. కార్యక్రమలో ఫెస్టివల్స్ ఫర్ జోయ్ అధ్యక్షురాలు సుమ కనకాల మాట్లాడుతూ, ఇలాంటి గొప్ప కార్యక్రమం చేయాలటే ఎంతో మానవత్వం ఉండాలన్నారు. కార్యక్రమంలో రాజీవ్ కనకాల, శంకర్ నేత్రాలయం ప్రతినిధి అరుల్, డాక్టర్ విజయ్‌భాస్కర్ బొలగం, ప్రవా సాంధ్రుడు ప్రదీప్ పాముల, టివి ఫెడరేషన్ సభ్యుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ రాణి మానవత్వానికి మారు పేరు



**ఆమె.. ఒ మహారాణి.. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద భవనం ఆమె నివాసం.. భారత రాజకుటుంబాల్లోకెల్లా అత్యంత సౌందర్యరాశిగా ఫోర్బ్స్ గౌరవాన్నీ అందుకున్నారు. మానవతావాదిగానూ పేరొందారు. ఆమె గైక్వాడ్ రాణి రాధికా రాజే. బరోడా షాలు చీరను పునరుద్ధరించడంతోపాటు తనదైన చీరల సేకరణతో ఇన్‌స్టాలోనూ సందడి చేస్తున్నారు.!**

రాధికా రాజే వాంకానేర్ రాజకుటుంబపు వారసురాలు. గైక్వాడ్ రాజవంశానికి చెందిన హెచ్‌ఆర్‌హెచ్ సమర్జిత్ సింగ్‌ని వివాహం చేసుకుని బరోడా (వడోదర) సంస్థానంలోకి కోడలిగా అడుగుపెట్టారామె. రాణీవాసమంటే..పట్టు పీతాంబరాలు, ధగధగలాడే నవరత్న ఖచిత హారాలూ ధరించి మేలి ముసుగులో రాచరికపు పరదాల మధ్య ఉండిపోవాలనుకోలేదామె. సంప్రదాయ సంకెళ్లను తెంచుకుని.. సామాజిక సేవకై కదిలారు. వేలమంది చేతివృత్తుల వారికి చేయూతనిస్తున్నారు. ఈ విషయంలో తండ్రి డాక్టర్ తండ్రి డాక్టర్ ఎమ్ కె రంజిత్ సింగ్ ఝాలా లక్షణాలే తానూ పుణికిపుచ్చుకున్నానని గర్వంగా చెబుతారామె. ఐఎఎస్ అధికారిగా పనిచేయాలనే లక్ష్యంతో తన రాచరికపు గుర్తింపునే త్యజించారాయన. అంతేకాదు, భోపాల్ విషవాయువు ప్రబలినప్పుడు అక్కడికి కమిషనర్‌గా వెళ్లి అలుపెరగని సేవలందించారు. అది చిన్నారి రాధికపై చెరగని ముద్రవేసింది. తర్వాత వారి కుటుంబం ఢిల్లీకి మారింది. అక్కడ సాధారణ జీవనశైలినే అనుసరించారు. రాధిక, ఆమె చెల్లి.. బడికి వెళ్లడానికి ప్రభుత్వ బస్సులనే వినియోగించుకునేవారట. రాధికకు చదవటం, రచనలు చేయడమంటే చాలా ఇష్టం. ఆమె ఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కాలేజీలో ఇండియన్ హిస్టరీలో పిజి చేశారు. 2002లో బరోడా యువరాజు సమర్జిత్ సింగ్‌ని వివాహం చేసుకోకముందు ఓ ఆంగ్ల పత్రికలో కొన్నాళ్లు జర్నలిస్టుగానూ పనిచేశారు.

**అమ్మదే ఆ ఆలోచన...**
రాజకుటుంబంలో పుట్టినా.. జీవితంలో ఎన్నో ఎత్తు పల్లాలను చూశానంటారామె. అంతేకాదు, తానెప్పుడూ రాచరికపు అంతస్తుల్లో జీవించాలని అనుకోలేదనీ చెబుతారు. 'చదువుతూనే జర్నలిస్టుగా పనిచేశా. రాజకుటుంబ యువతిగా ఇదంతా ఎంత అసాధారణ విషయమన్నది అప్పటికి నాకు తెలియదు. మా కజిన్స్ అందరికీ ఇరవై ఏళ్లకే పెళ్లిళ్లయిపోయాయి. సమర్జిత్‌తో వివాహమైనా.. ఉన్నత చదువులు చదవాలనే నా కోరికను ఆయన ప్రోత్సహించారు. అయితే, నా ఆలోచనలకూ, స్వతంత్ర భావాలకూ అమ్మ ఓ కారణం. ఆవిడ మమ్మల్ని ఎవరిపైనా ఆధారపడకుండా పెంచారు' అని గుర్తు చేసుకుంటారామె. రాధిక మెట్టినింట అడుగుపెట్టాక ప్యాలెస్ గోడలపై ఉన్న రవివర్మ చిత్రాలనూ, ఆ పెయింటింగ్‌ల్లోని వస్త్రాలనూ చూసి ఆశ్చర్యపోయారు. గైక్వాడ్ వంశ మహారాణులైన శాంతాదేవి, మృణాళినీ దేవి, అలౌకికారాజే, అంజనారాజే, ఇందిరారాజే, జమ్నాబాయి, చిమ్నాబాయిలు ఆ చిత్రాల్లో ధరించిన వివిధ చేనేత చీరలకి పునరుజ్జీవనం తేవాలనుకున్నారు. రాధిక, వాళ్లత్తగారితో కలిసి స్థానిక నేతపనివారి సాయంతో అలాంటి చీరల్ని నేయించారు. వీటిల్లో రాజ్‌కోట్ పటోలా, బనారెస్, కాటన్ చందేరీ, బరోడా షాలు వంటివెన్నో ఉన్నాయి. ఇవన్నీ తీసుకెళ్లి ముంబయి వేదికగా ఎగ్జిబిషన్ పెడితే ఒక్కటీ మిగల్లేదట. దాంతో తర్వాత దేశవిదేశాల్లోనూ ప్రదర్శించారు. ఈ పనివల్ల అక్కడి చేనేత కార్మికులకు గుర్తింపుతో పాటు ఉపాధీ లభించింది. మహారాజా ఫతేసింగ్ మ్యూజియం, మహారాణి చిమ్నాబాయి స్త్రీ ఉద్యోగాలయ, సిడిఎస్ ఆర్ట్ ఫౌండేషన్‌ల ద్వారా ఎన్నో స్వయం ఉపాధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు రాధిక. దర్పాన్ని ప్రదర్శిస్తే వచ్చే గుర్తింపు కంటే.. ఎదుటివారికి సాయపడితే వచ్చే సంతృప్తి అంటేనే నా కిష్టం. నచ్చిన రంగాన్ని ఎంపిక చేసుకుని.. మనసుకి నచ్చినట్టు జీవించమనీ మా అమ్మాయిలకూ చెబుతున్నా అంటారామె. దీంతో పాటు ప్రస్తుతం ప్యాలెస్‌లోని విలువైన ఆస్తులను డిజిటలైజ్ చేసే పనిలో ఉన్నారు. అంతేనా, రాజకుటుంబాలకు చెందిన అత్యంత ధనవంతురాలిగానే కాకుండా భారత రాజవంశ స్త్రీలలో కెల్లా సౌందర్యవతిగానూ ఫోర్బ్స్ గుర్తింపునిచ్చింది.

**పన్నెండేళ్లు పట్టింది......** భారతదేశంలోనే ఖరీదైన, విలాసవంతమైన ఇల్లు ముఖేష్ అంబానీ ఎంటీలియానే అనుకుంటాం కానీ, విస్తీర్ణంలో దాని మించిన నివాసభవనం ఒకటుంది. అదే 'లక్ష్మీవిలాస్ ప్యాలెస్' గుజరాత్‌లోని బరోడా (వడోదర)లో ఉంది. 500 ఎకరాల్లో 176 గదులతో నిర్మించిన ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ నివాసాల్లో ఒకటి. బకింగ్‌హామ్ ప్యాలెస్ కన్నా నాలుగురెట్లు పెద్దది. బరోడా రాజు కుటుంబం గైక్వాడ్ వంశస్థులైన హెచ్‌ఆర్‌హెచ్ సమర్జిత్ గైక్వాడ్, రాధికారాజేలు దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ రాజప్రాసాదాన్ని నిర్మించడానికే పన్నెండేళ్లు పట్టిందట.



# జుట్టుకి తమలపాకు !



**పెళ్లిళ్లకైనా, పేరంటానికైనా తమలపాకులది ప్రత్యేక స్థానం. ఇవి సంప్రదాయాన్నే కాదు. ఆరోగ్యాన్నీ అందాన్నీ కూడా సంరక్షిస్తాయట. ముఖ్యంగా ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఎ,బి 1, బి2, సిలు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కురుల ఎదుగుదలకు సాయం చేస్తాయట.**

✦ జుట్టు పొడిబారి చిట్లిపోతుంటే కొన్ని తమల పాకులను మద్దలా చేసి రెండు స్పూన్ల తేనె కలిపి జుట్టుకి రాసుకోవాలి. అరగంటాగి గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇందులోని పోషకాలు మాడును ఆరోగ్యంగా ఉంచుతూ చివర్లు చిట్లకుండా కాపాడతాయి. తేమను కోల్పోనివ్వకుండా చేస్తాయి.

✦. ఒక్కోసారి కాలుష్యం పోషకాల లేమి వంటి కారణాలతో జుట్టు రాలి పల్చగా అవుతుంది. ఇలాంటప్పుడు ఐదు తమలపాకులను ముద్ద చేసి అందులో రెండు స్పూన్ల కొబ్బరినూనె, చెంచా ఆముదం కలపాలి. దీన్ని మాడు నుంచి చివర్ల వరకు రాసి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆపై తలస్నానం చేస్తే సరి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.

✦ అయిదారు తమలపాకులు, కొన్ని మందార పూలు, కరివేపాకు, తులసి ఆకులను మిక్సీలో వేసి మెత్తని పేస్ట్ చేసుకోవాలి. ఇందులో రెండు చెంచాల కొబ్బరినూనె కలిపి జుట్టుకు రాసి అరగంటాగి కడిగేసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే కురులు చిట్లకుండా ఉంటాయి.


# సొగసైన రత్నాల వడ్డాణం







వేడుకల్లో సంప్రదాయంగా సందడి చేయాలనుకునే ఆడపిల్లల ఆభరణాల్లో వడ్డాణాలు లేకుంటే ఎలా? అలాగని సాదా డిజైన్లను మెచ్చే తరం కాదిది. హంగులతో ఆడంబరంగా కనిపించాలని కోరుకునేవారే ఎక్కువ. పైగా అవన్నీ ఒకదానికొకటి మ్యాచ్ అవ్వాలనీ భావిస్తున్నారు. పసిడి నగలకు అదేతరహాలో, డైమండ్ హారాలకు వజ్రాల వడ్డాణం మ్యాచింగ్ చేయడం తెలిసిందే. టెంపుల్ జ్యూయెలరీకి పాతకాలం నాటి ఒంపులు తిరిగిన సాదా వడ్డాణాల స్థానంలో.. పసిడి పూసలూ, లక్ష్మీరూపులూ, ఏనుగుల వంటి అలంకరణలెన్నో వచ్చి చేరాయి. ఇప్పుడవన్నీ కాస్త వెనుకబడి.. కుందన్లూ, అన్‌కట్ డైమండ్లు ట్రెండింగ్‌లోకి వచ్చాయి. ఇవి కూడా నెక్లెస్‌లూ, గొలుసులూ, గాజులూ, చెవిపోగులకే పరిమితం కాలేదు. జతగా ఎంచుకునే వడ్డాణాల్లోనూ కెంపులూ, పచ్చలూ, కుందన్లూ, అనకట్ డైమండ్లూ.. వంటి జాతి రత్నాలెన్నో ఒదిగిపోతున్నాయి. సొగసైన నడుము ఒంపుల్లో కుదురుకుని మురిపిస్తున్నాయి. ఆ ముచ్చటైన నడుము నగను చూస్తే మీరు మాత్రం ముచ్చటపడకుండా ఉంటారా? ఓసారిటు లుక్కేయండి.









# గట్టిగా చదివితే మంచిదే ..



కొంతమంది పిల్లలు గట్టిగాబయటకు చదివితే నెమ్మదిగా చదవలేవా అంటూ తిడుతుంటాం. కానీ ఇలా పుస్తక పఠనం చేయడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు. నిపుణులు. అవేంటంటే..

❖. పిల్లలు పుస్తకంలో పదాలను గుర్తిస్తూ బయటకు చదివేటప్పుడు వాటిని గుర్తుంచుకోవడానికి ప్రయత్నిస్తారు. అంతేకాదు విషయాన్ని సులభంగా గ్రహించగలుగుతారు. ఇది వారిలో జ్ఞాపకశక్తి పెంచుతుంది.

❖..విని నేర్చుకునే వారిని ఆడియో లెర్నర్స్ అంటారు. ఇలాంటివారు దేన్నైనా శ్రద్ధంగా వినడానికి ప్రయత్నిస్తారు. వారిలో భాషానైపుణ్యం మెరుగుపడి చిన్నతనం నుంచే ఉచ్ఛారణ అలవాటు అవుతుంది. పదాలు సులభంగా నేర్చుకుంటారు.

❖. చాలామంది పిల్లలకు చదవమంటే చిరాకు వస్తుంది. అదే గట్టి చదువు అంటే మాత్రం ఎంతో హుషారుగా ఉంటారు. దీని వల్ల వారిలో ఉన్న ఒత్తిడి, ఆందోళనలు దూరం అవుతాయని అంటూన్నారు నిపుణులు.

## చెలిచిట్కా

సూప్‌ను స్టవ్‌మీద నుండి దించి రెండుచెంచాల పాలమీగడ కలపండి రుచిగా ఉండటమే కాక చిక్కదనం వస్తుంది.



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న: నేను ప్రభుత్వ బాలికల సంక్షేమ గృహం వార్డెన్‌గా పని చేస్తున్నాను. ఇక్కడ ఉన్న పేదపిల్లల్లో చాలా మంది ఉన్నతమైన లక్ష్యం కలిగి ఉన్నారు. వారిలో మంచి తెలివి తేటలు ఉన్నాయి. అయితే కొంత మందిలో తగిన జ్ఞాపకశక్తి, ఏకాగ్రత కనిపించడంలేదు. రాత్రి 11 గంటల వరకు చదివిస్తున్నాము. ఉదయం నాలుగు గంటలకు నిద్రలేపి చదివించడానికి ప్రయత్నిస్తున్నాము. కొందరు అటు ఇటు దొర్లి అర్ధగంట ఆలస్యంగా లేస్తున్నారు. అందరినీ ఒక చోట చేర్చి 15 నిమిషాలపాటు ధ్యానం చేయిస్తున్నాము. ఇలా ధ్యానం చేస్తే రెండు గంటలు నిద్రపోవడంతో సమానం అంటారు. అలాగే రోజు ధ్యానం చేస్తే జ్ఞాపక శక్తి, ఏకాగ్రత వృద్ధి పొందుతుందని అంటారు. అయినా మా పిల్లలు కొందరిలో ఎలాంటి మార్పు రావడం లేదు. మార్చి నుంచి పరీక్షలు ప్రారంభం అవుతాయి. మా హాస్టల్లో పదవ తరగతి, ఇంటర్ చదివే పిల్లలు ఎక్కువగా ఉన్నారు. వంద శాతం విద్యార్థులను పాస్ అయ్యేలా చదివించడం లక్ష్యంగా పెట్టుకున్నాము. రకరకాలుగా వారి ప్రేరణ కల్పించి

# తగిన నిద్ర, ఆహారం చాలు..



బాగా చదివించే ప్రయత్నం చేస్తున్నాము. అయినా కొంత మంది అనుకున్న స్థాయిలో సామర్థ్యం చాటుకోలేకపోతున్నారు. దీనికి ఏవైనా మందులు వాడితే మంచిదా, ఇంకేవైనా మంచి ధ్యాన పద్ధతులు ఉన్నాయా అన్నది తెలుపగలరు. అలాగే పిల్లల్లో మరింత స్వయం ప్రేరణ కలిగించే పద్ధతులను తెలపండి.

**- ఒక సోదరి, రాజమండ్రి**

జవాబు : అమ్మా పేద పిల్లలను ఉన్నతులను చేయాలి అన్న మీ లక్ష్యం ప్రసంశనీయం గురిలేని బాణం, మార్గం తెలియని లక్ష్యం పని చేయవు. ప్రేరణ కలిగించడం, ధ్యానం చేయించడం ద్వారానే పిల్లలు అందరూ పాసవుతారని ర్యాంకులు సాధిస్తారను కోవడం పొరపాటు ఆ రెండూ మంచిదే కానీ వాటిపైనే పూర్తిగా ఆధారపడడం శ్రేయష్కరంకాదు. శక్తిలేని వ్యక్తిని ఎంత ప్రేరేపించినా సామర్థ్యం పెరగదు. అంటే ఇంధనం లేకుండా వాహనం నడవడం సాధ్యం కాదు. అన్నట్టు అన్ని విషయాలు అర్థం చేసుకోవాలి. శారీరక సామర్థ్యం, మానసిక దృఢత్వం, సామాజిక స్పృహ ఉన్నవారు నిరంతరం స్వయం ప్రేరణ పొంది అనుకున్న లక్ష్యాలను సాధిస్తుంటారు. కాబట్టి మీ హాస్టల్ పిల్లలకు మంచి పోషక ఆహారం పెడుతున్నారా అన్నది ఆలోచించండి. శరీరం మెదడు బాగా పనిచేయాలి అంటే శక్తి అవసరం. అలాగే తగినంత నిద్ర విశ్రాంతి కావాలి. పోషక ఆహారం తగినంత నిద్ర లేకుండా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెంచడం సాధ్యంకాదు. అలాగే విషయ పరిజ్ఞానం లేకుండా చదివింది గుర్తు ఉండదు. కాబట్టి పిల్లల శారీరక, మానసిక సామర్థ్యం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపండి. కాగా 15 నిమిషాలు ధ్యానం చేస్తే రెండు గంటల నిద్రపోవడంతో సమానం అనడానికి ఎలాంటి తార్కాణాలు లేవు. ధ్యానం నిద్రతో సమానం కాదు. ధ్యానం చేస్తే బలహీనమైన శరీరం శక్తిని పొందదు. అయితే శక్తివంతమైన శరీరం ధ్యానంతో మరింత చురుకుదనం సంతరించుకుంటుంది. ధ్యానం ప్రత్యామ్నాయం కాదు, సహాయకారి మాత్రమే అన్నది గుర్తించాలి. ఇక ఏకాగ్రత జ్ఞాపకశక్తిని పెంచేమందులు లేవు. మంచి పోషక విలువలు ఉన్న ఆహారమే మంచిది. నీరసం నిస్సత్తువ ఉన్నవారికి తాత్కాలికంగా మల్టీవిటమిన్ మాత్రలు ఇస్తారు. కాబట్టి, అనవసర ప్రయోగాలు, ప్రయాసలు మాని సహజ సిద్ధమైన పద్ధతులపై శ్రద్ధ చూపండి.


వ్యధ

# పోషకాల పనస..



**వేసవిలో విరివిగా దొరికే పండ్లలో** పనస కూడా ఒకటి. పండిన పనస తొనలతో రుచి మాత్రమే కాదు. ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇతర పండ్లతో పోలిస్తే విటమిన్లు, ఫొలేట్, నియాసిన్, పొటాసియం, మెగ్నీషియం ఎక్కువగా ఉంటాయి. దీంట్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. అధికంగా ఉండే పైబం జీర్ణక్రియ సక్రమంగా జరిగి మలబద్ధకాన్ని నిరోధిస్తుంది. అల్సర్, మధుమేహం, గుండెపోటు, రక్తపోటు తదితర సమస్యలు దూరమవుతాయి. ఇందులో ఉండే సి విటమిన్ చర్మం, శిరోజాలను సంరక్షిస్తుంది. వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. క్యాన్సర్ నిరోధకాలుగా పనిచేసే ఫైటో న్యూట్రియంట్స్ పనసలో పుష్కలంగా ఉంటాయి. క్యాన్సర్ సమస్యని కూడా దూరం చేస్తుంది. ఖనిజాలు, లవణాలు, థైరాయిడ్ గ్రంథి ఆరోగ్యాన్ని కాపాడతాయి. అధిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించడటమే కాక బరువును అందుపులో ఉంచుతుంది. ఇనుము రక్తహీనతను తగ్గిస్తుంది. విటమిన్ ఎ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఫుడ్ అలర్జీ ఉన్న వారు పనస పండుకి దూరంగా ఉంటేనే మంచిదట.

దీంట్లో ఉండే కాల్షియం ఎముకలు గట్టిపడేలా చేసి, విరగకుండా కాపాడుతుంది. పచ్చి పనసతో బిర్యాని కూడా చేస్తారు. పనస పండు గింజలను కష్టంగా తింటారు వీటిల్లో ఎక్కువగా ప్రొటీన్లు ఉంటాయి.



**హల్వా...** పనస తొనలు-కప్పు, కోవా-రెండు చెంచాలు, పంచదార-రెండు చెంచాలు, డ్రైఫ్రైట్స్-పావుకప్పు, నెయ్యి- పావుకప్పు.

**తయారీ :** ముందుగా పనస తొనల్లోని గింజలు తొలగించేసి.. మిక్సీలో వేసి మెత్తగా తిప్పాలి. బాణలి పెట్టుకొని దాంట్లో రెండు చెంచాల నెయ్యి వేసి డ్రైఫ్రూట్స్ వేయించుకొని తీసుకోవాలి. అందులోనే పనసతొనల గుజ్జు వేసి పచివాసన పోయేంత వరకూ వేగనివ్వాలి. ఇప్పుడు దాంట్లో మెత్తగా మెదిపిన కోవా, పంచదార వేసి కలపాలి. కడాయికి అంటుకోకుండా దగ్గర పడేంత వరకూ కలుపుతూ ఉండాలి. చివర్లో వేయించిన డ్రైఫ్రూట్స్ వేసుకొని దింపేయటమే.

# ఏది సబబు ?



ఆధ్యాత్మికం

ఇది మే 2, 1986లో జరిగిన సంఘటన. దీనిని శ్రీ సుబ్రహ్మణ్యంగారు తెలిపారు పత్రికా ముఖంగా. మానవులకు ఎన్నో కోరికలుంటాయి. సాయివంటి కల్పవృక్షము, కామధేనువు లభ్యమైన తరువాత, సాయిని ఆ కోర్కెలను తీర్చమని కోరకుండా ఉండటము సామాన్యముగా జరగదు. సాయిబాబా కూడా తనను కోర్కెలని కోరవద్దని చెప్పలేదు. ఒకరు కోరిన కోరికలు వేరొక భక్తునకు అతి చిన్నవిగా కనబడి, ఇవి కూడ అడగవలసిన కోర్కెలా? అనిపిస్తుంది.

కుటుంబాన్ని పోషించుకోవటానికి ఏపాటిదైనా ఒక చిన్న ఉద్యోగం చాలుననిపిస్తుంది. సరిగ్గా అదే విషయం చోక్కరు జీవితంలో జరిగింది. చోక్కరు సాయిని ప్రార్థించాడు. హరి వినాయక సాతే డిప్యూటీ కలక్టరు హోదాలో ఉన్నాడు. ఉద్యోగ విషయమై ఆయన సాయిని కోరినాడు. జీవితములో ఎవరి పరిస్థితులు వారివి. వారికి అనుగుణంగానే కోరికలు కోరుకుంటారు. అవి పెద్ద కోర్కెలు, చిన్న కోర్కెలు అని ఉండవు. ఆనాటి అవసరాన్నిబట్టి ఉంటాయి. 29 ఏప్రిల్ 1986లో ఢిల్లీ నుండి బయలుదేరిటప్పుడు సుబ్రహ్మణ్యంగారు. తన ఆఫీసు సిబ్బందిని 2 మేకు బెంగళూరు నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్‌లో



రిజర్వేషన్ చేయించుమని కోరి, షిరిడి చేరినారు. మన్మాడ్‌లో దిగిన ఆయనకు తిరిగి రిజర్వేషన్ దొరకలేదని ఆఫీసు సిబ్బంది చెప్పారు. రైల్వే ఆఫీసులో విచారించగా బెర్తు దొరకదన్నారు.

ఇక ఆయన సాయిని షిరిడీలో దర్శించుకుని మే 2న మన్మాడ్ చేరాడు. ఆనాడు ఊహించనంతమంది ప్రయాణీకులున్నారు. మామూలు పెట్టెలో కాలు పెట్టడానికి కూడా చోటు లేదు. అయితే రిజర్వేషన్‌లేకున్నా ధైర్యంచేసి రిజర్వుడు పెట్టెలో ఎక్కాడు. అది తప్పని అతనికి తెలుసు. సాయిని ప్రార్థించాడు ఆయన. ఎవరో ఒక అరగంట తరువాత సీటు ఖాళీ అవుతుంది ఇస్తానులే అన్నాడు. సంతోషాన్ని వెలిబుచ్చాడు సాయికృపకు. కొద్ది నిమిషాలలోనే అయిదుగురు ఆ పెట్టె నుండి దిగిపోయారు. వాటిలో ఒక దానిని సుబ్రహ్మణ్యానికి ఇచ్చారు.

సాయిబాబాకు కృతజ్ఞతలు చెప్పుకుని ప్రయాణించాడు. జీవితంలో సాయిని ఇటువంటి అతి చిన్న కోర్కెలను కోరవాచ్చా? అని కొందరు ఈసడించుకుంటారు. కోర్కెలు కోరటం అసమంజసం కాదు. కానీ, కోర్కె తీర్చమని సాయిపై కోపగించుకోటం కూడా అసమంజసమే.

**- యం.పి.సాయినాథ్**




## బ్యాడ్మింటన్‌కోచ్‌తో తాప్సీ మూడుముళ్లు!

**ముంబయి:** బాలివుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తాప్సీ పన్ను పెళ్లిపీటలెక్కు తోంది. ఎల్లలు దాటిన ప్రేమతో తాప్సీ డెన్మార్క్ బ్యాడ్మింటన్‌ప్లేయర్ మథియస్ బోతో ప్రేమలో పడింది. 2014లో బో ఇండియా ఓపెన్ ఆడేందుకు వచ్చినపుడు స్టాండ్స్‌లో కూర్చుని ఆతడిని చీర్‌చేసింది. అప్పటికే వీరిపై గుసగుసలు వచ్చాయి. అయితే గోప్యత అంతా కూడా తాప్సీ తమ బంధంపై అధికారిక ప్రకటనచేసింది. రాజ్‌షమాని పాడ్‌కాస్ట్‌లో తమ బంధంపై వెల్లడించింది. పదేళ్లుగా మథియస్‌బోతో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తెలిపింది. ఇప్పుడిక ప్రేమను పెళ్లిపీటలు ఎక్కించేందుకు సిద్ధం అయ్యారు. ఉదయ్‌పూర్ పేలస్‌లో అతికొద్దిమంది తెలిసిన బంధువులు, సన్నిహితుల సమక్షంలోనే వీరు పెళ్లిపీటలెక్కుతున్నట్లు చెపుతున్నారు. మథియస్‌బో 1980 జులై11న డెన్మార్క్‌లో జన్మించాడు. 1998లో అంతర్జాతీయ బ్యాడ్మింటన్‌లో ప్రవేశించి అనతికాలంలోనే ప్రపంచ నంబర్‌వన్ స్థానానికి వచ్చాడు. రెండుదశాబ్దాలపాటు విజయవంతమైన ఆటగాడిగా కొనసాగిన మథియస్‌బో 2020లో రిటైర్మెంట్‌ప్రకటించాడు. ఆ క్రమంలోనే బ్యాడ్మింటన్‌స్టార్ చిరాగ్‌శెట్టి సూచనమేరకు కోచ్‌గా వచ్చాడు. చిరాగ్‌శెట్టి, సాత్విక్‌సాయిరాజ్‌రంకిరెడ్డి సహా భారత బ్యాడ్మింటన్ డబుల్స్ టీమ్‌కు మార్గనిర్దేశంచేస్తున్నాడు. తనప్రేయసి తాప్సితో కలిసి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం మథియస్‌కు అలవాటు. ఇటీవలే వీరిద్దరూ నన్హీకాలి ప్రాజెక్టులోభాగమైన బాలికా విద్య ఆవశ్యకతను చాటి చెప్పేప్రచారంచేస్తున్నారు.

## ఆర్సీబీ శ్రేయాంకకు ప్రపోజల్!




**బెంగళూరు:** మహిళల ఐపిఎల్ 2024 లో భాగంగా గుజరాత్‌జెయింట్స్ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా ఒక ఆసక్తికరపరిణామంచోటు చేసుకుంది. ఆర్సీబీ ప్లేయర్ టీమిండియా బౌలింగ్‌ఆల్‌రౌండర్ శ్రేయాంక పాటిల్‌కు స్టాండ్స్‌లో ఉన్న ఓ అభిమానినుంచి పెళ్లిప్రపోజల్ వచ్చింది. ఆర్సీబీ ఇన్నింగ్‌స ఏడో ఓవర్ సందర్భంగా ఈఘటన చోటుచేసుకుంది. స్టాండ్స్‌లో ఉన్న ఒక వ్యక్తి విల్‌యుమ్యారీమీ శ్రేయాంక అంటూ రాసి ఉన్న ప్లకార్డునుప్రదర్శించాడు. ఆ ప్లకార్డ్‌పై హార్ట్ సింబల్‌తోపాటు ఆతనిపేరు కన్నడలో రాసి ఉంది. ఈ సీన్‌లైవ్‌లోకి రాగానే డగౌట్‌లో ఉన్న ఆర్సీబీ ప్లేయర్లు నవ్వుకున్నారు. క్రీడాప్రాంగణాల్లో ఇలా జరగడం కొత్తేమీ కాదు.

గతంలో చాలాసందర్భాల్లోక్రీడాకారులు ఇలాంటి ప్రపోజల్స్‌అందుకున్నారు. గతంలో మాజీ టెన్నిస్‌క్రీడాకారిణిని స్టెఫీ గ్రాఫ్ అందుకున్న పెళ్లిప్రపోజల్ బాగా హైలైట్ అయింది. బెంగళూరుకు చెందిన శ్రేయాంక ఆర్సీబీతోపాటు కర్ణాటక, టీమిండియా, గయానా అమెజాన్ వారియర్స్‌కుప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ యువతి టీమిండియా తరపున రెండు వన్డేలు నాలుగు వికెట్లుతీసింది. ఆరు టి20ల్లో ఎనిమిది వికెట్లు తీసింది. గుజరాత్‌తోజరిగిన మ్యాచ్‌లో కూడా ఆమె కీలకంగానిలిచింది.

## ఒకే మ్యాచ్‌లో బాబాయ్ అబ్బాయ్‌ల ఇన్నింగ్స్




**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్‌లో బాబాయ్ అబ్బాయి కలిసి టోర్నీ ఆడుతున్న వైనం ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఐర్లాండ్ ఆఫ్ఘనిస్తాన్‌మధ్య జరుగుతున్న ఏకైక టెస్టులో ఈ అద్భుతం ఆవిష్కరించారు. ఆఫ్ఘన్ తరపున స్టార్ బ్యాటర్‌గా ఉన్న ఇబ్రహీం జద్రాన్, తన బాబాయ్ అయిన నూర్ అలి జద్రాన్‌తో కలిసి ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్‌ను షురూచేసాడు. ఇబ్రహీం వయసు 22 ఏళ్లుకాగా నూర్ ఆలీకి 35 ఏళ్లు. ఐర్లాండ్‌తో అబూదాబి వేదికగా జరుగుతున్న తొలి టెస్టు వేదిక అయింది. నూర్ ఆలీజద్రాన్ 2009లోనే ఆఫ్ఘన్ తరపున వన్డేలు ఆడినా తర్వాత జాతీయ జట్టుకు దూరం అయ్యాడు. ఇటీవలే దేశవాళీల్లో రాణించి మళ్లీ టెస్టుజట్టులోకి వచ్చాడు. శ్రీలంకతో జరిగిన ఏకైక టెస్టులో నూర్ ఆలీ తన అల్లుడయిన ఇబ్రహీం జద్రాన్‌చేతినుంచే అరంగేట్రక్యాప్ అందుకున్నాడు. తాజాగా ఐర్లాండ్‌తో సిరీస్‌లో ఇదనదరూ కలిసి ఆఫ్ఘన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. ఈ ఇద్దరూ కలిసి ఆడుతున్న ఫోటోలు విడియోలు ఇపుడు వైరల్ అవుతున్నాయి. లేటు వయసులో జాతీయ జట్టులోకి వచ్చిన అల్లుడితోకలిసి మ్యాచ్ ఆడుతున్న నూర్ ఆలీ తొలిమ్యాచ్‌లో ఆకట్టుకోలేదు. 27 బంతులు ఎదుర్కొన్న ఆతడు ఏడు పరుగులేచేసి ఔట్ అయ్యాడు. ఇబ్రహీం జద్రాన్‌మాత్రం అర్ధశతకం దాటి 53 పరుగులుచేసిరాణించాడు.



## మూడోసారి త్రండి అయిన కేన్‌విలియమ్సన్

**వెల్లింగ్టన్:** న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ఆతడి సతీమణి సారా రహీమ్ మరోసారి తల్లితండ్రులయ్యారు. తాజాగా తన చిన్నారిని ఎత్తుకుని ఉన్న ఫోటోను కేన్ సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. దంపతులకు అంతకుముందు ఇద్దరు పిల్లలు, మూడేళ్లకుమార్తె, ఒకటిన్నరేళ్ల కుమారుడున్నారు. ప్రపంచంలోనే అందమైన చిన్నారికి స్వాగతం సురక్షితమైన రాకకోసం ఎదురుచూసాం. ముమ్ముందు ప్రయాణం అద్భుతంగా ఉండనుంది అని కేన్ తన పోస్టుకు క్యాప్షన్ ఇచ్చాడు. కేన్ విలియమ్సన్ ఈ పోస్టుపెట్టగానే ఆతడికి శుభాకాంక్షలు చెపుతూ వస్తున్న ట్వీట్లు వేలల్లో ఉన్నాయి. 2015నుంచి రిలేషన్‌షిప్‌లో ఉంటున్న కేన్ సారాలు ఇప్పటివరకూ తమ పెళ్లిని అధికారికంగా ధృవీకరించలేదు. 2020లో ఈ జోడీకి పాప పుట్టింది. 2022మేలో బాబు పుట్టాడు. తాజాగా స్వదేశంలో ఆసీస్‌తో ముగిసిన టి20 సిరీస్‌కు మిస్ అయిన విలియమ్సన్ ఫిబ్రవరి 29 నుంచి మొదలుకాబోయే రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు మాత్రం వస్తాడు.

## బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టు కోల్పోయిన ఇషాన్, అయ్యర్!




**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌ఫాన్స్ అంచనావేసిందే నిజం అయింది. రంజీల్లో ఆడమని ఎంతచెప్పినా వినకుండా ఉనక్న ఇషాన్‌కిషన్, శ్రేయస్ అయ్యర్‌లు బిసిసిఐ సెంట్రల్‌కాంట్రాక్టును నష్టపోయారు. తాజాగా ప్రకటించిన బోర్డు సెంట్రల్ కాంట్రాక్టు ఆటగాళ్ల జాబితాలో వీరిద్దరిపేర్లు లేవు. ప్రస్తుతం బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టు ఉన్న ఆటగాళ్లలో రోహిత్; కోహ్లి, బుమ్రా, జడేజా ఏప్లస్‌స్థానాల్లో ఉంటే బికేటగిరినుంచి శ్రేయస్; సి కేటగిరినుంచి ఇషాన్‌కిషన్‌ను తొలగించారు. జట్టులో కొంతకాలంనుంచి లేకపోయినాహార్ధిక్ పాండ్యా ఏగ్రేడ్ కాంట్రాక్టును నిలుపుకోగా కెఎల్‌రాహుల్,శుభ్‌మన్‌గిల్‌లకు ప్రమోషన్ వచ్చి బినుంచి ఏకేటగిరికి వచ్చారు. గత ఏడాది బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టులో లేని యశస్వి జైస్వాల్‌ప్రస్తుత ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో వరుస డబుల్‌సెంచరీలతో రాణించడంతో ఆతనికి నేరుగా బిగ్రేడ్ కాంట్రాక్టు దక్కింది. ఏప్లస్ కేటగిరీలోనిఆటగాళ్లకు వార్షిక వేతనం కింద ఏటా ఏడు కోట్లు దక్కుతాయి. ఏకేటగిరీలోనివాళ్లకు ఐదు కోట్లు, బికేటగిరిలోని వారికి మూడు కోట్లు, సికేటగిరిలోని క్రికెటర్లకు కోటిరూపాయలు వార్షిక వేతనం లభిస్తుంది. ప్రస్తుతం ఏప్లస్ కేటగిరీలో రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లి,జస్‌ప్రీత్‌బుమ్రా, రవీంద్రజడేజాలు ఉంటే ఏ కేటగిరీలో అశ్విన్‌షమీ, సిరాజ్, కెఎల్‌రాహుల్, శుభ్‌మన్‌గిల్; హార్ధిక్‌పాండ్యాలుంటారు. బికేటగిరిలో సూర్యకుమార్‌యాదవ్; రిషబ్‌పంత్, కుల్దీప్ యాదవ్, అక్షర్‌పటేల్; యశస్విజైస్వాల్, సికేటగిరీలో రింకూ సింగ్, తిలక్‌వర్మ, రుతురాజ్‌గైక్వాడ్, శార్దూల్‌ఠాకూర్, శివమ్‌దూబే, రవిబిష్ణోయ్, జితేష్‌శర్మ, వాషింగ్టన్‌సుందర్, ముకేష్‌కుమార్; సంజూశాంసన్, అర్షదీప్‌సింగ్; కెఎస్‌భరత్, ప్రసిద్‌కృష్ణ, ఆవేశ్‌ఖాన్, రజత్‌పాటిదార్‌లు ఉన్నారు.



## విహారికి ఆకాశ్‌చోప్రా మద్దతు

**ముంబయి:** హనుమవిహారి కెప్టెన్సీ తొలగింపు ఇపుడు చర్చనీయాంశంగా మారింది. రంజీట్రోఫీలో ఆంధ్రా జట్టుకు సారథిగా ఉన్న తోటి సహచరడిని అసభ్యపదజాలంతో మందించాడనే ఆరోపణలతో ఏకంగా



కెప్టెన్సీ నుంచి తప్పించడం గమనార్హం. అధికారపార్టీకిచెందిన కార్పొరేటర్ కుమారుడిని అనడమే దీనికి కారణమని విమర్శలు వచ్చాయి. విహారి ఇకపై ఆంధ్రాజట్టుకు ఆడేదిలేదని చెప్పాడు. భారత మాజీక్రికెటర్ విశ్లేషకుడు ఆకాశ్‌చోప్రా ఈ వ్యవహారంపై స్పందిస్తూ ఇదంతా బురదచల్లేప్రయత్నంగా కనిపిస్తోంది.ఇరువైపులా ఒకరిపై ఒకరు ఆరోపణలుచేసుకుంటున్నారు. సోదరభావంతో ప్లేయర్లకు ఒక విషయం చెపుతున్నా. సహచరులపై ఎప్పుడూ నమ్మకం ఉంచాలి. హనుమ విహారి సాధారణ ఆటగాడిగానే కాకుండా గతంలో ఆంధ్రాకోసం, టీమిండియా కోసం ఒంటిచేత్తో మ్యాచ్‌లు ఆడిన ట్యాలెంట్ ఉన్న టగాడు. ఆతడికెరీర్ అద్భుతంగా ఉంద.ఇ రంజీట్రోఫీలో ఆంధ్రాజట్టును సెమీస్‌కు క్వాలిఫైచేయడంలో కీలకంగా నిలిచాడు. సిడ్నీ టెస్టులో గాయమైనా సరే క్రీజులో పాతుకుపోయిన తీరుచూసిన తర్వాత ఆతడిపై గౌరవం పెరిగింది. అందుకే తాను హనుమవిహారి వాదనను నమ్ముతున్నట్లు ఆకాశ్‌చోప్రా తెలిపాడు.

# వాణిజ్యం

## రిటైల్ ఇన్వెస్టర్లకు సెబి వార్నింగ్!

**ముంబై, ఫిబ్రవరి 28:** భారతదేశంలో స్టాక్ మార్కెట్లను రెగ్యులేట్ చేసే సంస్థ సెబి. అక్రమ ట్రేడింగ్ విధానాలను అరికట్టడంతో పాటు పెట్టుబడి దారుల సంరక్షణను ఇది చూసుకుంటుంది. వారిని ఎప్పటికప్పుడు మోసాల నుంచి కాపాడేందుకు హెచ్చరిస్తూనే ఉంటుంది. విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్ మార్గం ద్వారా స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్‌ను సులభతరం చేస్తామని చెబుతున్న ట్రేడింగ్ ప్లాట్‌పారమ్‌లకు వ్యతిరేకంగా కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి పెట్టుబడిదారులను హెచ్చరించింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు పూర్తిగా మోసంలో భాగస్వాములేనని రెగ్యులేటర్ తెలిపింది. దీనికి తోడు ఆన్‌లైన్ ట్రేడింగ్ కోర్సులు, సెమినార్‌లు మొదలైన వాటి ద్వారా మోసగాళ్లు ప్రజలను స్టాక్ మార్కెట్లోకి రప్పిస్తున్నారనే వాస్తవాన్ని సెబి గుర్తించింది. సెబీలో రిజిస్టర్ అయిన ఎఫ్‌పిఐలు లేదా




ఎఫ్ఐఐల ద్వారా స్టాక్ మార్కెట్‌కు యాక్సెస్‌ను అందచేస్తామంటూ సోషల్ మీడియా సందేశాలు, వాట్సాప్ గ్రూపులు, టెలిగ్రామ్ ఛానెల్‌లు లేదా యాప్‌లకు దూరంగా ఉండాలని సెబీ ఇన్వెస్టర్లను హెచ్చరించింది. మోసగాళ్లు పెట్టుబడిదారులకు గ్యాలం వేసేందుకు వాట్సాప్ లేదా టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తున్నారు. దీని కోసం ఎలాంటి డీమ్యాట్ ఖాతా కూడా అవసరం లేదని వారు చెబుతున్నట్లు సెబి గుర్తించింది. మోసగాళ్లు తమ స్కీమ్‌లను ఆపరేట్ చేయడానికి వారు తరచూగా తప్పుడు పేర్లతో రిజిస్టర్ చేయబడిన మొబైల్ నంబర్‌లను ఉపయోగిస్తున్నారని మార్కెట్ రెగ్యులేటర్ పేర్కొంది. మోసపూరిత ట్రేడింగ్ ప్లాట్ ఫారమ్‌లపై ఇప్పటికే సెబీకి అనేక ఫిర్యాదులు అందాయి. ఆ తర్వాత రెగ్యులేటర్ దీనిపై ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ లపై ఇప్పటికే సెబీకి అనేక ఫిర్యాదులు అందాయి. ఆ తర్వాత గ్యులేటర్ దీనిపై ఇన్వెస్టర్లను హెచ్చరించింది. ప్లాట్‌ఫారమ్‌లు ఎఫ్‌పిఐతో అనుబంధంగా ఉన్నాయని తప్పుడు క్లెయిమ్స్ చేస్తున్నట్లు వెలుగులోకి రావడంతో సెబి ఇన్వెస్టర్లను వీటికి దూరంగా ఉండాలంటూ అప్రమత్తం చేస్తోంది. భారతీయ ఇన్వెస్టర్లకు సెక్యూరిటీస్ మార్కెట్‌లో పెట్టుబడులకు సంబంధించి ఎఫ్‌పిఐలకు ఎలాంటి సడలింపు ఇవ్వలేదని రెగ్యులేటర్ స్పష్టం చేసింది.

## డెట్ మార్కెట్లోకి రూ.18,500 కోట్ల ఎఫ్‌పిఐలు


**ముంబై, ఫిబ్రవరి 28:** ఫిబ్రవరి నెల 23వ తేదీ నాటికి చూపించిన డేటా ఆధారంగా భారత్ డెట్ (రుణ) మార్కెట్లోకి విదేశీ పెట్టుబడిదారులు రూ.18,500 కోట్లకుపైగా పెట్టుబడులు పెట్టారు. త్వరలో భారత ప్రభుత్వ బాండ్లను జెపి మోర్గాన్ ఇండెక్స్‌లో చేర్చనున్న నేపథ్యంలో ఎఫ్‌పిఐల విలువ పెరిగినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీంతో 2024లో ఎఫ్‌పిఐల మొత్తం పెట్టుబడి రూ.38,426 కోట్లకు చేరుకుంది. జనవరిలో భారత డెట్ మార్కెట్లోకి రూ.19,836 కోట్ల పెట్టుబడులు రాగా, ఇది ఆరు సంవత్సరాల కంటే ఎక్కువ నెలవారీ ఇన్‌ఫ్లోగా నిలిచింది. గతంలో 2017జూన్‌లో ఇన్‌ఫ్లో రూ.25,685 కోట్లుగా నమోదైంది. అలాగే సమీక్ష కాలంలో విదేశీ ఇన్వెస్టర్లు ఈక్విటీల నుంచి రూ.424 కోట్లను వెనక్కి తీసుకున్నారు. దీనికి ముందు జనవరిలో రూ.25,743 కోట్లను ఉపసంహరించుకున్నట్లు డేటా చూపించింది. జూన్ 2024నుంచి జెపి మోర్గాన్ ఎమర్జింగ్ మార్కెట్ ఇండెక్స్‌కు భారతప్రభుత్వ బాండ్లను యాడ్ చేస్తుందని గత యేడాది ప్రకటించింది. దీంతో భారతీయ బాండ్‌లను విదేశీ పెట్టుబడిదారులకు మరింత అందుబాటులోకి తెస్తుందని,




రూపాయిని బలపరిచే అవకాశం ఉందని, తద్వారా ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అలాగే భారత మార్కెట్ వృద్ధి కూడా సానుకూలంగా ఉండడంతో విదేశీపెట్టుబడిదారులు దేశీయడెట్ మార్కెట్లలో డబ్బును ఇంజెక్ట్ చేస్తున్నారు. గత యేడాది డిసెంబరులో డెట్ మార్కెట్లో ఇన్‌ఫ్లో రూ.18,302కోట్లు, నవంబర్‌లోరూ.14,800 కోట్లు, అక్టోబర్‌లో రూ.6,381 కోట్లుగా ఉంది. 2023లో మొత్తం ఎఫ్‌పిఐల ప్రవాహాలు ఈక్విటీలలో రూ.1.71లక్షల కోట్లుగా, డెట్ మార్కెట్లలో రూ.68,663 కోట్లుగా నమోదయ్యాయి. వీరంతా కలిసి కేపిటల్ మార్కెట్లోకి 2.4 లక్షల కోట్ల రూపాయలను ఇన్వెస్ట్ చేశారు.

## ఒకటి కంటే ఎక్కువ డీమ్యాట్ ఖాతాలు ఉండొచ్చు..

**ముంబై, ఫిబ్రవరి 28:** స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టేందుకు డీమ్యాట్ తప్పనిసరి. అయితే ఓ వ్యక్తి ఎన్ని ఖాతాలు కలిగి ఉండాలి అని చాలా మందికి డౌట్ వస్తుంది. ఇలా చేయడం వల్ల తారసపడే లాభనష్టాలు గురించి అంతగా అవగాహన ఉండదు. ఈ విషయంపై పూర్తి వివరాలు తెలుసుకుందా. విపరీతంగా పుట్టుకొస్తున్న ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు, సులభతర ఇంటర్నెట్ యాక్సెస్ కారణంగా స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ చాలా సింపుల్‌గా మారిపోయింది. తద్వారా డీమ్యాట్ ఖాతా ద్వారా ఆన్‌లైన్‌లోనే స్టాక్‌లు, ఇతర సెక్యూరిటీలను కొనుగోలు చేసేందుకు అవకాశం లభించింది. దీంతో మార్కెట్లో పెట్టుబడి పెట్టే రిటైల్ ఇన్వెస్టర్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ఓ వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ బ్రోకర్లతో డీమ్యాట్ ఖాతాలు ఉండవచ్చు. అయితే ఒక డిపాజిటరీ పార్టిసిపెంట్‌కు ఒక డీమ్యాట్ ఖాతాను మాత్రమే నిర్వహించే అధికారం ఉంటుంది. ఒకే ఖాతా ఉంటే స్టాక్‌లు, మ్యూచువల్ ఫండ్‌లు, ఇటిఎఫ్‌లు, బాండ్స్‌లో ట్రేడింగ్ సహా పెట్టుబడి పెట్టడానికి ఒకేచోట అవకాశం లభిస్తుంది. ఒక వ్యక్తి ఒక పాన్ కార్డ్ కలిగి ఉండడానికి అనుమతి ఉంది. అయితే దాన్ని ఉపయోగించి రెండు లేదా అంతకంటే ఎక్కువ డీమ్యాట్ ఖాతాలను తెరవవచ్చు. కొనుగోలుచేసే లేదా విక్రయించే అన్ని సెక్యూరిటీలు పాన్‌కార్డ్‌కి కనెక్ట్ చేయబడతాయి. ఎక్కువ సంఖ్యలో డీమ్యాట్ ఖాతాలు ఉండడంవల్ల అనేక లాభాలు, నష్టాలు కూడా ఉన్నాయి. ఎక్కువ ఖాతాలు ఉండడం




వల్ల సమర్థవంతమైన పోర్ట్‌ఫోలియో విభజనకు అవకాశంలభిస్తుంది. దీర్ఘకాలిక, స్వల్పకాలిక పెట్టుబడుల కోసం ప్రత్యేక అకౌంట్స్ వినియోగించుకోవచ్చు. తరచూ జరిపే ట్రేడింగ్ వంటి విభిన్న కేటగిరీలు, పెట్టుబడిల కోసం సపరేట్ పోర్ట్ ఫోలియోను క్రియేట్ చేసుకోవచ్చు. ఐపిఒల కేటాయింపు వంటి సందర్భాల్లో ఇవి ఎంతగానో ఉపయోపడతాయి. వివిధ బ్రోకర్లు అందించే పరిశోధన నివేదికల ప్రయోజనాన్ని పొందవచ్చు. వార్షిక ఖాతా నిర్వహణకు ఎక్కువ ఛార్జీలు వెచ్చించాల్సి రావడం ప్రధాన నష్టంగా చెప్పుకోవచ్చు.

## విప్రో నోకియా నుంచి 5జి ప్రైవేటు నెట్‌వర్క్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** సాఫ్ట్‌వేర్‌సేవల్లో అగ్రశ్రేణి కంపెనీగా ఉన్న విప్రో, ఫిన్‌ల్యాండ్ టెలికాం గేర్‌మేకర్ నోకియాకంపెనీలు రెండూ కూడా దేశంలోఏ ప్రైవేటు వైర్‌లెస్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ఒప్పందంచేసుకున్నాయి. ఈ రెండు కంపెనీల సౌజన్యంతో 5జి ప్రైవేటు వైర్‌లెస్ నెట్‌వర్క్ ఏర్పాటవుతుంది. సంస్థాలు, వాణిజ్య కార్పొరేట్‌లకు 5జి ప్రైవేటు వైర్‌లెస్‌ను సరఫరాచేయడంతోపాటు అందుకు అనుగుణమైన వాణిజ్యవ్యవస్థను కూడా ఏర్పాటు చేసుకుంటాయి. నోకియా నెట్‌వర్క్ నైపుణ్యం విప్రో వ్యూహాత్మ వాణిజ్యం టెక్నాలజీ, కనెక్టివిటీ సామర్థ్యాలు ఈ టైఅప్ ద్వారా మరింత బలపడతాయని విప్రో విభాగం దళపతి జో డేబెక్కర్ అన్నారు. ప్రాథమికంగా వివిధ రంగాల పారిశ్రామిక యాజమాన్యాలకు పరిమిత నెట్‌వర్క్‌లను ఏర్పాటుచేస్తామని రెండుకంపెనీలు సంయుక్తంగా ప్రకటించాయి. భారత్‌లో 5జి నెట్‌వర్క్‌ను ప్రయోగాత్మకంగా రెండు కంపెనీలు ప్రారంభించాయి. రెండు కూడా ప్రైవేటు నెట్‌వర్క్‌లోనే ఉన్నాయి. ఇపుడు వీటికి తోడు విప్రో నోకియా టైఅప్ అయి మొత్తం రంగ ప్రవేశం చేస్తే రానున్న కాలంలో ఈ రెండు కంపెనీల జాయింట్ 5జి మార్కెట్ లీడర్ అవుతుందన్న అంచనాలు ఎక్కువగా ఉన్నాయి.




## సిబ్బంది నైపుణ్యాలపై కంపెనీల ఫోకస్: లింక్డ్ఇన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** భారత కంపెనీలు తమ ఉద్యోగుల నైపుణ్యాల పెంపుదలపై దృష్టిసారించినట్లు లింక్డ్ఇన్ పేర్కొంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వర్క్‌ప్లేస్‌లను పునర్నిర్మించడంతో 90శాతం భారతీయ కంపెనీలు 2024లో తమ ఉద్యోగుల నైపుణ్యాలను పెంచడానికి ప్లాన్ చేస్తున్నాయని లింక్డ్ఇన్ 'వర్క్‌ప్లేస్ లెర్నింగ్ రిపోర్ట్' పేర్కొంది. సర్వేలో పాల్గొన్న 50శాతం కంటే ఎక్కువ కంపెనీలు తమ ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ శిక్షణ, అభివృద్ధి కార్యక్రమాలను అందచేస్తామని చెప్పాయి. అలాగే దేశంలోని 48శాతం నిర్వాహకులు తమ ఉద్యోగులకు కెరీర్ పురోగతిని సాధించడానికి అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఉద్యోగ భద్రత కోసం దాదాపు 54శాతం సంస్థలు జెన్ ఏఐ సాధనాలతో ప్రయోగాత్మకంగా చేసే అవకాశాలను అందిస్తున్నాయి. నివేదిక ప్రకారం, కంపెనీలు ఏఐ నైపుణ్యం మాత్రమేకాకుండా సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకునే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకు విలువ ఇస్తున్నాయి. ముఖ్యంగా కంపెనీలకు మేనేజర్లను నియమించుకోవడంలో సాఫ్ట్ స్కిల్స్ చాలా కీలకంగా ఉంది. ప్రస్తుతం అన్ని వ్యాపారాల్లో కూడా ఏఐని తీసుకొస్తుండడం వల్ల టెక్ నైపుణ్యాల కోసం డిమాండ్ పెరుగుతుంది. నివేదిక



పేర్కొన్న దాని ప్రకారం, నైపుణ్యాలపరంగా సాంకేతిక, సాఫ్ట్ స్కిల్స్ రెండింటికీ స్పష్టమైన అవకాశాలు ఉన్నాయి. ఏఐ యుగంలో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాల నైపుణ్యాలు 2030 నాటికి 68శాతం మార్పులు చెందుతాయని, సంస్థల్లో విజయం సాధించడానికి టెక్నికల్, సాఫ్ట్ స్కిల్స్ రెండింటినీ నేర్చుకోవడంపై ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

## అయిదు కంపెనీల ఇన్వెస్టర్లకు ఇపిఎస్ అలర్ట్!

**ముంబై, ఫిబ్రవరి 28:** గడచిన యేడాది కాలంగా అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరిస్థితులు ఐటి సేవల రంగంలో పెను భూకంపాన్ని సృష్టించింది. ఈ రంగంలో ఉపాధి పొందుతున్న లక్షల మంది ప్రత్యక్షంగా, కోట్ల మంది పరోక్షంగా ప్రభావితం అవుతున్నారు. ఈ క్రమలో దేశీయ దిగ్గజ ఐటి కంపెనీల్లో కూడా మందగమనం ఆవరించింది. చాలా కంపెనీలు కొత్త ప్రాజెక్టులు లేక మార్జిన్ల ఒత్తిడిని ఎదుర్కొంటుండగా, మరో పక్క వాటికి ఉన్న పాత ప్రాజెక్టులు సైతం చేజారిపోతున్నాయి. దీంతో కంపెనీలు కొత్త రిక్రూట్‌మెంట్లను దాదాపుగా నిలిపివేశాయి. ఉన్న టెక్కీలను ఎలా తగ్గించాలా అని ఆలోచిస్తున్నాయి. పైగా వేల మంది ప్రాజెక్టులు లేక కొత్త అవకాశాలు రాక బెంచ్‌పై బిక్కుబిక్కుమంటూ ఉద్యోగాల వేట కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, టెక్ మహీంద్రా కంపెనీల షేర్లలో పెట్టుబడులు పెట్టిన వారిలో కూడా గుబులు మొదలైంది. దేశంలోని ఈఐదు అగ్రశ్రేణి టెక్ కంపెనీల ఈక్విటీ షేర్లకు ఎర్నింగ్ ఫర్ షేర్ల గత 12 నెలల కాలంలో 4-27శాతం తగ్గడం చాలా మందిలో ఆందోళనలు కలిగిస్తున్నాయి. ప్రస్తుత డౌన్‌గ్రేడ్ సైకిల్ ప్రారంభంలో ఉన్న అధిక అంచనాలు, ఇప్పటికే అంతర్నిర్మిత రికవరీ ఆశల కారణంగా ప్రస్తుత 12 నెలల ఫార్వర్డ్ ఎర్నింగ్ వృద్ధి అంచనాలు గత ఇన్‌ప్లెక్షన్ పాయింట్ల కంటే ఎకునకవగా 11-55 శాతం వద్ద ఉన్నాయని జెఎం ఫైనాన్షియల్ తెలిపింది. దీనికి తోడు ప్రస్తుత ఆదాయ వృద్ధి గత సంవత్సరం ఫార్మార్డ్ అంచనాల కంటే చాలా తక్కువగా ఉంది. ఇది




టిసిఎస్, విప్రోలకు 2013-17 కాలం మాదిరిగానే కనిపిస్తోందని, నిరంతర ప్రతికూల ఆదాయాలు ఆశ్చర్యకరంగా తక్కువ స్టాక్ రిటర్న్‌కి దారితీసిందని బ్రోకరేజ్ సంస్థ తెలిపింది. ఇన్ఫోసిస్ ఎర్నింగ్ పర్ షేర్ 12 నెలల ఫార్వర్డ్ ఎర్నింగ్స్ వృద్ధి అంచనా ప్రస్తుతం 11శాతంగా ఉందని కూడా తెలిపింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.